
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 12 మే 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 197
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






## తెలుగు జాతి లక్ష్యం... నినాదం
## వికసిత ఆంధ్రప్రదేశ్ - వికసిత భారత్

పూర్తి మేనిఫెస్టో కోసం స్కాన్ చేయండి



అన్నివిధాలా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలలో
ప్రగతి వెలుగులు నింపేందుకు... రాష్ట్రాన్ని స్వర్ణయుగంలోకి తీసుకువెళ్లేందుకు మోదీ గ్యారెంటీ -
బాబు ష్యూరిటీ - పవన్ సిన్సియారిటీతో కూడిన డబుల్ ఇంజన్ సర్కార్‌ను తెచ్చుకుందాం

### బాబు ష్యూరిటీ

- యువతకు 20 లక్షల ఉద్యోగాలు / నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి
- స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000
- ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం
- ప్రతి మహిళకి నెలకు రూ.1500 (19 సం॥ నుంచి 59 సం॥ వరకు)
- ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- నెలనెలా ఇంటివద్దకే రూ.4000 పింఛన్
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్
- జూలై 2024లో ఇంటివద్దకే రూ.7000 పింఛన్

### మోదీ గ్యారెంటీ

- ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతాం. దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను బలమైన ఆర్థికశక్తిగా అభివృద్ధి చేస్తాం
- ఏపీని మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- పారదర్శకంగా ప్రభుత్వ నియామకాలు. రాష్ట్రంలో ఉన్నత విద్యాకేంద్రాల ఏర్పాటు
- అణగారిన వర్గాల విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు
- ముద్ర యోజన : మహిళల స్వయం ఉపాధికి, వ్యాపారాలకు 20 లక్షల వరకు రుణాలు
- విశ్వకర్మ యోజన : చేతి వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, పూచీకత్తులేని రుణాలు, మార్కెటింగ్ సాయం
- విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు సూర్య ఘర్ పథకం
- మధ్యతరగతి వారి సొంతింటి కల నెరవేరుస్తాం

LAND TITLING ACT
ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
ప్రజల ఆస్తులకు రక్షణ

No. 1712/Elec.A/A2/2024-75

## ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం



# మే 13న సెలవు ఇవ్వని సంస్థలపై చర్యలు తప్పవు : వికాస్ రాజ్

హైదరాబాద్: తెలంగాణలో నాలుగో దశ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సంఘం మే 13న లోక్‌సభ ఎన్నికలు నిర్వహిస్తోంది. పోలింగ్ రోజున అన్ని కంపెనీలు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, నిబంధనలు పాటించని సంస్థలపై చర్యలు ఉంటాయని తెలంగాణ ఎన్నిల ప్రధానాధికారి వికాస్ రాజ్ ) తెలిపారు. గతంలో జరిగిన ఎన్నికల్లో కొన్ని ఐటీ, ప్రైవేట్ కంపెనీలు సెలవు ఇవ్వలేదని ఈసీకి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలు, 2019 లోక్‌సభ ఎన్నికలు, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల రోజున సెలవులు ఇవ్వని సంస్థలపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో 1.88 లక్షల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. జూన్ 1వ తేదీ సాయంత్రం 6:30 గంటల వరకు రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం ఉందన్నారు.

**48 గంటల పాటు 144 సెక్షన్**

శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మే 13 సాయంత్రం 6 గంటల వరకు 48 గంటలపాటు రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు అవుతుందని తెలిపారు. నలుగురి కంటే ఎక్కువ వ్యక్తులు ఒకేసారి కలిసి తిరుగొద్దు అని హెచ్చరించారు. రేపు, ఎల్లుండి పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. వేరే నియోజకవర్గాల నుంచి వచ్చిన వారు వారి ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోవాలన్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, హోటల్స్ లలో ఉన్న ఇతర జిల్లాల వ్యక్తులు వెళ్లిపోవాలని వికాస్ రాజ్ సూచించారు.

# కాస్కో నా రాజా!



● కొత్త కొత్త వ్యూహాలతో జనం ముందుకు పార్టీలు ● అన్ని నియోజకవర్గాలు కలియదిరిగిన అధినేతలు ● ఏక బిగిన విపక్ష కూటమి, జగన్ ప్రసంగాలు ● ప్రజలను ఆకర్షించేలా ఇరు పార్టీల మేనిఫెస్టోలు ● ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్

## ఏపీలో ముగిసిన ఎన్నికల ప్రచారం

విజయవాడ ...ఏపీలోఉత్కంఠ ఘటనల నడుమ ఎన్నికల పోరు జరుగుతోంది. పోలింగ్ కు కౌంట్ డౌన్ పూర్తయ్యింది. టిడిపి అధినేత చంద్రబాబు, సీఎం జగన్ కీలక నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తూ... పోలింగ్ ముందు కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లారు. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఎన్నికల ఫలితాన్ని డిసైడ్ చేసే లా ఉంటే జగన్ వ్యూహాల పై ప్రత్యర్థి పార్టీలు జాగ్రత్త లు తీసుకుంటూ వ్యూహాలు పన్నుతునే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. దాదారు రెండు నెలల పాటు హోరాహోరిగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం పోలింగ్‌కు 48 గంటల ముగిసింది. దేశవ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఏపీలో 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాలుగో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందుకోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుంచి నామినేషన్లు, 26న స్క్రూట్నీ, 29 వరకు 29 విత్ డ్రా కార్యక్రమం జరిగింది. దాదావు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో పాటు ప్రతిపక్ష టీడీపీతో , కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృఎతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది

ఏపీలో తిరిగి అధికారం నిలబెట్టుకోవటం జగన్ కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఎలాగైనా అధికారం దక్కించుకోవటం చంద్రబాబుకు సవాల్ గా నిలుస్తోంది. ఈ ఎన్నికల్లో కూటమి, వైసీపీ మధ్య హోరా హోరీ పోరు సాగగా... జగన్ తన పార్టీ గెలువు పైన ధీమా వ్యక్తం చేస్తుంటేజజజ తమదే విజయం అంటూ కూటమి విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ప్రతిపక్షాలను ఆత్మరక్షణలోకి నెట్టేలా జగన్ పక్కా ప్లాన్ తో ఎన్నికలు ముందుకు వచ్చిన జగన్ – 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు సమర్ధతకు పరీక్షగా మారిందనే చెప్పాలి. జగన్ ఓటమే లక్ష్యంగా చంద్రబాబు రెండు పార్టీలతో జత కట్టారు. జగన్ కు వ్యతిరేకంగా ప్రధాని మోదీతో సహా బీజేపీ నేతలు, చంద్రబాబు, పవన్ ప్రచారం చేయటం కూటమికి కలసి వచ్చే అంశంగానే కనిపిస్తోంది. అయితే జగన్ తాను తొలి నుంచి సింగిల్ గా పోటీ చేసినా గెలుస్తాననే ధీమాతో ఉన్నారు. తాను అమలు చేసిన సంక్షేమం తనను గెలిపిస్తుందనే నమ్మకం. ఎన్నికల మేనిఫెస్టోలోనూ పెద్దగా కొత్త హామీలు ఇవ్వలేదు. అమ్మఒడి, రైతు భరోసా, పెన్షన్ విషయంలో కొంత మేర పెంవుదల ప్రకటించడం ధీమాగా ఉంది వైసిపి. ఆత్మరక్షణలోకి నెట్టేలా జగన్ ప్రచారం ఉండటంతో చంద్రబాబు సహా కూటమి నేతలు తమ ఎన్నికల మేనిఫెస్టో గురించి ఎన్నికల ప్రచార సభల్లో పెద్దగా ప్రస్తావన చేయటం లేదు. అటు జగన్ తాను తిరిగి అధికారంలోకి వస్తేనే పథకాల కొనసాగింవు.. తాను గెలవకుంటే పథకాల ముగింవు అని బలంగా ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు, పవన్ పూర్తిగా తమ ప్రచార సభల్లో జగన్ ను టార్గెట్ చేస్తున్నారు. టీడీపీ నేతలు తమ సంక్షేమ మేనిఫెస్టోను ప్రజల్లో తీసుకెళ్లటం లో విఫలమయ్యారు. జగన్ ప్రయోగించిన విశ్వసనీయత అస్త్రం ప్రతిపక్షాలను ఆత్మరక్షణలోకి నెట్టేసింది. చంద్రబాబు చెప్పినా అమలు చేయరంటూ జగన్ ప్రచారం ప్రజల్లోకి వెళ్లింది. దీంతో..చివరి మూడు రోజులు మరింతగా విశ్వసనీయత..పథకాల అమలు..సామాజిక సమీకరణాలను వివరిస్తూ జగన్ పూర్తిగా కూటమి పైన ఎటాకింగ్ జరిగింది. కాగా వివిధ సంక్షేమ పథకాలకు ప్రభుత్వ నిధుల విడుదలను ఈసీ అడ్డకుంది. వైఎస్సార్ చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం , జగనన్న విద్యాదీవెన , ఫీజు రీయంబర్స్‌మెంటు తదితర డీబీటీ పథకాలకు బ్రేకులు ప్డాయి. పోలింగ్‌కు ముందే ఆర్థిక లావాదేవీలు చేయకూడదని స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వానికి మింగుడుపడలేదు. అప్పటికీ లబ్ధిదారులతో హైకోర్టులో పిటీషన్ వేయించింది. ఎలాగూ ఈ వివాదం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకూ తీర్పు రాదు. కానీ, ఈ సంక్షేమ పథకాలు నిలిచిపోవటానికి చంద్రబాబే కారణమనే ప్రచారాన్ని ముందుకు తీసుకువెళ్లటమే వైసీపీ వ్యూహంగా కనిపిస్తోంది.

***జగన్ తాజా వ్యూహాలు***

ఏపీలో ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఓటర్ల ను ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలు చివరి ప్రయత్నాల్లో నిమగ్నమయ్యాయి. ముఖ్యమంత్రి జగన్.. టిడిపి భారీగా ఆశలు పెట్టుకున్న నియోజకవర్గాల పై ఫోకస్ చేసారు. చంద్రబాబు తనయుడు లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో జగన్ ప్రచారం చేసారు. మంత్రి రోజా నగరిలో వెనుకబడి ఉన్నారని ప్రచారం జరుగుతుంది. దీంతో అక్కడ రోజాని గెలిపించే బాధ్యత ముఖ్యమంత్రి జగన్ తీసుకున్నారు. మంగళగిరిలో బీసీ కార్డు ద్వారా లోకేష్ కు చెక్కు పెట్టాలని వైసిపి భావిస్తుంది. బీసీ నియోజకవర్గం లోకేష్ పోటీ చేస్తున్నారే అంశాన్ని బలంగా స్థానికంగా తీసుకువెళ్తుంది. మంగళగిరిలో జగన్ ప్రచారంలో భాగంగా ఆయన చేసే వ్యాఖ్యలు ఆసక్తి పెరిగింది. నగరిలో జగన్ సొంత పార్టీలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎటువంటి దిశ నిర్దేశం చేస్తారని సమాచారం. రోజా గెలువుకు ఎలాంటి కార్యాచరణ డిసైడ్ చేస్తారనేది మరో ఆసక్తికరమైన అంశం. కడప ఎన్నికల ప్రచార సభలో జగన్ ముస్లిం రిజర్వేషన్ల పైన స్పష్టత ఇస్తారని అంతా భావించినా ఫలితం లేదు.. ఇప్పటికే బీజేపీ నేతలు మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని చేస్తున్న ప్రచారంతో జగన్ తన వైఖరి తేల్చి చెప్పారు. ఇక తాజాగా డిబిటి పథకాల నగదు బదిలీకి కోర్టు ఒక్కరోజు అనుమతి ఇచ్చినా వినియోగించుకోలేదన్న వాదన వినిపిస్తోంది. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినా, ఇదే సమయంలో కోర్టు కొన్ని కండిషన్లను విధించింది. ఎన్నికల సమయంలో లబ్ధిదారులకు ఈ పథకాలు అందటం ద్వారా ఎలాంటి ప్రభావం ఉంటుందనేది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. అయితే తాము ఐదేళ్ల కాలంగా అమలు చేస్తున్న పథకాల్లో కొనసాగింవుగా వైసీపీ నేతలు చెవ్తున్నారు. అటు ఎన్డీఏ కూటమి తమదే విజయం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంది. ఈ సమయంలో జగన్ తన ఎన్నికల ప్రచారంలో చివరి సభకు పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠావురం ఎంపిక చేసుకున్నారు. అక్కడ జగన్ కీలక ప్రసంగంతో పాటుగా ఎన్నికలకు సంబంధించి ప్రజలకు పిలువు ఇవ్వటం గమనార్హం.

ఈ క్రమంలో వివిధ పార్టీల దళపతులు ప్రచారంలో ఎక్కడా తగ్గటం లేదు. ఏ పార్టీ సభను చూసినా జనం హోరు.. జనం ఉప్పెన, జన జాతర, జన సునామీ.. జన కెరటాలు.. జనం పరవళ్లు తొక్కుతోంది. ఇలా అన్ని సభలకూ హాజరైన ప్రజాబలాన్ని వర్ణించడం ఎవ్రిత్మూ కావ్డం లేదు. మేమంతా సిద్ధం, ప్రజాగళం, విజయభేరీ, న్యాయ్ యాత్ర పేర్లతో పార్టీల లీడర్లు కదం తొక్కారు దాదావు 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 లోక్‌స్భ స్థానాల్లో ప్రచారం మార్మోగిపోయింది. అటు ప్రధాని ప్రచారం వాడిన పదాలు పదును తేలి, మాటల తూటాలు పేలాయి. సూటి ప్రశ్నల ఈటెలు గుండెల్లో గుచ్చుకొంటున్నాయనటంలో సందేహం లేదు. సెటైర్లు మీసైల్స్‌లా దూసుకెళ్లి జన హృఎదయాలను తాకాయి.







దీంతో ఇప్పిదాకా ప్రాంతీయ పార్టీల నేత్లు గళం విప్పితే.. ఇప్పుడు జాతీయ నేతలు స్వరం పెంచారు. ఈ మాట్ల్ దాడి, ప్రతిదాడులు ఓటర్లపై ఎంత ప్రభావం చూపిస్తాయో గానీ.. మండు వేస్విలో ఎన్నికల వేడి నిప్పులు కురిపించింది. మరోవైవు ఈసీ జోక్యం చేసుకుని తోక జాడించే అధికారుల్కు క్ళాల్ను బిగించడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఓటుతో అరాచక శక్తులపై వేటు వేయాలంటూ పిలుపు



(గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రాభివృఎద్ధికి, భవిష్యత్ తరాల అభ్యున్నతికి అత్యంత కీలకమైనవి ఈ ఎన్నికలు. మీ ఉజ్వల భవిష్యత్తును, మీ సంక్షేమాన్ని ఆకాంక్షించే శ్రేయోభిలాషిగా ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను. ఒకవైవు విభజన కష్టాలు, మరోవైవు ఆర్థిక లోటుతో 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రయాణం మొదలు పెట్టింది. సుపరిపాలనతో అనతికాలంలోనే రాష్ట్రాన్ని అభివృఎద్ధి పథం వైవు నడిపించాం. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసి... సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పరుగులెత్తించి, రహదారులు నిర్మించి, పెట్టుబడులు తెచ్చి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాం. ప్రజా రాజధాని అమరావతి, పోలవరం పనులను శరవేగంతో చేపట్టాం. ప్రతి వర్గానికి ప్రయోజనం కల్పించేలా 100 కు పైగా సంక్షేమ పథకాలు అమలు చేశాం. 2019లో తిరిగి తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఉంటే అభివృఎద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉండేవాళ్లం. అలాంటి కీలక సమయంలో మోసపూరిత హామీలు, తప్పుడు ప్రచారాలు, డ్రామాలతో ప్రజలను మోసం చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అధికారం చేపట్టిన తొలి గంట నుంచే విధ్వంస, నిరంకుశ, అరాచక పాలనకు తెరలేపారు. మీ జీవితాలను మార్చడానికి మీరు ఇచ్చిన అధికారాన్ని తన దోపిడీకి సాధనంగా మార్చుకున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని లూటీ చేశాడు. పన్నులు, ధరల బాదుడుతో ప్రజల రక్తం తాగారు. వ్యవస్థలను చెరబట్టి.... ప్రశ్నించే ప్రజలను, ప్రతిపక్షాలను అణిచివేశారు.నేడు వైసీపీ భస్మాసురుల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలి. అందుకు మనకు వచ్చిన అవకాశమే మే 13వ తేదీన జరుగుతున్న ఎన్నికలు. రాష్ట్రాన్ని కాటు వేసిన వైసీపీ ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఓటుతో వేటు వేయాలి. మే 13న మీరు వేసే ఓటు కబ్జాలకు, బాదుడుకు, అరాచకాలకు ముగింవు పలకాలి. సంక్షేమం, అభివృఎద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ అనే ఎజెండాతో మీ ముందుకు వచ్చిన కూటమిని ఆశీర్వదించమని కోరుతున్నా. వచ్చే అయిదేళ్లూ రాష్ట్రం కోసం ఏం చేయాలి... రాష్ట్రాన్ని ఎలా అభివృఎద్ధి చేయాలి అనే విషయంలో కూటమి వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉంది... విజన్ ఉంది... అందుకే అన్ని వర్గాలను కోరుతున్నా....ఆలోచించి ఓటు వేయండి. నిర్భయంగా, నిజాయితీగా ముందుకు వచ్చి మీ మంచి భవిష్యత్ కోసం ఓటేయండి. మరో నలుగురితో ఓటు వేయించండి. టీడీపీ–బీజేపీ–జనసేన కూటమికి చెందిన లోక్‌సభ, శాసనసభ అభ్యర్థులను నిండుమనసుతో ఓటేసి గెలిపించండి.

# ప్రచారపర్వం ముగిసింది ప్రలోభాలకు తెరలేచింది



కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో : ప్రచార పర్వం ముగిసింది. ఏప్రిల్ 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసిన క్షణం నుండి హోరెత్తిన ఉమ్మడి కర్నూలు జిల్లా శనివారం సాయంత్రం నుండి మూగబోయింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా ప్రధాన పోటీ వైకాపా, తెదేపా మధ్యనే ఉండబోతోంది. పొత్తుల్లో భాగంగా భాజపా ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్‌పార్టీతో పొత్తులో సిపిఎం పాణ్యం నియోజకవర్గంలో, సిపిఐ పత్తికొండ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నాయి. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌పార్టీ కూడా బరిలో ఉన్నా ఒకట్రెండు నియోజకవర్గాల్లో అది ప్రభావం చూపించబోతోంది. ఈ ఎన్నికల్లో విజయం రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకమైన నేపథ్యంలో వైకాపా, తెదేపా, భాజపా స్టార్ క్యాంపెయినర్లు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలుమార్లు పర్యటించి ప్రచారాన్ని హోరెత్తించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, భాజపా నుండి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల తదితరులు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో జైలుకు వెళ్లని చంద్రబాబు తాను అరెస్టు అయి జైలుకు వెళ్లిన నంద్యాలలో చివరి రోజు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమయంలో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఇక, సినిమా హీరో అల్లు అర్జున్ శనివారం నంద్యాలకు వచ్చారు. వైకాపా అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డితో ఉన్న అనుబంధం కారణంగా నంద్యాలకు వచ్చానని, శిల్పా మంచి మెజారిటీతో గెలవాలని కోరుకుంటున్నాని ఆయన విలేకరులతో అనడం విశేషం. అల్లు అర్జున్ మామ పవన్‌కళ్యాణ్‌తో సహా చిరంజీవి కుటుంబం అంతా వైకాపాకు వ్యతిరేకంగా మాట్లాడుతోంటే అర్జున్ మాత్రం వైకాపా అభ్యర్థికి మద్ధతు ప్రకటించడం చెప్పుకోతగ్గ పరిణామం.

**ఓటుకు నోటు : వందల కోట్ల రూపాయల పంపిణీ**

ఇక మరోవైపు ప్రలోభాల అంకానికి తెర లేచింది. ఓటుకు నోటు పంచేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఓటు విలువ వెయ్యి నుండి రెండున్నర వేల రూపాయలుగా రాజకీయ పార్టీలు నిర్ణయించాయి. ఈ మేరకు ఓటరును కొనే పని పూర్తి చేస్తున్నాయి రాజకీయపక్షాలు. కొన్ని నియోజకవర్గాల్లో ఇద్దరు అభ్యర్థులు అవగాహనతో ఓటు విలువ నిర్ణయించడం విశేషం. నిన్నటి దాకా నువ్వా నేనా అన్నట్లుగా పరస్పర ఆరోపణలు చేసుకున్న నేతలు డబ్బు పంపిణీలో మాత్రం ఒకే మాట అన్నట్లుగా వ్యవహరిస్తుండడం విశేషం. రెండు ప్రధాన పార్టీలు ఇస్తున్న నోటును ఇష్టంగా తీసేసుకుంటున్నారు ఓటర్లు. కొన్ని చోట్ల తన దాకా నోటు రాలేదంటూ బాహాటంగానే ఓటరు నిష్ఠూరాలాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో అభ్యర్థి 10 నుండి 15 కోట్ల రూపాయలు ఓట్ల కొనుగోలుకు వెచ్చిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో వందల కోట్ల రూపాయలు ఓట్ల కొనుగోలు కోసం ఖర్చు చేస్తున్నారు. బహిరంగంగానే నోట్లు పంచేస్తున్నా అధికార, పోలీసు యంత్రాంగం కళ్లకు అది కనిపించట్లేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 34లక్షల మందికి పైగా ఓటర్లు కర్నూలు జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఓటర్లున్నారు.

# వైఎస్సార్ పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో పెట్టింది మేం కాదు



● అధికారంలోకి రాగానే ఏపీకి పదేళ్లపాటు ప్రత్యేక హెూదా ● రాజశేఖర్‌రెడ్డి ఏపీకే కాదు మొత్తం దేశానికే దారి చూపించిన వ్యక్తి ● బీజేపీ బీ టీమ్ అంటే చంద్రబాబు, జగన్, పవన్ ● కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ● ముగ్గురి రిమోట్ కంట్రోల్ మోడీ చేతిలోనే ఉంది

కడప: తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్కి పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. కడపలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభ రాహుల్ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విప్లవాత్మక మార్పులు తెస్తామన్న రాహుల్, రెండు లక్షల రుణమాఫీ, కేజీ టు పీజీ విద్య, రెండున్నర లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. షర్మిల తన చెల్లెలు అని, ఆమెను గెలిపించి లోక్‌సభకు పంపించాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కడపలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభ రాహుల్ పాల్గొని ప్రసంగించారు. రాజశేఖర్‌రెడ్డి నా తండ్రికి సోదరుడు వంటివారని అన్నారు. రాజీవ్‌గాంధీ, రాజశేఖర్‌రెడ్డి అన్నదమ్ముల్లా ఉండేవారని తెలిపారు. రాజశేఖర్‌రెడ్డి ఏపీకే కాదు. మొత్తం దేశానికే దారి చూపించారని కొనియాడారు. భారత్ జోడో యాత్రకు వైఎస్సార్ పాదయాత్రే స్ఫూర్తి అని అన్నారు. భారత్ మొత్తం పాదయాత్ర చేయాలని వైఎస్సారే నాకు చెప్పారన్న రాహుల్‌గాంధీ, వైఎస్ఆర్ తండ్రిలా తనకు మార్గదర్శనం చేశారన్నారు. పాదయాత్రల ద్వారానే ప్రజల సమస్యలు తెలుస్తాయని వైఎస్ చెప్పారన్నారు.

ఈ ముగ్గురి రిమోట్ కంట్రోల్ మోదీ చేతిలోనే ఉంది:

వైఎస్సార్ చేసిన సంక్షేమ రాజకీయం ఇప్పుడు ఏపీలో లేదన్న రాహుల్‌గాంధీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయం పూర్తిగా మారిపోయిందని అన్నారు. వైఎస్సార్ ఏపీ స్వరాన్ని దిల్లీలో వినిపించేవారని పేర్కొన్నారు. ఇప్పుడు ఏపీని బీజేపీ బీ టీమ్ నడిపిస్తోందని వ్యాఖ్యానించారు. బీజేపీ బీ టీమ్ అంటే చంద్రబాబు, జగన్, పవన్ అని విమర్శించారు. ఈ ముగ్గురి రిమోట్ కంట్రోల్ మోదీ చేతిలోనే ఉందని పేర్కొన్నారు.

కేసులే మౌనానికి కారణం: మోదీ చేతిలో సీబీఐ, ఈడీ ఉన్నందునే ఈ ముగ్గురి కంట్రోల్ ఆయన చేతిలో ఉందని విమర్శించారు. రాజశేఖర్‌రెడ్డి సిద్ధాంతమే కాంగ్రెస్ సిద్ధాంతమని స్పష్టం చేశారు. రాజశేఖర్‌రెడ్డి సిద్ధాంతం ఎప్పుడూ బీజేపీకి వ్యతిరేకమే అని తెలిపారు. జగన్‌రెడ్డి మాత్రం బీజేపీని పల్లెత్తు మాట అనట్లేదని మండిపడ్డారు. జగన్‌రెడ్డిపై ఉన్న అవినీతి కేసులే ఆయన మౌనానికి కారణమని ధ్వజమెత్తారు. జగన్ మాదిరిగానే చంద్రబాబు కూడా కేసుల వల్ల నోరెత్తట్లేదని ఆరోపించారు. పదేళ్లపాటు ప్రత్యేక హోదా: విభజన సమయంలో రాష్ట్రానికి కేంద్రం ఎన్నో హామీలిచ్చిందని, ఇచ్చిన హామీలేమీ నెరవేరలేదని విమర్శించారు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ఇలా ఎన్నో హామీలు నెరవేరలేదని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ఉండి ఉంటే హామీలన్నీ నెరవేరేవని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోలవరం, కడప స్టీల్‌ప్లాంట్ ఇస్తామన్న రాహుల్, రెండు లక్షల రుణమాఫీ, కేజీ టు పీజీ విద్య, రెండున్నర లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. నిరుపేదలకు రూ.5 లక్షలతో ఇళ్లు కట్టిస్తామని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విప్లవాత్మక మార్పులు తెస్తామన్నారు. పేదల జాబితా రూపొందించి సాయం చేస్తామన్నారు. పేద మహిళల ఖాతాల్లోకి నెలకి రూ.8,500 ఏడాదికి రూ.లక్ష జమచేస్తామని అన్నారు. మోదీ కొందరినే కోటీశ్వరులను చేశారని, తాము లక్షలమందిని లక్షాధికారులను చేస్తామని హామీ ఇచ్చారు.

# పిఠాపురంలో గెలిస్తే... వంగా గీతకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తా

● ప్రకటించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ● కాకినాడ జిల్లా పిఠాపురంలో వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరైన సీఎం జగన్ ● దత్తపుత్రుడు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వైనం ● కార్లను మార్చినట్టు భార్యలను మార్చే వ్యక్తి అంటూ విమర్శలు ● దత్తపుత్రుడు గెలిచినా పిఠాపురంలో ఉండడని వెల్లడి



పిఠాపురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కాకినాడ జిల్లా పిఠాపురంలో సీఎం జగన్ వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తూ, దత్తపుత్రుడు అంటూ ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో ఇచ్చింది అడ్డగోలు హామీలు అని తెలిసి కూడా, రైతన్నలను పొడవండి, పిల్లలను పొడవండి, అక్కచెల్లెమ్మలను పొడవండి, అవ్వాతాతలను పొడవండి అంటూ చంద్రబాబుకు దత్తపుత్రుడు కత్తి అందిస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి మనిషి రేపొద్దున ఎమ్మెల్యే అయితే ఎవరికి న్యాయం చేస్తాడు? ఎవరికి మేలు చేస్తాడు? అని ప్రశ్నించారు. ఈ దత్తపుత్రుడ్ని నా అక్కచెల్లెమ్మలు నమ్మే పరిస్థితి ఉంటుందా? ఐదేళ్లకోసారి కార్లను మార్చినట్టు భార్యలను మార్చే ఈ మనిషి గురించి అందరూ ఆలోచించాలి. ఒకసారి జరిగితే పొరపాటు... రెండోసారి జరిగితే గ్రహపాటు... అదే మూడోసారి, నాలుగోసారి జరిగితే అలవాటు కాదా?. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే అయితే రేపు ఏ అక్కచెల్లెమ్మ అయినా పని నిమిత్తం దత్తపుత్రుడ్ని కలిసే పరిస్థితి ఉంటుందా? ఇలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి వద్దకు ఎవరైనా వెళ్లి ఏ మహిళ అయినా పని అడగ్గలరా? ఈ దత్తపుత్రుడి గురించి ఇంకో విషయం కూడా చెబుతున్నా. ఈ దత్తపుత్రుడికి ఓటేసి గెలిపిస్తే, అతడు పిఠాపురంలో ఉంటాడా? ఈ దత్తపుత్రుడికి ఈ మధ్యనే జలుబు చేస్తే హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఈ పెద్దమనిషికి ఇప్పటికే గాజువాక అయిపోయింది, ఇప్పటికే భీమవరం అయిపోయింది. ఇప్పుడు పిఠాపురం!. ఇలాంటి వ్యక్తికి ఓటేస్తే న్యాయం జరుగుతుందా? మరో పక్క నా తల్లి (వంగా గీత) ఇక్కడుంది. నా తల్లి లాంటిది, నా అక్క లాంటిది. మీ అందరికీ చెబుతున్నా... మా తల్లిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించండి... ఆమెను డిప్యూటీ సీఎంగా చేసి ఈ పిఠాపురానికి పంపిస్తా... ఇదే నా మాట చివరగా మరొక్క మాట. చంద్రబాబు ప్రలోభాలకు మీరెవరూ మోసపోవద్దు.

# ఆశీర్వదించండి కలవపూడి శివ



పశ్చిమగోదావరి: స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే మీకు సేవ చేస్తానని మాజీ ఎమ్మెల్యే ఉండి నియోజకవర్గం తత్వాంతర అభ్యర్థి వేటుకురి శివరామరాజు కలవపూడి శివ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియడంతో అంతకుముందు ఉండి నియోజకవర్గంలో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకురి శివరామరాజు కలవపూడి శివ ఉండి మండలం ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో ధర్మానికి అధర్మానికి యుద్ధం జరుగుతుందని ప్రజలకు సేవలు అదించే తాను ఆ యుద్ధ రంగంలో ప్రజల ఆశీర్వాదం కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. ఉండి నియోజకవర్గంలో శివ స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించిన నేపథ్యాన్ని గమనించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తనను టిడిపి అభ్యర్థిగా రెండుసార్లు అవకాశం కల్పిస్తే గెలుపొంది ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు.






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 12 మే 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 165

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. పంచమి తె.4.18, ఆరుద్ర మ.12.53, వర్జ్యం రా.1.18 నుంచి 2.58 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం సా.4.38 నుంచి 5.30 వరకు

# 'కాస్కో నా రాజా!'

## ఏపీలో ముగిసిన ఎన్నికల ప్రచారం








● కొత్త కొత్త వ్యూహాలతో జనం ముందుకు పార్టీలు ● అన్ని నియోజకవర్గాలు కలియదిరిగిన అధినేతలు ● ఏక బిగిన విపక్ష కూటమి, జగన్ ప్రసంగాలు ● ప్రజలను ఆకర్షించేలా ఇరు పార్టీల మేనిఫెస్టోలు ● ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్

ఏపీలోఉత్కంఠ ఘటనల నడుమ ఎన్నికల పోరు జరుగుతోంది. పోలింగ్ కు కౌంట్ డౌన్ పూర్తయ్యింది. టిడిపి అధినేత చంద్రబాబు, సీఎం జగన్ కీలక నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తూ... పోలింగ్ ముందు కొత్త వ్యూహాలతో ముందుకు వెళ్లారు.

సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఎన్నికల ఫలితాన్ని డిసైడ్ చేసే లా ఉంటే జగన్ వ్యూహాల పై ప్రత్యర్థి పార్టీలు జాగ్రత్త లు తీసుకుంటూ వ్యూహాలు పన్నుతునే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. దాదారు రెండు నెలల పాటు హోరాహోరిగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం పోలింగ్‌కు 48 గంటల ముగిసింది. దేశవ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఏపీలో 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాలుగో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందుకోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుంచి నామినేషన్లు, 26న స్క్రూటీ్న, 29 వరకు 29 విత్ డ్రా కార్యక్రమం జరిగింది. దాదావు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో పాటు ప్రతిపక్ష టీడీపీతో , కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృాఎతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది

వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి

# బీజేపీకే ఉంది

● కాశ్మీర్ ఎప్పటికి భారత్‌లో అంతర్భాగమే ● చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి ● వికారాబాద్ ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ● మరోసారి అవకాశం ఇవ్వండి ● మరింత అభివృద్ధి చేస్తా ● బీజేపీ ఎంపి అభ్యరి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



6లో

## షర్మిలను గెలిపించండి



● కడప ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షర్మిల ● ప్రస్తుతం అమెరికాలో ఉన్న విజయమ్మ ● షర్మిల విజయం కోసం వీడియో సందేశం ● వీడియోను పంచుకున్న షర్మిల

వివరాలు-7లో

## వంగా గీతకు డిప్యూటీ సీఎం ఇస్తా



2లో

● ప్రకటించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ● కాకినాడ జిల్లా పిఠాపురంలో వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరైన సీఎం ● దత్తపుత్రుడు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వైనం ● దత్తపుత్రుడు గెలిచినా పిఠాపురంలో ఉండడని వెల్లడి

## అంతా ఇంతే!




ఇక పంచడం ప్రారంభం చెయ్యాలి

## ఫలితాలు తేడా వస్తే..

# అగ్ని పరీక్షే

● ఎన్నికల ఫలితాలతో రేవంత్.. కేసీఆర్ ఫ్యూచర్ తేలనుందా? ● ఇప్పటికే ఉత్తర.. పడమరలుగా ఉండే సహచరుల్ని బుజ్జగిస్తూ ప్రభుత్వ రథాన్ని లాగుతున్న రేవంత్ ● కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సభలకు పోటెత్తిన జనం ● ఓటర్ల తీర్పుపై గుబులు రేపుతున్న సర్వేలు ● 17 ఎంపీ సీట్లకు పోలింగ్ ఆందోళన రేకెత్తిస్తున్న ఓటర్ల నాడి



6లో

తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి.. విపక్ష నేతగా వ్యవహరిస్తున్న కేసీఆర్.. ఇద్దరికి ప్రాణసంకటంగా మారాయి సార్వత్రిక ఎన్నికలు. ఈ ఎన్నికల్లో విజయం ఇద్దరికి అత్యవసరం. ఈ విషయంలో ఏ మాత్రం తేడా వచ్చినా ఇద్దరికి ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు రాజకీయ విశ్లేషకులు. తెలంగాణలో మొత్తం 17 ఎంపీ స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే.

# మహా నగరం ఖాళీ

● ఏపీ ఓట్ల పండుగకు భారీగా తరలి వెళ్తున్న ఓటర్లు ● ఎటు చూసినా కిక్కిరిసిన వాహనాలు ● విదేశాల నుంచి తరలి వస్తున్న ఓటర్లు ● ఈ పరిణామం ఏ దిశకు పయనిస్తుందన్న అనుమానాలు ● తెలంగాణ పార్లమెంటు ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్ )లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్‌కు ఖాళీ అవుతోంది. అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్ వంటి దేశాల నుంచి ఎక్కువమంది ఏపీకి వస్తున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడం కూడా ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లడానికి కారణంగా తెలుస్తోంది రెండో శనివారం, ఆదివారంతో పాటు సోమవారం ఎన్నికల కారణంగా ఎన్నికల సంఘం ఆదేశాలతో ఆయా ప్రభుత్వాలు సెలవుగా ప్రకటించాయి.



6లో

# సంపాదకీయం



స్వదేశీ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పోఖ్రాన్ అణు పరీక్షలను 11 మే 1998న విజయవంతంగా ప్రయోగించిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏటా భారత ప్రభుత్వం మే 11న జాతీయ సాంకేతికశాస్త్ర దినం (నేషనల్ టెక్నాలజీ డే) ఘనంగా దేశవ్యాప్తంగా నిర్వహించుట 1999 నుంచి ఆనవాయితీగా మారింది. నేషనల్ టెక్నాలజీ డే-2024 నినాదంగా స్కూల్స్ టు స్టార్టప్స్ అనే అంశాన్ని తీసుకున్నారు. రాజస్థాన్లోని పోఖ్రాన్ వద్దగల ఇండియన్ ఆర్మీ టెస్ట్ రేంజ్ నుంచి వరుసగా ఐదు అణు పరీక్షలను ప్రయోగాత్మకంగా ఆపరేషన్ శక్తి-1 న్యూక్లియర్ మెస్సైల్ సహాయంతో దిగ్విజయంగా పరీక్షించడం జరిగింది. ఇదే వరుసలో పోక్రాన్-2, త్రిశూల్ మెసైల్‌తో హంసా-3లను ప్రయోగించడంతో డిఆర్డిఓ కీర్తి మరోసారి ఇనుమడింపజేసినట్లు అయ్యింది. ఈ అణు పరీక్షలు ఏరోస్పేస్ ఇంజనీర్ ఏ. పి. జె. అబ్దుల్ కలాం నేతృ

### భూమిని కుగ్రామంగా మార్చిన సాంకేతిక శాస్త్రం

ఎత్వంలో జరిగిన అణుశక్తి సామర్థ్యం ఉన్న 6వ దేశంగా భారత్ న్యూర్లియర్ క్లబ్‌లో చేరడం సంతోషదాయకమని నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ సగర్వంగా ప్రకటించారు. స్వదేశీ శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణుల నిరంతరం కృాషితో అనేక ఆవిష్కరణలు ఫలించి దేశాభివృద్ధిలో సింహభాగం పాలు పంచుకోవడం శుభ పరిణామమని చెప్పవచ్చు.

శాస్త్రసాంకేతిక విప్లవంతో ప్రపంచవ్యాప్తంగా 5.44 బిలియన్ల (67 శాతం), ఇండియాలో 75 కోట్ల (53 శాతం) ప్రజలు ఇంటర్నెట్ వాడుతూ, రోజుకు 2.52 లక్షల నూతన వెబ్సైట్లు వరకు ఏర్పాటు చేయబడుతున్నాయి. రేడియో వాడకం 50 మిలియన్ల శ్రోతలకు చేరడానికి నాలుగు దశాబ్దాల సమయం పట్టగా, అదే సంఖ్యలో ఇంటర్నెట్ వాడకానికి నాలుగు సంవత్సరాలు మాత్రమే తీసుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. మనిషి తన సగటు జీవితం కాలంలో 10 ఏండ్లు టివి చూడడానికే వినియోగిస్తున్నాడని అంచనా వేశారు. స్మార్ట్ ఫోన్ల వాడకం ప్రతి ఇంటిలో కనీస అవసరం అయ్యింది, శరీరంలో మరో అంగం అయ్యింది. ప్రపంచవ్యాప్తంగా 91 శాతం (7.33 బిలియన్లు) జనాభా ఫోన్లు వాడుతున్నారని, ఇండియాలో 73 శాతం జనాభా సెల్ ఫోన్ సౌకర్యాన్ని కలిగి ఉన్నారని, 76 కోట్ల స్మార్ట్ ఫోన్లు వాడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. రేడియో కూడా విలాసవంతమైన ఎలక్ట్రానిక్ ఉపకరమని భావించిన రోజుల నుంచి గత 3 - 4 దశాబ్దాల్లో ఇంటింటికీ టివి, స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యాలు సాధారణం అయ్యాయి. సామాన్యులు అసాధ్యమనుకున్న విమానయానం అందరికీ అందుబాటులోకి వస్తున్నది. ఈ-కామర్స్తో ఇంట్లో కూర్చొని అన్ని వస్తువులు ఖరీదు చేయగలుగుతున్నాం. నాగలి అంతరించి, ట్రాక్టర్ అవతరించడం మన కళ్ళ ముందే జరిగిపోయాయి.

జాతీయ సాంకేతిక విజ్ఞానశాస్త్ర దినం వేదికగా శాస్త్రజ్ఞులు మరియు సాంకేతిక నిపుణుల సేవలను సముచితంగా గుర్తించడం, విద్యాలయాల్లో అవగాహన/సదస్సులు/కార్యశాలలు/సైన్స్ ప్రదర్శనలు/చర్చలు/వ్యాస రచనలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం, యువతలో శాస్త్రసాంకేతికశాస్త్రాల పట్ల ఆసక్తిని కలిగించడం, ఆసక్తికర పోటీల నిర్వహణ లాంటి పలు కార్యక్రమాలను చేపట్టుట జరుగుతుంది. ఇదే రోజున విద్యార్థులు సమీప వైజ్ఞానిక ప్రదర్శనశాలలను సందర్శించడం జరుగుతుంది. ప్రపంచ మానవాళి కరోనా విష కోరల్ని పీకడానికి శాస్త్రసాంకేతిక నిపుణుల వైపు సామాన్య జనం వేయి కళ్ళతో ఎదురు చూసి సఫలీకృాతం అయ్యారు. వైజ్ఞానికశాస్త్రం, గణితశాస్త్రం, ఇంజనీరింగ్, సాంకేతిక విజ్ఞానశాస్త్రం (యస్టిఈయం) మేలు కలయికగా ప్రపంచదేశాలు అన్ని రంగాల్లో అభివృాద్ధి పథంలో పయనించడంతో సామాన్య మానవుడి జీవన ప్రమాణాలు ఆసాంతం పెరగడం జరుగుతున్నది. నేడు శాస్త్రసాంకేతికరంగం ప్రమేయంతో పారిశ్రామిక, వ్యవసాయ, ఆరోగ్య రక్షణ, వినోదం, దేశ భద్రత, ఆహార సేవలు, కృాత్రిమ మేధ, ఆటోమేషన్ లాంటి అన్ని రంగాల్లో అడుగిడి మానవాళి సరళ జీవనానికి పటిష్ట వునాదులు వేస్తున్నది.

విజ్ఞానశాస్త్రాన్ని అవపోసన పట్టి, సాంకేతిక విజ్ఞానశాస్త్రానికి పదును పెట్టి, ప్రపంచ మానవాళి ప్రగతి పథంతో పరుగులు పెట్టడానికి నేటి యువత నడుం బిగించాలని, నాణ్యమైన జీవనశైలికి వునాదులు వేయాలని ఆశిద్దాం. డిజిటల్ యుగానికి జే కొడదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హెూరాహెూరి పోరులో గెలుపు ఎవరిదో?

- 17 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు
- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీతో పాటు సిఎం రేవంత్ పర్యటనలు
- బిజేపి తరపున నరేంద్ర మోడీ, అమిత్ షా అధ్యక్షులు జే.పి నడ్డాల ప్రచారం
- ఇటు కేసీఆర్, కేటీఆర్ తో పాటు శాసనసభ్యులు సుడిగాలి పర్యటన
- అన్నిపార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిని సార్వత్రిక ఎన్నికలు

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ
సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
9848445134



మే 13న తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలకు గాను ఎన్నికలు జరగనున్నాయి ప్రచార కార్యక్రమం కూడా సమాప్తం అయింది. ఆయా పార్టీల నుండి అగ్ర నేతలు వివిధ పార్లమెంటు నియోజకవర్గం,శాసన సభ నియోజక వర్గం,జిల్లా మండల కేంద్రాలలో సభలు సమావేశాలు కార్నర్ సమావేశాలు ఏర్పాటు చేసి ఆయా పార్టీలకి ఓటు వేయాలని ఓటర్లను ,ప్రజలను కోరడం జరిగింది. భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షులు జే.పి నడ్డా,
వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు, శాసనసభ్యులు సుడిగాలి పర్యటన చేసి భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి తెలంగాణలో 17 స్థానాలకు గాను మెజారిటీ స్థానాల గెలుపే ధ్యేయంగా కష్ట పడ్డారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదు ,ఆరు చోట్ల నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభలను కూడా భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసింది. మూడోసారి ప్రధానమంత్రిగా కావడానికి సిద్ధమవుతున్న మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రం మీద ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తుంది.నవంబర్ లో జరిగిన గత శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్నడూ సాధించని విధంగా 8 అసెంబ్లీ స్థానాలు గెలిచి బాజాపా జోష్ మీద ఉన్నట్టు తెలుస్తుంది. అదేవిధంగా రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని పార్లమెంటు స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ల వైపు ఆకర్షింప చేస్తున్నారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని పలు సమావేశాల్లో తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేస్తూ ఓట్లను ఆకర్షించే ప్రయత్నం చేసారు.కేంద్రం రాష్ట్రం కు ఇచ్చింది గాడిద గుడ్డు అంటూ పలు సమావేశాల్లో చెప్పారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుండి రాహుల్ గాంధీ, కర్గె ,ప్రియాంక గాంధీ,ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ నేతలు,ఉప ముఖ్యమంత్రి మంత్రులు శాసనసభ్యులు ఆయా పార్లమెంటు స్థానాల పరిధిలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో పెద్ద ఎత్తున పార్లమెంటు స్థానాలు కైవసం చేసేలా గెలవడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. పోట పోటీ ప్రచారాలు చేస్తూ గత నెల రోజుల నుండి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఒకవైపు మండుతున్న ఎండలు తో పాటు వడగాలులు వీస్తున్న నాయకులు, ప్రతినిధులు అవి ఏమీ లెక్క చేయకుండా సమయానుకూలంగా భారీ సభలు కార్నర్ మీటింగులు ర్యాలీలు ఏర్పాటు చేసి ఓటర్లను కలిసే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయిన బారతీయ రాష్ట్ర సమితి కూడా 17 పార్లమెంటు స్థానాలలో కనీసం ఐదు స్థానాలు అయినా విజయం సాధించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు , శాసన సభ్యులు,మండలి సభ్యులు అందరూ కూడా ఆయా నియోజకవర్గాల్లో పర్యటన చేస్తూ భారత రాష్ట్ర సమితిని గెలిపించాలని అధిక స్థానాలు పొందేలా ఓటర్లు ఓట్లు వేయాలని భవిష్యత్తులో భారతీయ రాష్ట్ర సమితి కేంద్రంలోబలమయిన శక్తిగా ఎదుగుతుందని తృాతీయ ఫ్రంట్ తో కూటమి కట్టే అవకాశం ఉందని భారతీయ రాష్ట్ర సమితి అగ్ర నాయకులు ప్రచార సభలో హోరెత్తి స్తో వున్నారు. అనేక మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా పార్లమెంటు ఎన్నికల బరిలో నుండి తమ వంతు ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఏది ఏమైనా మే నెల 13వ తేదీన రాష్ట్రంలో 17 స్థానాలకు గాను పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల కమిషన్ ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వంగా సిద్ధమై ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఇప్పటికే పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి.ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధులకు హాజరు కావడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. జూన్ 4వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల ఫలితాల కోసం వేచి చూడాల్సిందే .ఏది ఏమైనా ఎన్నికలలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య ద్విముఖ పోటీ ఉన్నట్లు సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి.కొన్ని స్థానాలలో త్రి ముఖ పోటీ ఉన్నట్లు తెలుస్తుంది.యే పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయో ఇతమిద్ధంగా చెప్పడం కష్టంగా మారింది. ఓటర్ మహాశయులారా మీరు తప్పకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోండి .వేసవికాలం ఎండలు మండుతున్నాయి. మా ఒక్క ఓటుకు వేయకుండా ఏమి అవుతుంది అని భావించకండి. మన భారత ప్రజాస్వామ్యం మనకు ఓటు హక్కును కల్పించింది. మన ఇష్టమైన నాయకునికి ఓటు వేసి మనం ఓటర్ శక్తిని చాటే ప్రయత్నం చేద్దాం రాష్ట్రంలో ఆయా నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం పెంచడానికి ప్రతి ఓటర్ కృాషి చేయాల్సిన ఆవశ్యకత ఉంది. మేధావులారా విద్యార్థులారా,వృాద్ధులారా తప్పక ఎన్నికలలో ఓటు వేయడానికి బయటకి రండి .ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి. స్వచ్ఛమైన నాయకుడిని నీతి నిజాయితీగల నాయకుడ్నే ఎన్నుకునే ప్రయత్నం చేయండి. ప్రలోభాలకు గురికాకుండా ఉండండి. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయండి.

# ఏమి చూసి బీజేపీకి ఓటు వేయాలి?

- ఏపీ అభివృద్ధికి తమ పార్టీ గతంలో ఏమి చేసిందో చెప్పని ప్రధాని మోడీ
- ఆంధ్రా,రాయలసీమ అభివృద్ధి పై మోదీజీ నిర్దిష్ట హామీలు లేవెందుకు?
- ఒకసారి సమీక్ష చేసుకోవటం ఓటర్ల హక్కు,బాధ్యత
- కూటమి అధికారంలోకి వచ్చి వాగ్ధానాలు నెరవేర్చక పోతే ఎవరిని నిలదీయాలి

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్,
9849328496




విభజన హామీలు నెరవేర్చనందుకే విడిపోయిన బాబు మళ్లీ ఎన్డీఏ సరసన ఎందుకు చేరారు ఆంధ్ర ప్రదేశ్ కు ఈ సారి లోకసభకు,రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరగనున్నాయి.ఈ తరుణంలో కేంద్రంలో గత పది సంవత్సరాలుగా బీజేపీ అధికారంలో ఉంది. ఈ దశాబ్ధకాలంలో తమ రాష్ట్ర అభివృాద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం ఏం చేసింది అని ఒకసారి సమీక్ష చేసుకోవటం ఓటర్ల హక్కు,బాధ్యత కూడా! ఎన్నికల నేపథ్యంలో ప్రధాన మంత్రి మోదీజీ రాష్ట్రానికి పలుమార్లు వచ్చారు.ఉపన్యాసాలు ఇచ్చారు.అయితే, ఏపీ అభివృాద్ధికి తమ పార్టీ గతంలో ఏమి చేసిందో, భవిష్యత్తులో ఏమి చేస్తుందో కూడా చెప్పలేదు.కనీసం ఉమ్మడి మ్యానిఫెస్టో పై మోదీజీ ఫొటో లేదు. ఎన్నికల కూటమిలో భాగస్వామ్యం ఉన్నప్పుడు చంద్ర బాబు,పవన్ కళ్యాణ్ ఫొటోలతో పాటు మోదీజీ ఫొటో కూడా ఉండాలి కదా? అంటే రేపు చంద్రబాబు అధికారంలోకి వస్తే వారు చేసిన వాగ్దానాలు నెరవేర్చక పోతే బీజేపీకి సంబంధం లేదని చెప్పటానికేనా ఈ సంకేతం? మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా ప్రెస్ మీట్ లో ఫొటోలకు ఫోజులిస్తున్న సందర్భంలో బీజేపీ అధికార ప్రతినిది కనీసం మ్యానిఫెస్టోను తన చేతితో తాకటానికి కూడా ఇష్టపడ లేదు.అంటే బాబు కూటమి వాగ్దానాలతో బీజేపీకి సంబంధం లేదని ప్రజలు భావించాలా? బాబు,పవన్ తో కలిసి కేవలం రోడ్ షోలు చేసారు,ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ ఆంధ్రా,రాయలసీమ అభివృాద్ధి పై మోదీజీ నిర్దిష్ట హామీలు ఏవీ ఇవ్వలేదు.

పార్లమెంట్ లో బీజేపీ ప్రవేశ పెట్టిన అనేక బిల్లులు పాస్ కావటాని వైఎస్ ఆర్ సీపీ ఎంపీలు అన్ కండీషనల్ గా తమ మద్దత్తును ఇచ్చారు. జగన్ పై అనేక కేసులు ఉండటం వల్ల అయిన బీజేపీకి అత్యంత విధేయుడుగా ఉన్నారు.చంద్ర బాబు పై కూడా ఓటుకు నోటు కేసు ఆంధ్ర ప్రదేశ్ లో నిధుల దుర్వినియోగం కేసులు ఉన్నాయి. అందుకే మోదీ ముందు వారిద్ధరూసాగిల పడుతున్నారు. ఎవరు అధికారంలోకి వచ్చినా మోదీకి సహకారం ఇవ్వటానికి ఇరువురూ పోటీ పడతారు. నిజానికి ఆంధ్ర ప్రదేశ్ లో ఓడేది జగనో,చంద్ర బాబో తేల్చు కోవాలి. ఆంధ్ర ప్రదేశ్లో ఒక్క సీటు బీజేపీ కి లేక పోయినా గెలిచేది మాత్రం మోదీనే. అయినా ఇంత మేలు చేస్తున్న ఏపీకి మోదీజీ ఏ మేలు చేయలేదు.పైగా సహకరించిన ముఖ్యమంత్రి జగన్ ను వ్యక్తిగతంగా అవినీతి పరుడంటూ నిందించి వెళ్ళారు. అదే నిజమైతే జగన్ పై గత పదేళ్ళుగా అధికారంలో ఉండి ఎందుకు చట్ట పరంగా చర్యలు చేపట్టలేదు?పదేళ్ళలో ఆయనపై కేసుల ఫైళ్ళలో ఎందుకు కదలిక లేదు?బీజేపీని ఎవరు అడ్డుకున్నారు? పైగా నిన్నటి దాక అవినీతి పరుడుగా తెగ నిందించిన చంద్రబాబు కూటమితో ఇప్పుడు బీజేపీ ఏలా జత కట్టింది? ఏపీకి ఏం ఇచ్చావు చిప్పలో పనికిరాని మట్టి,పాచిపోయిన లడ్డూలు తప్ప అని నిందించిన పవన్ కళ్యాణ్ తో చెలిమి ఎందుకు కొనసాగుతుంది?

రాష్ట్ర విభజన సమయంలో చట్టబద్ధంగా ఇచ్చిన ఏఒక్క హామీని ఇంత వరకు ఎందుకు నెరవేర్చలేదు? రాజధాని నిర్మాణానికి విభజన హామీలో భాగంగా తగిన నిధులను ఎందు కివ్వలేదు? చంద్ర బాబు కోరితే మాత్రం పోలవరం నిర్మాణ బాధతను ఎందుకు ఆయనకు అప్పగించారు? అంటే కేంద్రం తన ప్రధాన బాధ్యత నుండి తప్పుకున్నట్లే కదా?ఒకవైపు బాబు అవినీతిపరుడంటూ 2014లోనే నిందించిన మోదీజీ దొంగ చేతికి తాళం ఎందుకప్పగించారు? ఇతర హామీల్లో ముఖ్యమైనవి తిరుపతి వేంకటేశ్వరుడి సాక్షిగా ఇచ్చిన రైల్వేజోన్ ఏమైంది? స్పెషల్ కేటగిరి 5 ఏళ్ళు కాదు, పదేళ్ళు ఇవ్వాలని వెంకయ్యనాయుడు పార్లమెంటులో వాదించినప్పుడు ఒప్పుకొని తరువాత ఎందుకు మాటతప్పారు? 2014 లో బీజేపీతో పొత్తుపెట్టుకున్న టీడీపీ కేంద్ర ప్రభుత్వంలో చేరి మంత్రి పదవులు కూడా తీసుకుంది.అయినా కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలకు స్పెషల్ ప్యాకేజీ నిధులు,రామాయపట్నం పోర్ట్ నిర్మాణం ఇతర హామీలు ఎందుకు బీజేపీ నెరవేర్చలేదు.పైగా లాభాలతో సజావుగా నడుస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కారు చౌకగా అదానికీ ఎందుకు కట్టబెట్టే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు? ఏపీ ఓడ రేవులను సైతం అదానికి అప్పగించేలా కేంద్రం జగన్ పై ఎందుకు ఒత్తిడి చేస్తుంది? విభజన హామీలు నెరవేర్చనందుకే బీజేపీ నుండి విడిపోయామని చెప్పిన చంద్రబాబు తిరిగి ఇప్పుడు బీజేపీతోఎందుకు జతకట్టినట్టు?ఆ హామీలు నెరవేరుస్తామని మోదీజీ చంద్రబాబుకు,పవన్ కు కానీ, రాష్ట్ర ప్రజలకు గానీ బహిరంగంగా ఏ హామీ ఇవ్వలేదే. 2019లో మోదీ కరుడుగట్టిన ఉగ్రవాది మంచి వాడు కాదు భార్యనే చూసుకోని వాడు,దేశాన్ని ఏంచూసుకుంటాడు అంటూ చంద్రబాబు మోదీజీని వ్యక్తిగతంగా నిందిచాడు.59 వేల కోట్ల రాఫెల్ ఒప్పందంలో మోదీకి భాగం ఉంది అని విమర్శించాడు. అలాగే మోదీజీ సైతం చంద్రబాబు నిర్మించేది అద్భుత అమరావతి కాదు. వ్యక్తిగత అభివృాద్ధి పోలవరం నిధులు బాబు ఏటిఎంలా వాడుకుంటున్నాడు అంటూ ప్రతి విమర్శలు చేశారు. ఇప్పుడు 224 ఎన్నికల్లో పరస్పరం స్నేహ హస్తం చాస్తున్నారు. వారి దూషణ భూషణాలు వారు మరిచినా ప్రజలు మరువ లేదు.రేపు ఎన్నికలలో ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సింది ప్రజలే

- ఉరి బిగిస్తు, రాజ్యాంగాన్ని కాల రాస్తుంటే ఎవరిని నిందించాలి
- ప్రశ్నించే గొంతులను ఎదో విధంగా గొంతు నొక్కింది ఎవరు?
- ఓటరు ఆ ఓటును అమ్ముకున్నంత కాలం చేటు తప్పదు
- ఓటును కొనుగోలు చెయ్యడం అంటే ప్రజాధనాన్ని అయిదేళ్లపాటు దోపిడీకి ఆస్కారం
- ప్రజా ప్రతినిధులు అంగడి సరుకుగా మారిపోతున్న వైనం



రాజులు,రాచరికాలు వద్దు,నిరంకుశులు వద్దనుకున్నాము. నియంతృా ఎత్వాలను పాతరేశాం. బానిస బతుకులు వద్దనుకుని పరాయి పాలకులను పారతోలాం. మన పాలన మనమే చేసుకుంటున్నాం. సొంత రాజ్యాగాన్ని రాసుకున్నాం,పప్రంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్నిప్రతిష్ఠిచుకొన్నాం. ఇప్పుడు మన పాలన మనదే,మన బాగోగులు మనవే,మన భాద్యత మనదే. నేడు నిరంకుశం,నియంతృాఎత్వం పెరిగిపోయి మనవాళ్లే మనల్ని అణచివేస్తుంటే,మనవాళ్లే మనల్ని దోపిడీ చేస్తుంటే,ఉపాధి గల్లంతు చేసి,ధరలు పెంచి జీవితం దుర్భరం చేస్తుంటే,కులం,మతం మత్తులో ముంచుతుంటే,మనం నిర్మించుకున్నఅతి పెద్ద ప్రజాస్వామ్యానికి ఉరి బిగిస్తుంటే, రాజ్యాంగాన్ని కాల రాస్తుంటే ఇప్పుడు ఎవరిని నిందించాలి? ఎవరిని భాద్యులను చేయాలి ? గత అయిదేళ్లుగా విసక్షణా రాహిత్యంతో అవినీతికి పాల్పడి, ప్రజాస్వామిక హక్కుల పీక నులిమి వేసింది వైకాపా ప్రభుత్వం. ప్రశ్నించే గొంతులను ఎదో ఒక విధంగా గొంతు నొక్కారు .తమతప్పులు ఎత్తి చూపే మీడియా ఉండకూడదు. తమ తప్పులు రాసే కలాలు ఉండకూడదు అన్న విధంగా వ్యవహరించారు. తెల్ల దొరల పాలనలో జరగనంత అనర్ధం,విలువల పతనం,అవినీతి,అక్రమాలు పెరిగి పోయాయి?ఇందుకు కారణం ఎవ్వరు? నీతి,నిజాయితీ,నిబద్ధత ,రాజనీతజ్ఞత వున్న నాయకులను గుర్తించి ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపడంలో ఓటర్లలో నెలకొన్న ఉదాసీనతే కారణం కాదా? నిజం చెప్పాలి అంటే ప్రధాన లోపం మనది కాదా? సమాజంలో ఏమి జరిగినా మన కెందుకులే,మనం బాగుంటే చాలు,నాలుగు రాళ్లు వెనకేసుకో గలిగితే, ఎవరెటు పోయినా,దేశం,రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదనే ధోరణి ప్రజల్లో ప్రభలడం వల్లనే జాతికి ఈ దుస్థితి పట్టింది.ఒకప్పుడు అవినీతిపరుల ముఖం కూడా చూడటానికి సమాజం ఇష్టపడేది కాదు. నేడు లక్షల కోట్లు దోచుకొన్నా అడిగే వారు, ప్రశ్నించే వారు లేరు. విద్యావంతులు,మేధావులు కూడా అవినీతి అతి సాధారణ విషయంగా తెల్చేయ్యడం విషాదకరం. ఎవరెంత దోచుకొన్నా ఎన్నికల్లో ప్రజలు గెలిపించి అందలాలు ఎక్కిస్తున్నారు.అవినీతి పరులంతా శాసన నిర్మాతలై వెలిగిపోతున్నారు. ప్రజల చేతిలో ఓటు అనే వజ్రాయుధం వుంది. ఓటరు ఆ ఓటును అమ్ముకున్నంత కాలం చేటు తప్పదు. ఓటు అమ్ముకోవడం అంటే తల తాకట్టు పెట్టడం అన్న నిజాన్ని ప్రతి ఓటరు గుర్తించాలి.ఓటు కోసం ఓటరుకు గోరంత విదిలించి అధికారంలోకి వచ్చాక కొండంత సంపాదించుకొనే కుట్రలను ఓటర్లు గుర్తించాలి. డబ్బులు ఇచ్చి ఓటును కొనుగోలు చెయ్యడం అంటే ప్రజాధనాన్ని అయిదేళ్లపాటు దోపిడీ చెయ్యడానికి లైసెన్స్ పొందడమే అన్న వాస్తవాన్ని ఓటర్లు తెలుసుకోవాలి. ప్రజా సేవకుడిగా ఉండాల్సిన వారిని దోపిడీ దారుగా మారేందుకు అవకాశం కల్పిస్తున్న దుర్భర పరిస్థితుల్లో వున్నారు ఓటర్లు. లక్షల్లో జీతాలు తీసుకొంటున్న టీచర్లు,ప్రభుత్వ ఉద్యోగులు కొందరు పోస్టల్ బ్యాలెట్ ఓటును రూ 4 వేలకు,5 వేలకు చిల్లరకు అమ్మికోవడం సిగ్గుచేటు. ఇదే ప్రజాస్వామ్యం అని మనల్ని మనమే మోసం చేసుకొంటున్నాం. జాతి సంపదను బొక్కిన అవినీతి అనకొండలు కోట్లు గుమ్మరించి ఓట్లు కొనుగోలు చెయ్యడానికి వస్తున్నారు. ఓటుతో అవినీతి పరులు పై వేటు వెయ్యగలిగితే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారు అవుతారు. ఓటు అనే ఆయుధంతో-పోరాడుతావో- నోటు అనే దురాశతో మరణిస్తావో అని ఓ కవి అన్నట్టు-ఆ ఓటు. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతారు. కోట్లాది ప్రజల జీవితాలు నేడు ఛిద్రమవు తున్నాయి. రాజ్యాంగంలో పేర్కొన్నట్టు కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు వేటికవి స్వతంత్రంగా, స్వేచ్ఛగా పని చేయడం లేదు. స్వార్ధ పాలకులు సొంత అజెండా అమలు కోసం అడ్డదారులు తొక్కి తాము అనుకున్నది సాధించుకుంటున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇప్పుడు ప్రజల పాత్ర ఓట్లు వేసే వరకే పరిమితం అవుతుంది . ప్రజా ప్రతినిధులు అంగడి సరుకుగా మారిపోతున్నారు. మనది ప్రపంచంలోనే ప్రభావ వంతమైన ప్రజాస్వామ్యమని దేశ,విదేశాల్లో డప్పుకొట్టు కొంటాము,నేడు కులాల కుమ్ములాటలతో రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించారు.నాడు స్వాతంత్ర్యం కోసం కుల, మతాలలో నిమిత్త లేకుండా మహత్తర పోరాటాలు చేసి స్వాతంత్ర్యం సాధించుకున్నాం.నేటి పాలకులు నాటి పోరాటాల లక్ష్యాలను తుంగలో తొక్కి కుల,మతాల చిచ్చురేపి రాజకీయ చలిమంటలతో చలికాగుతున్నారు. సామాజిక హక్కుల కోసం పోరోడుతున్న కార్యకర్తలను, పాలనా వ్యవస్థలో జరుగుతున్న తప్పిదాలను విమర్శించే వారిని, అలాంటి రచనలు చేసే జర్నలిస్టులను, మేధావులను అరెస్టుచేసి జైళ్లలోపెడుతున్నారు ఆర్థిక వ్యవస్థ ను దిగజార్చి కూడా తాము గొప్ప అభివృాద్ధిని సాధించామని గొప్పలు చెప్పుకొంటున్నారు. నిరుద్యోగం ఉరుముతున్నది. సంకుచిత రాజకీయంతో విధి విధానాలు ప్రతిపక్ష పార్టీలకు, సామాన్యులకు వ్యతిరేకంగా అమలు చేస్తున్నారు. పాలకులకు ఏ చట్టాలు, విధి విధానాలు వర్తించవు.చట్టసభల్లో చర్చ లేకుండానే చట్టాలుచేస్తున్నారు . వందలు వేల కోట్లు పోగు చేసుకున్న వారే చట్ట సభలకు ఎన్నికై మరింత సంపద కోసం, ఉన్నదాన్ని కాపాడుకునేందుకు అధికారం లోకి వస్తున్నారు. ప్రజాస్వామ్య,రాజ్యాంగ విలువలంటే వీరికి పడదు. చట్టసభల్లో చేతులెత్తడానికి పరిమితమవుతున్నారు సభ్యులు. తొలితరం నిస్వార్ధం,త్యాగనిరతి,నిబద్ధత ఎక్కడా,ఎవరిలో కనిపించదు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన పాలకులు స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎన్నోఏళ్ల పాటు అవిశ్రాంతంగా పోరాడి ప్రాణాలను తృాణ ప్రాయంగా వదిలేసిన ఎందరో దేశ భక్తుల త్యాగాల వునాదుల నిర్మితమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు విశ్వసనీయత కోల్పోయాయి.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే.ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించగల నాయకుడిని ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్క ఓటరు తెలుసుకోవాలి.. ఓటు అనే ఆయుధంతో-పోరాడుతావో- నోటు అనే దురాశతో మరణిస్తావోనని ఓ కవి అన్నట్టు-ఆ ఓటు. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం తలెత్తుకుంటుంది.కావునా కొందరు ఒక ప్రక్కన ప్రజలు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అన్న పదానికి అర్ధం లేకుండా చేసి ప్రజాస్వామ్యాన్నిపరిహాసం చేసారు.రాజ్యాంగంలోని విలువలను,సంస్కృాతిని,సాంప్రదాయాలను ఆచరించకపోగా అపహాస్యం చేస్తూ అవమానిస్తున్నారు. ఆదర్శాలు అరగదీతే తప్ప ఆచరణ కనపడదు. పేదలతో ఓట్లు వేయించుకోని గెలిచిన రాజకీయ నాయకులు మాత్రం సంపన్నుల జాబితాలో చేరిపోతున్నారు. నేడు గ్రామీణ భారతం నేడు విధ్వంసానికి గురై ఉపాది లేక లక్షల సంఖ్యలో పౌరులు పొట్ట చేతపట్టుకొని నగరాలకు,పట్టణాలకు వలస పోతున్నారు .ఆరుగాలం శ్రమించి గిట్టుబాటు ధరలేక పెట్టుబడులకు పెట్టుబడి లేక రైతులు కాడీ, మేడి వదిలేసి వేరే బతుకు తెరువు వెతుక్కొంటున్నారు. వారి వెతలు తీరే మార్గం లేక అభాగ్య సాగుదారులెందరో చావే శరణ్యం అంటున్నారు. సంక్షోభంలో చిక్కిన వ్యవసాయాన్ని కోట్లాది రైతుల బతుకులు మార్చే సర్వ సమగ్ర కార్యాచరణ ప్రణాళికా నేటికీ లేదు. వ్యవసాయరంగంలో మనం ఎంత అభివృాద్ధి సాధించామో చెప్పడానికి అరగంటకోక అన్నదాత ఆత్మ హత్యే కారణం.ప్రజల్ని మభ్య పెట్టి ప్రజల ఓటుతో అధికారంలోకి వచ్చినవారు ప్రజల జీవితాలను కబళిస్తున్నారు.నీతి,నిజాయితీ,నిబద్దత,రాజనీతిజ్ఞత వున్ననాయకులను గుర్తించి ఎన్నికల్లో గెలిపించి చట్ట సభలకు పంపడంలో ఓటర్ల లో స్వార్ధం పెరిగిపోయి ఓట్లను అమ్మకొంటున్నారు..రాష్ట్ర అభివృాద్ధి దేవుడెరుగు.అవినీతి పరిశ్రమను అభివృాద్ధి చేశారు.పేరు గొప్ప ప్రజాస్వామ్యం పేదవాళ్ళని మరింత పేదలనే చేసింది. పేదల పేరుతో సంపదను దోపిడీ చేస్తున్న వాళ్లెవరో తేల్చుకోవాల్సిందీ ప్రజలే. కావునా ఒక్కడి వల్లే ఈ దేశం మారిపోతుందా అనుకునే ఏ ఒక్కరి వల్లా ఈ దేశానికి ఉపయోగం లేదని ఫైడల్ క్యాస్ట్రో అంటాడు.కావునా ఆంధ్రప్రదేశ్ ను రక్షించాల్సింది ప్రజలే. రాష్ట్ర రక్షణ కోసం సంసిద్ధం కావాల్సిందీ ప్రజలే.ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ను రక్షించుకోవాల్సింది ప్రజలే. ఆంధ్రప్రదేశ్ రక్షణ కోసం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్దం కావాలి

## మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పులపాలయ్యింది

● గతంలో భారాస అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోంది ● అమిత్ షా ఆరోపణలు

హైదరాబాద్: మిగులు బడ్జెట్ రాష్ట్రం ఇప్పుడు అప్పుల పాలయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. గతంలో భారాస అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోందని ఆరోపించారు. హైదరాబాద్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్లలో తెలంగాణకు రూ. లక్షల కోట్ల నిధులు ఇచ్చామని చెప్పారు. మరోసారి కేంద్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం. తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం. 11 చోట్ల విజయావకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 400 సీట్లు వస్తాయని మాకు పూర్తి విశ్వాసం ఉంది. మోదీ ప్రధానిగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. మోదీ పాలనలో ఉగ్రవాద దాడులు లేవు. తెలంగాణలో రామగుండం ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ నిర్మించాం. సమ్మక్క- సారక్క గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేశాం. ఇలా ఎన్నో కీలక సంస్థలను నెలకొల్పాం. తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్ ఇప్పటికీ ఓవైసీ చేతిలోనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకావడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. అదీ లేదు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి.. ఇవ్వలేదు. కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సాయం లేదు. విద్యార్థులకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. భాజపా ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది.

# పందెం నీదా? నాదా?

● కసితో అలుపెరగని యువకుడిలా బాబు ప్రచారం
● గతం కంటే ఎక్కువగా సభలు, రోడ్‌షోలు, సమావేశాలు
● చివరి రోజున ఏకంగా ఆరు సభలలో ప్రసంగాలు
● 4 నెలల్లో 114 నియోజవకర్గాల్లో చంద్రబాబు పర్యటనలు
● జగన్ విధ్వంసం వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు
● గన్నవరంలో వర్షంలోనే తడుస్తూ ప్రసంగానికి జనం ఫిదా
● తిరుమల వెంకన్న దర్శనంతో ప్రచారాలకు ముగింపు



● సుడిగాలి పర్యటనలతో జగన్ ప్రచారం జోరు
● మరికొన్ని గంటల్లో కురుక్షేత్రం జరగబోతోందని వ్యాఖ్యలు
● ఇక్కడున్నది అభిమన్యుడు కాదు అర్జునుడు
● చివరి రోజు సైతం విపక్షాలపై మాటల తూటాలు
● కృష్ణుడి లాంటి ప్రజలు తోడుగా ఉన్నారన్న జగన్
● 130సార్లు బటన్లు నొక్కి ఖాతాల్లో నగదు జమచేశా
● గెలుపు నాదే నంటూ ధీమా వ్యక్తం చేసిన సిఎం జగన్



విజయవాడ... సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు రికార్డు స్థాయి పర్యటనలు జరిపారు. ఏడు పదుల వయస్సు దాటినా రెట్టింపు కసితో అలుపెరగని యువకుడిలా గతం కంటే ఎక్కువగా సభలు, రోడ్షోలు, సమావేశాల్లో పాల్గొన్నారు. విరామం, విశ్రాంతి అనేది లేక్కచేయకుండా రోజుకు 3 నుంచి 5 సభల్లో పాల్గొంటూనే, అంతర్గత సమావేశాలు, కూటమి పార్టీలను సమన్వయం చేసుకున్నారు. ఎండ, వాన లెక్క చేయకుండా వందల, వేల కిలోమీటర్లు అవలీలగా ప్రయాణం చేస్తూ ప్రచారం సాగించారు. ఇతర రాజకీయ పార్టీల నేతలకు భిన్నంగా చంద్రబాబు ప్రచారం సాగిందనే చెప్పాలి. ఒక్క ప్రజాగళం పేరుతోనే దాదావు 90 నియోజకవర్గాల్లో సభలు, రోడ్షోలు నిర్వహించారు. కొవిడ్ సమయంలో తప్ప ఐదు ఏళ్లు ప్రజల్లోనే మమేకమై గడిపారు. ప్రజా సమస్యలపై పోరాటంలో ప్రతి ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్యటనలు చేపట్టారు. ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై అలుపెరగని పోరాటం చేశారు. పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపు, ధరల మంటపై రెండేళ్ల క్రితం బాదుడే బాదుడుతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. 2022లో 19 నియోజకవర్గాల్లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించిన చంద్రబాబు, గత ఏడాది ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో విస్తృత పర్యటనలు జరిపారు. 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో ప్రజా చైతన్య యాత్రలు చేపట్టారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై కర్నూలు నుంచి పాతపట్నం వరకు 13 జిల్లాల్లో 3వేల కిలోమీటర్లకు పైగా రోడ్డు మార్గాన పది రోజుల పాటు నిర్విరామంగా పర్యటించారు. ప్రాజెక్టుల వారీగా జగన్ విధ్వంసాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో ఎండగట్టారు. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా గత ఏడాది సెప్టెంబర్లో వైఎస్సార్సీపీ కేసులు పెట్టి వేధించడంతో పాటు అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టి నిర్బంధించింది. బెయిల్పై విడుదల అయ్యక మళ్లీ రోడ్డెక్కిన చంద్రబాబు, మునుపటి కంటే గట్టిగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగించారు. గత ఏడాది జనవరి 5 నుంచి రా కదలి రా పేరుతో 25 పార్లమెంట్ నియోజకర్గాల్లో చంద్రబాబు భారీ సభలు నిర్వహించారు. మినీమేనిఫేస్టోలో భాగంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో మార్చి 27 నుంచి ప్రజాగళం పేరుతో విస్తృత పర్యటనలు శ్రీకారం చుట్టారు. తుపాన్ల సమయంలో క్షేత్రస్థాయికి వెళ్లి రైతులు, బాధిత ప్రజలను పరామర్శించారు. అకాల వర్షాల సమయంలో గోదావరి జిల్లాల్లో 4 రోజులు పాటు బస చేసి మరీ ధాన్యం కొనుగోళ్ల కోసం పోరాటం చేశారు. నేటితో ఎన్నికల ప్రచారం ముగిసేసరికి దాదావు 90 నియోజకవర్గాల్లో ప్రజాగళం సభలు పూర్తిచేసుకోనున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి చేపట్టిన పర్యటనలను విశ్లేషిస్తే 4 నెలల్లో 114 నియోజవకర్గాల్లో చంద్రబాబు పర్యటనలు సాగాయి. ప్రత్యర్థి పార్టీల ప్రచారం కనీసం ఈ దరి దావుల్లో కూడా లేదు. ప్రచార పర్వం చివరి రోజుకు చేరినందున నిన్న, ఇవాళ ఆరు సభలను చంద్రబాబు చేపట్టారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా మాచర్ల పర్యటన రద్దు అయినప్పటికి వీడియో సందేశం ద్వారా బహిరంగ సభకు హాజరైన ప్రజలతో మాట్లాడగలిగారు.

గన్నవరంలో జోరు వర్షంలోనూ తడిసి ముద్దవుతూ చంద్రబాబు ప్రసంగించారు. తన కోసం వేచి చూస్తున్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్య కర్తల కోసం కార్యక్రమం రద్దు చేయకుండా వర్షం లోనే ప్రసంగిస్తూ ఉత్సాహాన్ని నింపారు. దాదావు రెండు గంటల సేపు ఏకధాటిగా వర్షం కురుస్తున్నా, భద్రతా సిబ్బంది వారిస్తున్నా, వర్షంలోనే తడుస్తూ సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆయన వచ్చేంత వరకు జనం తడుస్తూ వేచి చూశారు. దాదావు 30 నిమిషాల సేపు ప్రసంగించారు.

పిఠాపురం.. ఏపీ ఎన్నికల ప్రచారాన్ని మూడు విడతల్లో నిర్వహించిన వైసీపీ అధినేత, సీఎం జగన్.. చివరి రోజు సుడిగాలి ప్రచారం చేసారు. ఇవాళ కూడా మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారు. పిఠావురంలో ఫినిషించ్ టచ్ ఇచ్చారు. ఏపీలో ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరటంతో లాస్ట్ సుడిగాలి ప్రచారంలో పాల్గొన్నారు సీఎం జగన్ టీడీపీ, జనసేనతో జత కట్టిన తొలి రోజుల్లో.. బీజేపీ అగ్రనేతలు సీఎం జగన్ని కార్నర్ చేయలేదు. అదే విధంగా వైసీపీ అగ్రనాయకులూ మాటవరసకూ బీజేపీ జోలికి వెళ్లలేదు. ఈ స్థితిలో బీజేపీ పొత్తుపై జనంలోనూ అనేక అనుమానాలు తెరమీదకు వచ్చాయి. వైసీపీ గెలిచినా ఎన్డీఏకే మద్దతు ఇస్తారనే ప్రచారం జరిగింది. ఈ స్థితిలో ధర్మవరంలో బీజేపీ అగ్రనేత అమిత్ షా ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని ఏకిపారేశారు. ఎక్కడా అభివృద్ధి లేదని, కేవలం మాఫియా రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. రాజధాని అమరావతేనని, పోలవరం ప్రాజెక్టు పనులను రెండేళ్లల్లో పూర్తి చేస్తామని వరాలు కుమ్మరించారు.

ఇక ప్రధాని మోదీ సైతం స్వరాన్ని పెంచారు. ఏపీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు సంధించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేశారని తూర్పారపట్టారు. ఈ ప్రచారంలో మోదీ, అమిత్ షా సంధించిన అంశాలపై సీఎం జగన్ క్లారిటీ ఇవ్వలేక చేతులెత్తేశారు. అయితే చివరి రోజు మాత్రం ఎన్నికల మహాసంగ్రామంలో పచ్చమంద పన్నిన పద్మవ్యూహంలో చిక్కుకుని వారి బాణాలకి బలైపోవడానికి ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు.. అర్జునుడు అంటూ తన సామాజిక మాధ్యమం పోస్టో చెప్పారు జగన్.



ఈ అర్జునుడికి.. కృష్ణుడి లాంటి ప్రజలు తోడుగా ఉన్నారని.. ఈ యుద్ధంలో విజయం మనదేనని స్పష్టం చేశారు జగన్. మరో పోస్టో.. మీకు మంచి జరిగితేనే ఓటు వేయండని కోరారు జగన్. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ మంచి చేశామని.. ప్రతి వ్యవస్థలోనూ మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. అందుకే ధైర్యంగా అడుగుతున్నానని.. మీ బిడ్డ జగన్ వల్ల మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని కోరారు. నా అక్కచెల్లెమ్మలు, నా అవ్వాతాతలు, నా రైతన్నలు, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలందరూ సిద్ధం అవ్వండి. ఈ యుద్ధంలో మీరు వేయబోయే ఓటు మీ బిడ్డల భవిష్యత్తుతో పాటు మన రాష్ట్ర భవిష్యత్తుని నిర్ణయించబోతోంది.. అంటూ జగన్ పేర్కొన్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు రుణపడి ఉంటా అంటూ చెప్పారు. 36 గంటల్లో కురుక్షేత్రం జరగబోతోంది.. ఐదేళ్ల ఇంటింటి అభివృద్ధిని నిర్ణయించే ఎన్నికలని.. ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. వైసీపీకి ఓటేస్తే పథకాలు కొనసాగింపు.. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపు అన్నారు. సాధ్యంకాని హామీలతో మేనిఫెస్టో ఇచ్చారన్నారు.. 130సార్లు బటన్లు నొక్కి ఖాతాల్లో నగదు జమచేశానని.. రూ.2 లక్షల 70 వేల కోట్లు అందించామన్నారు. గతంలో ఇలాంటి సంక్షేమ పథకాలు చూశారా.. 2 లక్షల 31 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మేనిఫెస్టోలో 99శాతం హామీలను అమలు చేశామని.. పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చామని జగన్ వివరిస్తూ ప్రచారాన్ని ఆయన పిఠావురంలో ముగించారు.

## తిరిగి వచ్చిన బాఫ్టా బ్రేక్‌తూ ఇండియా



స్క్రీన్ ఆర్ట్స్ కోసం యుకె యొక్క ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బాఫ్టా , నెట్ ఫ్లిక్స్ భాగస్వామ్యంతో భారతదేశంలో నాల్గవ సంవత్సరం తన బ్రేక్త్రూ ప్రోగ్రామ్తో తిరిగి వచ్చింది. బాఫ్టా బ్రేక్త్రూ ఇండియా దేశవ్యాప్తంగా చలనచిత్రాలు, ఆటలు మరియు టెలివిజన్ పరిశ్రమలలో ప్రతిభావంతులైన తదుపరి తరం నిపుణులను గుర్తిస్తుంది మరియు వేడుక జరుపుకుంటుంది. ఈ సంవత్సరం బాఫ్టా బ్రేక్త్రూ ప్రోగ్రామ్ ఇండియా, యుఎస్ మరియు యుకె లలో రెండవసారి ఏకకాలంలో అప్లికేషన్లను తెరవడం జరిగింది. బాఫ్టా , దాని మెంటర్షిప్ మరియు టాలెంట్ ప్రోగ్రాం ద్వారా, అనేక మంది సృజనాత్మక వ్యక్తులకు వారి క్రాఫ్ట్ సాధనలో మార్గనిర్దేశం చేసింది, ఇది వారి సంబంధిత రంగాలలోని అడ్డంకులను అధిగమించడానికి, వారి నైపుణ్యాలను పదును పెట్టడానికి మరియు వారి కెరీర్ను వేగవంతం చేసే నెట్వర్కు అంతర్జాతీయంగా సృష్టించడానికి వారికి సహాయపడే ఒక సమగ్ర ప్రోగ్రామ్ను నిర్వహించడం ద్వారా వారికి మార్గనిర్దేశం చేసింది. పరిశ్రమలోని ప్రముఖులు మరియు గ్రూప్ రౌండ్టేబుల్లతో ముఖాముఖి సమావేశాలలో గ్రహీతలు భాగం అవుతారు. వారు తమ వృత్తిపరమైన మరియు సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రొఫెషనల్ కోచింగ్ పొందుతారు. వారు బాఫ్టా సభ్యత్వం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమ సభ్యులతో నెట్వర్క్ చేసే అవకాశాలతో పాటు, ప్రోగ్రామ్ వ్యవధిలో, అంటే 12 నెలల వరకు బాఫ్టా యొక్క అన్ని శిక్షణ, అభివృద్ధి మరియు నెట్వర్కింగ్ ఈవెంట్లకు కూడా యాక్సెస్ పొందుతారు. అదనంగా, పురోగతులు పిఆర్ -ఆధారిత షోకేస్ను కలిగి ఉంటాయి. బాఫ్టా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, లెర్నింగ్, ఇన్క్లూజన్, పాలసీ మెంబర్షిప్ టిమ్ హంటర్ మాట్లాడుతూ బాఫ్టా బ్రేక్త్రూ ఇండియా కోసం దరఖాస్తులు మరోసారి తెరవబడ్డాయని చెప్పడానికి మేము సంతోషిస్తున్నాము. నెట్ఫ్లిక్స్ యొక్క ఉదార మద్దతుకు ధన్యవాదాలు, ఈ కార్యక్రమం భారతదేశ చలనచిత్రం, టెలివిజన్ మరియు ఆటల పరిశ్రమలలో పని చేస్తున్న అత్యుత్తమ సృజనాత్మక ప్రతిభను పెంపొందించడానికి మరియు మా ప్రపంచ సభ్యత్వానికి వారి ప్రతిభను ప్రదర్శించేలా చూస్తుంది – ఈ సంవత్సరం చివర్లో ఇది ఆవిష్కరించబడుతుంది అని అన్నారు . నెట్ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ బాఫ్టా బ్రేక్త్రూ ఇండియా ప్రోగ్రామ్, రాబోయే సృజనాత్మక స్వరాలకు సాధికారత కల్పించడం మరియు వాటిని ప్రపంచ ప్రేక్షకులకు అందించాలనే నెట్ఫ్లిక్స్ దృక్పథంతో సంపూర్ణంగా సరిపోలింది. గత నాలుగు సంవత్సరాలలో వెలికితీసిన ప్రతిభ యొక్క వైవిధ్యత దీనికి నిదర్శనం.

## న్యూ బిజినెస్ ప్రీమియమ్స్‌లో వార్షికంగా 61.23% వృద్ధి

ముంబై : అభివృద్ధి చెందుతున్న భారతీయ బీమా పరిశ్రమపై దృష్టి సారిస్తూ, లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఈ రోజు పరిశ్రమ వ్యాపార గణాంకాలను విడుదల చేసింది. భారతీయ జీవిత బీమా సంస్థలు అండర్రైట్ చేసిన న్యూ బిజినెస్ వ్యాపార ప్రీమియమ్స్ (), వార్షికంగా 61.23% వృద్ధి సాధించగా, ఇది దేశ జనాభా నుండి జీవిత బీమా పాలసీలపై పెరుగుతున్న డిమాండ్ను ప్రస్ఫుటం చేస్తుంది. భారతీయ జీవిత బీమా సంస్థల న్యూ బిజినెస్ ప్రీమియమ్స్, ఏప్రిల్ 2024లో ఛ20,258.86 కోట్లుగా ఉంది, ఇది ఏప్రిల్ 2023కి ఛ12,565.31 కోట్లుగా ఉండడం గమనించాలి.

లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ విడుదల చేసిన డేటా ప్రకారం, జీవిత బీమా పరిశ్రమ, ఏప్రిల్ 20 24లో ఛ20,258.86 కోట్ల న్యూ బిజినెస్ ప్రీమి యమ్స్ వసూళ్లతో, 61% కంటే ఎక్కువ వృద్ధిని కనబరిచింది. ఈ వృద్ధికి ప్రధానంగా గ్రూప్ సింగిల్ ప్రీమియం కారణం కాగా, ఇది 126% పెరిగింది. వ్యక్తిగత సింగిల్ ప్లాన్స్ విక్రయించే పాలసీల సంఖ్యలో పరిశ్రమ 19% సానుకూల వృద్ధిని చూపగా, క్తిగత నాన్-సింగిల్ ప్లాన్స్ మరో 10% వృద్ధిని సాధించింది. ఆర్థిక సంవత్సరం మొదటి నెలలోనే 49,205 మంది జీవిత బీమా ఏజెంట్లు కొత్తగా జత కావడం గమనిస్తే, ఇది కెరీర్ ఎంపికగా బీమా రంగానికి పెరుగుతున్న ప్రజాదరణను సూచిస్తుంది.

## ఏలూరు పార్లమెంటు పరిధిలో

# హోరా.. హోరీ...


● 7 అసెంబ్లీ స్థానాల్లో చింతలపూడి ఎస్సి, పోలవరం ఎస్టి రిజర్వుడ్‌లో పోటాపోటీ ● పోలవరం, ఉంగుటూరులలో జనసేన, కైకలూరులో బిజెపి పోటీ ● ఏలూరు ఎంపీ సీటుతో సహా 4 అసెంబ్లీ స్థానాల్లో రంగంలో టిడిపి




ఏలూరు, సూర్య బ్యూరో : ఈనెల 13న జరగనున్న సాధారణ ఎన్నికల్లో, ఏలూరు జిల్లాలో పోరు రసవత్తరంగా మారింది. ఎన్డీఏ కూటమి పార్టీ లైన తెలుగుదేశం, జనసేన, బిజెపి సంయుక్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాయి. ఉమ్మడి ఎజెండాతో, ఉమ్మడి జెండాలతో, ఉమ్మడి పర్యటనలతో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించాయి. ఏలూరు జిల్లాలో 8,38,063 మంది మహిళా ఓటర్లు,7,99, 241మంది పురుష ఓటర్లు, మొత్తం 16,37,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ కూడా మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. కాగా అధికార వైఎస్ఆర్సిపి రాష్ట్రవ్యాప్తంగా ఒంటరిగా బరిలోకి దిగిన విషయం విధితమే. అందులో భాగంగా ఏలూరు ఎంపీ, ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఒంటరి పోరు చేసింది. వైసీపీ తరఫున ఏలూరు, భీమవరం, కైకలూరు, నర్సాపురం సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్కరే బహిరంగ సభల్లో ప్రసంగించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమి తరువున చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏలూరు జిల్లాలో బహిరంగ సభలో పాల్గొన్నారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో చింతలపూడి ఎస్సి రిజర్వుడు స్థానం, పోలవరం ఎస్టీ రిజర్వుడు స్థానం ఉన్నాయి. పోలవరంలో జనసేన నుండి ఉమ్మడి అభ్యర్థి గా చిర్రి బాలరాజు పోటీ చేస్తున్నారు. ఇక్కడ మొదట నుండి తెలుగుదేశం పార్టీకే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొరగం శ్రీనివాస్ కు సీటు ఇవ్వాలని ఆందోళనలు కూడా నిర్వహించారు. చివరకు తెలుగుదేశం, జనసేన మధ్య సయోధ్య కుదిరి జనసేన అభ్యర్థి రంగంలో నిలిచారు. ఇక వైయస్సార్సీపి అభ్యర్థి ని కూడా అనూహ్యంగా మార్చారు. ఇక్కడ తెల్లం బాలరాజు ఎమ్మెల్యేగా ఉండగా ఆయనను తప్పించి ఆయన భార్య, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తెల్లం రాజ్యలక్ష్మిని వైసిపి అధిష్టానం పోటీకి నిలిపింది. ఆమె ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నికల బరిలో నిలిచారు. అదేవిధంగా చింతలపూడి ఎస్సి రిజర్వుడు స్థానంలో టిడిపి అభ్యర్థిగా ఎన్నారై, స్వచ్ఛంద సేవకులు సొంగ రోషన్ కుమార్ పోటీ చేస్తుండగా, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు వియ్యంకుడు, రవాణా శాఖ అధికారి కంభం విజయ రాజు పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్ అభ్యర్థిగా సెట్టింగ్ వైసిపి ఎమ్మెల్యే విఆర్ ఎలిజ రంగం లో ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన ఎలిజాకు మరోసారి వైసిపి సీటు ఇవ్వకపోవడంతో ఆయన కాంగ్రెస్ లో చేరి పోటీ చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా పిసిసి అధ్యక్షులు వైయస్సార్ షర్మిల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ స్థానం ఆసక్తి కరంగా మారింది. త్రిముఖ పోటీ వల్ల ఎవరికి లాభం ఎవరికి నష్టం అనే అంశం పై చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఆయన వల్ల తెలుగుదేశం అభ్యర్థి సునాయాసంగా గెలుస్తారనే ప్రచారం సాగుతోంది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులుకు ఎన్నికల పొత్తులో భాగంగా సీటు దక్కలేదు. ఇక్కడ జనసేన అభ్యర్థిగా పత్సమట్ల ధర్మరాజు పోటీ చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా కన్య వీరాంజనేయులు ప్రచారంలో ఉన్నారు. నూజివీడు అసెంబ్లీ స్థానంలో పెనమలూరు సిట్టింగ్ వైసిపి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి కి మళ్లీ సీటు ఇవ్వకపోవడంతో ఆయన తెలుగుదేశం లో చేరి పోటీ చేస్తున్నారు. అక్కడ ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఓసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఏలూరులో మరోసారి మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) పోటీ చేస్తున్నారు. ఆయనపై టిడిపి అభ్యర్థి, దివంగత మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి సోదరుడు బడేటి వెంకట్రామయ్య (చంటి) పోటీ చేస్తున్నారు. కైకలూరు స్థానం నుండి మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ బిజెపి అభ్యర్థిగా మరోసారి పోటీలో నిలిచారు. సిట్టింగ్ వైసిపి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పోటీలో ఉన్నారు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆసక్తికర పోరు సాగుతోంది. ఇక్కడ సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి మరోసారి పోటీకి దిగారు. మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మూడోసారి పోటీలోఉన్నారు. ఆయన సీటు విషయం చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగింది. చివరకు పార్టీ అధినేత చంద్రబాబు శ్రీకాకుళం పర్యటనలో బీఫామ్ అందించారు. ఎంపీ అభ్యర్థులుగా మంత్రి కారుమూరి నాగేశ్వరావు కుమారుడు కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ వైసీపీ తరవున పోటీ చేస్తుండగా, టిడిపి తరవున మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు, మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు పుట్టా మహేష్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఆయన స్థానికేతరుడనే ప్రచారం ఆ పార్టీలోనే తొలుత సాగినా, అచిరకాలంలోనే ఏలూరు జిల్లా వ్యాప్తంగా పర్యటించి అటు టిడిపి, ఇటు జనసేన, బీజేపీ నేతలతో మమేకమయ్యారు. ప్రచారంలో దూసుకుపోయారు. ఈ విధంగా జిల్లాలో వైయస్సార్సీపి, ఎన్డీఏ కోట అభ్యర్థులు టిడిపి,

# ముగిసిన ప్రచార పర్వం

● జిల్లాలో ప్రచార హోరు కొనసాగించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, నారా చంద్రబాబు నాయుడు, జగన్‌మోహన్ రెడ్డి
● జిల్లాలోని రెండు ఎంపీ 14 ఎమ్మెల్యే స్థానాలకు రేపు పోలింగ్



అనంతవురం బ్యూరో, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతవురం జిల్లాలో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచార హోరు ముగిసింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో పాటు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉమ్మడి అనంతవురం జిల్లాలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి ఉమ్మడి అనంతవురం జిల్లాలోని ధర్మవరంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎన్డీఏ కూటమికి తమ సంపూర్ణ మద్దతు తెలపాలని పిలువునిచ్చారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికే ప్రజల మద్దతు ఉంటుందని రానున్న కాలంలో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారాన్ని నిలువుకుంటుందని పిలువునిచ్చారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు అనంతవురంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తాము అధికారంలోకి వస్తే అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహిళలకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు పెద్ద ఎత్తున ప్రత్యేక పథకాలను రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి అనంతవురం జిల్లాలోని హిందూవురం కళ్యాణదుర్గం ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాల కొనసాగింపు ఉంటుందని తెలియజేశారు. గతంలో అందించిన హామీలను పూర్తిగా విస్మరించిన బూటకవు పార్టీలను నమ్మవద్దంటూ ప్రజలకు హితవు పలికారు.

ఉమ్మడి అనంతవురం జిల్లాలో అటు అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు గెలువు పై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతవురం జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు అనంతవురం హిందూవురం తో పాటు 14 అసెంబ్లీ స్థానాలకు సోమవారం ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటిలో అనంతవురం అర్బన్ గుంతకల్లు సింగనమల కళ్యాణదుర్గం ఉరవకొండ రాయదుర్గం మడకశిర ధర్మవరం వుట్టపర్తి తాడిపత్రి



కదిరి హిందూవురం రాప్తాడు, పెనుగొండ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగిసిన తరువాత ఆయా పార్టీల అభ్యర్థులు విజయం తమదేనంటూ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలాబలాలతో ఎవరికివారు విజయంపై తమ ఆశలు నిలువుకున్నారు. ప్రధాన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆయా వర్గాలకు అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలే తమకు అండదండలు అని వారు చెబుతున్నారు. ఉమ్మడి అనంతవురం జిల్లాలో ఆయా కులాలకు సంబంధించిన అభ్యర్థుల బలాబలాలతో ప్రత్యేకంగా రాజకీయ పార్టీలు వారికి సీట్లు కేటాయించడంతో ఎన్నికలలో ఆయా అభ్యర్థులు పెద్ద ఎత్తున విజయం సాధిస్తారని వారు తమ ధీమాను వ్యక్తం చేస్తున్నారు. అనంతవురం జిల్లాలో ప్రధాన కులాలకు చెందిన అభ్యర్థులు బరిలో నిలవడంతో వారిని గెలిపించుకునేందుకు అభ్యర్థుల తరవున వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్నికలలో తమ అభ్యర్థులు గెలువుకు ఆయా పార్టీలకు సంబంధించిన ప్రధాన వర్గం కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొని వారికి మద్దతుగా నిలిచారు. వచ్చే నెల నాలుగవ తేదీన కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల బలాబలాలు తేలనున్నాయి.



## ఈటలకు బీసీలు,ఎంబిసీలు,వికలాంగుల మద్దతు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సబ్బండ వర్గాల పెన్నిధి మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటల రాజేందర్ అన్న అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీసీ సమాజ్ అధ్యక్షులు సంఘం సూర్యారావు వికలాంగుల సంఘం అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు ఎంబీసీ సంఘం అధ్యక్షులు పల్లె సత్యం వంశరాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పట్ల ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన ఈటలన్న బీసీలకు ఆత్మగౌరవ భవనాల రూపకల్పనలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సన్న బియ్యం ద్వారా పౌష్టిక ఆహారాన్ని అంటించడానికి ఎంతో కృషి చేశారు.

పేదవాడు ఆపదలో ఉంటే నేనున్నాను అంటూ ప్రతి హృదయాన్ని తట్టిన ఈటలకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో రేపు 13వ తేదీన జర గబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీ ద్వారా పార్లమెంటుకు పంపాలని తీర్మానించడం జరిగింది బీసీ సమాజ్ అధ్యక్షులు సంఘం సూర్యారావు తెలిపారు. తెలంగాణలో ఎంబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసి సంస్థను నెలకొల్పడానికి ఎనలేని కృషి సల్పిన ఈటల అన్నకు ఎంబిసీల మద్దతు ఎప్పటికీ ఉంటుందని పల్లె సత్యం వంశరాజ్ అన్నారు. వికలాంగుల పెన్షన్ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించి ఎంతోమంది వికలాంగులకు తాను అండగా నిలిచి వారి జీవితాలలో వెలుగును నింపిన వ్యక్తి ఈటల రాజేంద్రనని వికలాంగులు అంటే తన గుండెల్లో ఉంచుకొని నిరుపేదలైన ఎంతో మంది దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి అన్ని రంగాల్లో అండ గాలని నిలిచిన వ్యక్తి అన్న ఈటల రాజేందర్ అన్నకి మల్కాజిగిరిలో ఉండే దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఓటేసి అధిక మెజార్టీలో గెలిపించాలని వికలాంగుల అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు కోరారు.

# కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి బీజేపీకే ఉంది

- కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే
- చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించండి
- వికారాబాద్ ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- మరోసారి అవకాశం ఇవ్వండి
- మరింత అభివృద్ధి చేస్తాం
- బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే11):కాంగ్రెస్,ఎంఐఎంలను తరిమే శక్తి బీజేపీకే ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎపి కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన వికారాబాద్ జన సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు విచ్చేసిన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.....అయోధ్య రామమందిరం విషయంలో 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ నాన్చుతూ ఏమీ చేయలేక పోయిందని విమర్శించారు. కానీ ప్రధాని మోడీ మాత్రం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ మందిరం నిర్మించారని హర్షం వ్యక్తంచేశారు. కనీసం ప్రాణ ప్రతిష్ట సమయంలోనూ కాంగ్రెస్ నేతలు పాల్గొనలేదని ఆయన గుర్తుచేశారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టంచేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం నుంచి తరిమే శక్తి బీఆర్ఎస్ కు లేదని, కేవలం బీజేపీ కే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డా గా మారిందని ఫైర్ అయ్యారు.సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని ఆయన మండి పడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదులను ఏరిపారేశామని స్పష్టంచేశారు.పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే ను పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు.తెలంగాణ ప్రజలకు కశ్మీర్ తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ద పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్ర వాదులను కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో తేల్చుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఎలాంటి మచ్చ లేని నాయకుడు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

**మరోసారి అవకాశం ఇవ్వండి...మరింత అభివృద్ధి చేస్తా**
**:బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

చేవెళ్ల పార్లమెంట్ ప్రాంత ప్రజలు తనకు మరోసారి అవకాశం కల్పిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ అటు చైనా, పాకిస్తాన్ ఉగ్రవాదుల నుండి దేశాన్ని కాపాడుతున్నాడని.. ఇటు పేదలకు ఉచిత బియ్యం ఇచ్చి పేదలను కాపాడుతున్నాడని అన్నారు. ప్రధాని ఆస్తులు, అంతస్తులు కోసం కాకుండా దేశ ప్రజల అభ్యున్నతికి ఎంతో శ్రమిస్తున్నాడని గుర్తు చేశారు.

ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో లక్షల కోట్ల రూపాయలు కుంభకోణం చేశారని ఆరోపించారు.ఈ ప్రభుత్వం అలా చేస్తే కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా దివాలా తీసిందని ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయంటే అది కేవలం సెంట్రల్ ఫండ్ పున్యమే అని అన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు, గ్రామ పంచాయతీలకు నెల నెల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు.కావున ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీ బీజేపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుల్బర్గా ఎంపి డాక్టర్ మహేష్ జాదవ్, ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, మాజీ మంత్రి,బీజేపీ రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.మాధవరెడ్డి, మాజీ ఎంఎల్ఎ కేఎస్ రత్నం, నాయకులు బి. జనార్దన్ రెడ్డి, కరణం ప్రహ్లాద్ రావు, నవీన్ కుమార్,టి.సదానంద్ రెడ్డి, యు. రమేష్ కుమార్,వడ్ల నందు, తదితరులు పాల్గొన్నారు.

# పాక్ బాంబులను కొనేవారేవ్వరు

## అయ్యర్ వ్యాఖ్యలపై మోడీ సెటైర్

- ఓటు బ్యాంకును కోల్పోతామన్న భయం కాంగ్రెస్‌ది
- అందుకే ముంబయి పేలుళ్లపై చర్యలు శూన్యం
- పేరు చెప్పి సొంత దేశాన్ని భయపెట్టాలని చూస్తున్న నేతలు



భువనేశ్వర్: లోక్సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ ) చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, దాన్ని మనం గౌరవించాలని ఆయన అన్నారు. దీన్ని భాజపా నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందిస్తూ కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. ఆ పార్టీ సొంత ప్రజలనే భయపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు. ఒడిశాలోని కందమల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. పాకిస్థాన్ వద్ద అణుబాంబు ఉందని ఆ పార్టీ (కాంగ్రెస్ను ఉద్దేశిస్తూ) నేతలు అంటున్నారు. మరి ఆ దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో తెలుసా? దాన్నుంచి ఎలా బయటపడాలో కూడా వారికి తెలియదు. వారి బాంబులను ఎవరైనా కొంటారేమోనని ఎదురుచూస్తున్నారు. కానీ వాటి నాణ్యత ప్రపంచమంతా తెలుసు కాబట్టి ఎవరూ కొనడానికి ఇష్టపడట్లేదు అని దాయాదిని మోదీ ఎద్దేవా చేశారు. అలాంటి దేశం పేరు చెప్పి సొంత ప్రజలనే భయపెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. అనంతరం కాంగ్రెస్పై ధ్వజమెత్తారు. తరచూ ఉగ్రదాడులు జరిగిన రోజులను ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రతిఘటించకుండా ఉగ్రవాదానికి పాల్పడిన వ్యక్తులతో కలిసి చర్చలు జరిపారు. ఓటు బ్యాంకును కోల్పోతామన్న భయంతోనే 26/11 దాడుల తర్వాత ఉగ్రవాదంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారి బలహీన ఆలోచనల వల్ల జమ్మూకశ్మీర్ కొన్ని దశాబ్దాల పాటు ఇబ్బందులకు గురైంది అని ప్రధాని మండిపడ్డారు. సరిగ్గా 26 ఏళ్ల క్రితం ఇదే రోజు మాజీ ప్రధాని వాజ్పేయీ హయాంలో పోఖ్రాన్ పరీక్షను దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నాటి ప్రయోగంతో భారత సామర్థ్యం ప్రపంచానికి అర్థమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్కు 50 సీట్లు కూడా గెల్చుకోలేదని మోదీ అన్నారు. విజయం కాదు కదా.. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదని విమర్శించారు.

# రఫాలో భీకర పోరు

- రఫా శివార్లలో హమాస్, ఇజ్రాయెల్ రక్షణ దళాల పరస్పర దాడులు
- పరిమిత స్థాయిలోనే దాడులు చేస్తున్నామన్న టెల్ అవీవ్
- కానీ భారీస్థాయిలోనే యుద్ధ విమానాలు, డ్రోన్లతో విరుచుకుపడుతున్న ఐడీఎఫ్ దళాలు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పారిపోతున్న పాలస్తీనీయన్లు



జెరూసలెం: రఫా శివార్లలో హమాస్, ఇజ్రాయెల్ రక్షణ దళాల (ఐడీఎఫ్) మధ్య భీకరపోరు ప్రారంభమైంది. పరిమిత స్థాయిలోనే దాడులు చేస్తున్నామని టెల్ అవీవ్ చెబుతున్నా, భారీస్థాయిలోనే యుద్ధ విమానాలు, డ్రోన్లతో ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడుతున్నాయి. తూర్పు రఫా, పశ్చిమ రఫాను విడదీసే రహదారిపై ఇజ్రాయెల్ తన యుద్ధ ట్యాంకులను మోహరించింది. హమాస్ కూడా ఐడీఎఫ్ దళాలపై భారీస్థాయిలో రాకెట్లను ప్రయోగిస్తోంది. దీంతో రఫాలో తలదాచుకుంటున్న 14 లక్షలకు పైగా పాలస్తీనియన్ పౌరులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే లక్షా పదివేల మంది రఫాను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు పారిపోయారు. అయితే ప్రస్తుతం గాజాలో ఏ ప్రాంతమూ సురక్షితం కాదని ఐక్యరాజ్యసమితి సంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి. కీలక రఫా క్రాసింగ్ను ఇజ్రాయెల్ ఆక్రమించడంతో ఈజిప్టు నుంచి రావాల్సిన మానవతా సాయం ఆగిపోయింది. తూర్పు రఫాలోనే హమాస్కు సంబంధించి నాలుగు బెటాలియన్లతో పాటు.. ఆ సంస్థ కీలక నేతలూ ఉన్నారని టెల్ అవీవ్ బలంగా నమ్ముతోంది. మరోవైపు తూర్పు గాజాలోనూ ఇజ్రాయెల్, హమాస్ మధ్య హోరాహోరీ పోరు కొనసాగుతోంది. తాజా పరిస్థితులపై రెడ్క్రస్ ఆందోళన వ్యక్తం చేసింది.

**మరో 40 అరెస్టులు :** బోస్టన్: పాలస్తీనీయన్లకు మద్దతుగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో నిరసనలు కొనసాగుతున్నాయి. శుక్రవారం యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోకి పోలీసులు ప్రవేశించి 40 మంది ఆందోళనకారులను అరెస్టు చేశారు. యూనివర్సిటీ ఆఫ్ ఆరిజోనాలో పోలీసులు గురువారం బాష్పవాయువు ప్రయోగించారు.

# పార్లమెంటు ఎన్నికల వేళ
# అధినేతల పోటా పోటీ ప్రచారాలు



## గెలుపుకోసం జోరుగా ప్రచారం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి : పెద్దపల్లి పార్ల మెంట్ లో తమ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయా పార్టీ నేతలు తమ పార్టీకి చెందిన అధినేతలతో హోరా హోరీగా బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించారు. పెద్దపల్లిలో ఏర్పాటుచేసిన బిజెపి భారీ బహిరంగ సభ లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జయప్రకాష్ నడ్డ పాల్గొనీ బీజేపీ శ్రేణులలో ఉత్సాహం నింపారు. గతంతో పోలిస్తే ఈసారి బిజెపి దూకుడు పెంచింది. ఎలాగైనా పెద్దపెల్లిని తమ ఖాతాలో వేసుకోవాలని పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ముమ్మరంగా ప్రచారాలు, సభలు, సమావేశాలు నిర్వహించారు. పార్లమెంటు పరిధిలో గతంతో పోలిస్తే బిజెపికి వీస్తున్న అనుకూల పవనాలు, కేంద్రంలో మోడీ మేనియా పార్టీకి కలిసొచ్చే అవకా శాలుగా కనిపిస్తున్నాయి. మరో జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పాగా వేసి ఉంది.

వంద రోజులలో ఇచ్చిన హామీలను అమలు చేశా మంటూ జోరుగా ప్రచారం నిర్వహించారు. దేశంలో అధి కారంలోకి రాగానే మరిన్ని హామీలు అమలు చేస్తామం టూ వాగ్దానాలు చేశారు ఆ పార్టీ నేతలు. పార్లమెంట్ ఇన్చార్జిగా ఉన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కాకా వారసుడు గడ్డం వంశీకృష్ణకు పార్లమెంట్ టికెట్ కేటాయించడం తో తొలిత వ్యతిరేకించినప్పటికీ అధినేతల ఆదేశాలకు మేరకు వంశీని గెలిపించే బాధ్యత తన భుజాలపై వేసుకొని పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఉద్యమ పార్టీ అయిన




బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికలలో ఘోర పరాజయం పొంది నప్పటికీ పార్లమెంట్ ఎన్నికలలో తమ సత్తా చాటాలని జో రు ప్రచారాలతో హడావిడి చేసింది. బిఆర్ఎస్ పార్ల మెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ఆ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల



చంద్రశేఖర రావు గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో పాల్గొని గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృఎద్ధి గురించి వివరించారు.

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను తమ వైపుకు తిప్పుకునేలా చేసిన ప్రసంగం అందరినీ ఆకర్షించింది. ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతాను ఏర్పాటు చేసింది. పారా మిలిటరీ కేంద్ర బలగాలు స్థానిక పోలీసులతో పోలింగ్ కేంద్రాల వద్ద పహారా కాస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పోలింగ్ గంట ముందే ముగియనుంది.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థులందరిని గెలిపించాలని పిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ ల అమల్లో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ధర గా ఇవ్వడం, రాజు ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షల పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మహిళల పేరు మీద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం లాంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మెదక్, మల్కాజ్గిరి నాగర్ కర్నూల్ జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి సానుకూల వాతావరణము ఉందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని తెలంగాణ ప్రజలకు మోసం చేసిన కెసిఆర్ కు బుద్ధి చెప్పాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జహీరాబాద్ పార్లమెంటు స్థానాలను గెలిపించుకునేందుకు కార్యకర్తలు సుశక్తులై పోరాటం చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీనీ తరిమికొట్టాలని ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలువు కోసం మెదక్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్, మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ డ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మల్లు రవి నన్ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో పర్యటించి అభ్యర్థుల గెలువు కోసం ప్రచారం చేసినట్లు తెలిపారు.

## ముగిసిన ప్రచార పర్వం గెలుపుపై ఎవరి ధీమా వారిదే

సూర్య ప్రతినిధి ఖమ్మం : గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన ప్రచార పర్వం శనివారంతో ముగిసింది. ఖమ్మం పార్లమెంట్ బరిలో నిలిచిన అభ్యర్థులు ఏడు నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లో పట్టణాలు నగరాల్లోగల ,ప్రతి ఇంటిని తడుతూ ఓట్లను అభ్యర్థించారు. అందరికంటే ముందుగా టికెట్ కైవసం చేసుకున్న బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రతి గల్లీని రెండు ,మూడుసార్లు టచ్ చేస్తూ, తాను గెలిస్తే ఏం చేస్తానో వివరిస్తూ స్ట్రీట్ కార్నర్ మీటింగులు, రోడ్ షోలు, పాదయాత్రలు ,బైక్ ర్యాలీలతో ఓటర్లను ఆకర్షించారు .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి లేటుగా వచ్చినా లేటెస్ట్ గా వస్తానంటూ విస్తృఎతంగా ప్రచారంలో పాల్గొని ఓటర్లకు తన బలం, బలగాన్ని చూపిస్తూ ప్రచార పర్వాన్ని రక్తి కట్టించారు. రామ సహాయం రఘురాం రెడ్డి గెలువును కాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలే కాకుండా స్టార్ క్యాంపెనర్ గా సినీ నటుడు విక్టరీ వెంకటేష్ సైతం ఖమ్మం రోడ్ షోలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో దారుణ పరాభవానికి గురైన బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ దక్కించుకున్న ప్రస్తుత ఎంపీ, భారత రాష్ట్రసమితి లోక్ సభ పక్షనేత నామా నాగేశ్వరరావు తనదైన శైలిలో ప్రచార పరవాన్ని కొనసాగించినా ఓటర్లు ఆయన వైపు మొగ్గు చూపలేదనీ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అందరికంటే ముందు టికెట్ ప్రకటించి బిజెపి ఖమ్మం జిల్లాలో తన ఉనికిని మరింత విస్తృఎత పరిచిందని, ముందుగా టికెట్ ప్రకటించడంతో గెలువు అవకాశాలు కూడా బిజెపికి మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఓటుకు నోటు కూడా అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపుతుందని ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకైతే కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ప్రజలను ఎటువంటి ప్రలోభాలకు గురిచేయలేదని,అధికార పార్టీ అయినా కాంగ్రెస్ కు గెలువు నల్లేరుపై నడకేనని,మెజార్టీ ప్రచారం సాగినట్లుగా రాజకీయ పండితులు తెలువుతున్నారు.

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర

- బాడీగార్డ్ చీఫ్‌పై వేటు
- కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడి

కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు, రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి(బాడీగార్డ్ చీఫ్) పై అధ్యక్షుడు వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు. ఇదిలా ఉంటే.. కొద్దిరోజుల క్రితం వెలుగులోకి వచ్చిన ఈ కుట్రకు సంబంధించి స్టేట్ గార్డ్ విభాగానికి చెందిన ఇద్దరు కర్నల్ను అదువులోకి తీసుకున్నారు.

రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పన్నిన హత్యా ప్రణాళిక అమలులో వారిది అనుమానాస్పద పాత్ర ఉన్నట్లు ఉక్రెయిన్ తెలిపింది. గతంలో కూడా జెలెన్స్కీ అంతానికి రష్యా పలుమార్లు కుట్ర పన్నినట్లు పేర్కొంది. మరోపక్క.. పుతిన్ ప్రభుత్వం తన వాంటెడ్ లిస్టో జెలెన్స్కీ పేరును చేర్చింది. అయితే నేరాభియోగాలు ఏంటన్నది మాత్రం వెల్లడించలేదు. ఆయన పేరు కొన్ని నెలలుగా జాబితాలో ఉన్నప్పటికీ.. ఆ సంగతి ఇప్పుడే వెలుగులోకి వచ్చిందని ఇటీవల రష్యా మీడియాలో వార్తలొచ్చాయి.

# అందరి చూపు పాలమూరు వైపు

- ముగిసిన ఎన్నికల ప్రచార ఘట్టం
- పరస్పర దూషణలతో ముగిసిన అభ్యర్థుల ప్రచారం
- ఇక పోలింగ్ వైపే దృష్టి



మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ : లోక్‌సభ ఎన్నికల ప్రచార ఘట్టం శనివారం ఎట్టకేలకు ముగిసింది. ఎన్నికల కమీషన్ అదేశాల మేరకు అన్ని రాజకీయ పక్షాలు నిన్నటి సాయంత్రానికి ముగించారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండడంతో ఇప్పుడు అందరి దృష్టి సియం రేవంత్‌రెడ్డి సొంతజిల్లాపై పడింది. ఇక్కడ మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌యస్ మూడు పార్టీలు కూడా ప్రతిష్ఠాత్మాకంగా తీసుకోవడం వల్ల పాలమూరుపై ఫోకస్ పెట్టారు. ఆయా పార్టీ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం కోసం హేమా హేమీలు రంగంలోకి దిగడంతో రాజకీయ వాడీ, వేడీ మరింత పెరిగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆయా పార్టీల ఎన్నికల మ్యానిఫేస్టో కంటే అభ్యర్థులు వ్యక్తిగత దూషనలు, ఆరోపణలు, ప్రత్యా రోపణలకే ప్రాధాన్యత ఇచ్చిరు. సాగునీటి ప్రాజెక్టుల అంశాన్ని తెరపైకి తెచ్చి ఓట్లు అడిగారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ఫథకంను అన్ని పార్టీలు ఎన్నికల ప్రచార అస్త్రంగా మార్చుకున్నాయి. జాతీయ హెూదా విషయంలో ఎవరికి వారు ప్రజలకు నచ్చచెప్పి ఓట్లు అడుగుతున్నారు. బిజెపి అభ్యర్థి డికె అరుణ, నాగర్‌కర్నూల్ అభ్యర్థి భరత్ కుమార్ తరపున ఇప్పటికే అనేక మంది ప్రముఖులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ మొదలుకొని అమిత్ షా, కిషన్ రెడ్డి, ఉత్తరఖాండ్, గుజరాత్ ముఖ్యమంత్రులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిజెపి నిర్వహించిన రోడ్ షోలో తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై పాల్గొన్నారు. కాంగ్రెస్ తరపున చల్లా వంశీచంద్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ అభ్యర్థి డా॥ మల్లురవి తరపున కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధి, మల్లికార్జున్ ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, జాతీయ నాయకులు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్‌యస్ సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా మాజీ ముఖ్యమంత్రి బిఆర్‌యస్ అధినేత కెసిఆర్ మహబూబ్‌నగర్ రోడ్‌షోలో పాల్గొని కాంగ్రెస్, బిజెపి పార్టీల తీరును కడిగి పడేశారు. కొత్తగా కొడంగల్, నారాయణపేట, మక్తల్ ఎత్తిపోతల పథకంపై ముఖ్యమంత్రి స్వయంగా క్లారిటీ ఇచ్చారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉన్న కారణంగా కోడ్ ముగిసిన తర్వాత ఒక్కక్కటిగా పథకాలు అమలు చేస్తాము అని ప్రజలకు వాగ్దానాలు చేసి ఓట్లు అడుగుతున్నారు. బిజెపి నాయకులు కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలు పెట్టి ప్రధాని నరేంద్రమోడీ చరిష్మాను నమ్ముకొని ఎన్నికల్లో ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా రామజన్మ ఆయోధ్య రామాలయం హిందుత్వం ఎజెండాగా ప్రజల్లోకి చొచ్చుకొని పోతుంది.

బిఆర్‌యస్ గడిచిన పదేండ్ల కాలంలో అప్పటి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబందు, దళిత బంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మీ, సిఎం రిలీఫ్‌ఫండ్, డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు తదితర కార్యక్రమాలపై ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేసి ప్రజలను ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. గ్రామాల నుండి మొదులుకొని పట్టణాల వరకు గళ్ళి గళ్ళిలో, విధి విధిల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రానికి ముగియడంతో ఇక పోలింగ్‌వైపే రాజకీయ నాయకులు దృష్టి సారించారు.


## ముస్లింల సంక్షేమ సారధి చంద్రబాబు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం ఆవిర్భావం నుంచి నేటి వరకు సెక్యురిజాన్ని కాపాడిన ఏకైక పార్టీ. ముస్లింలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఆదుకున్నారు. టిడిపి ఏనాడూ మతపరమైన అంశాల్లో జోక్యం చేసుకున్న ధాఖలాలు లేవు. అందుకే మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ బీజేపీతో పొత్తుపెట్టుకోక ముందే తెలుగుదేశం పార్టీకి మద్ధతునిచ్చింది.
2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దాదావు 17 ప్రాంతీయ, జాతీయ ముస్లిం సంఘాలు ఏకపక్షంగా టిడిపి మద్ధతు తెలియజేశాయి. జగన్ రెడ్డి ముస్లింలకు చేస్తున్న అరాచకాలు చూసి తట్టుకోలేక, టిడిపి మేనిఫెస్టోలో ముస్లింలకు జరుగబోతున్న అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలను పరిశీలించిన పిమ్మట ఆల్ ఇండియా తన్జీయ్ ఏ ముఫ్తియాన్ టిడిపికి మద్ధతును ప్రకటించింది. దియోబంద్ ప్రాంతం నుండి హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసానికి నేరుగా వచ్చి సంపూర్ణ మద్ధతు తెలిపారు. అదే విధంగా దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన జమాతుల్ ఉలేమా ఏ హింద్ సంస్థ జాతీయ అధ్యక్షులు సైతం ముస్లిం సమాజానికి చంద్రబాబు చేసిన ఉపకారానికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులు ఏకపక్షంగా టిడిపికి ఓటు వేయాలని పిలువునిచ్చారు. అంతేకాకుండా దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రఖ్యాతలు గడించిన సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సంస్థ 2014లో ఏ విధంగానైతే టిడిపికి అండగా నిలిచారో అదే విధంగా 2024 ఎన్నికల్లోను మద్ధతు తెలియజేశారు. హైదరాబాద్ అభివృాఎద్ధి చెందటానికి కారణం ఒకరు నవాబ్ పీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అయితే రెండోది నవాబ్ నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. వైజాగ్ లో మే10న ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదావు 200 మంది ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అందులో ఆల్ ఇండియా ఉలేమా కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు ముఫ్తీ మహ్మద్ ఫారుఖ్ ఖాసిమి సైతం పాల్గొని చంద్రబాబుకు అండగా నిలుస్తామన్నారు.

# మహా నగరం ఖాళీ

● ఏపీ ఓట్ల పండుగకు భారీగా తరలి వెళ్తున్న ఓటర్లు ● ఎటు చూసినా కిక్కిరిసిన వాహనాలు
● విదేశాల నుంచి తరలి వస్తున్న ఓటర్లు ● ఈ పరిణామం ఏ దిశకు పయనిస్తుందన్న అనుమానాలు
● తెలంగాణ పార్లమెంటు ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం



హైదరాబాద్ ... ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్ )లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో హైదరాబాద్‌కు ఖాళీ అవుతోంది. అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్ వంటి దేశాల నుంచి ఎక్కువమంది ఏపీకి వస్తున్నారు. వరుసగా మూడు రోజులు సెలవులు రావడం కూడా ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లడానికి కారణంగా తెలుస్తోంది రెండో శనివారం, ఆదివారంతో పాటు సోమవారం ఎన్నికల కారణంగా ఎన్నికల సంఘం ఆదేశాలతో ఆయా ప్రభుత్వాలు సెలవుగా ప్రకటించాయి. దీంతో విశ్వ వ్యాప్తంగా ఎక్కడో ఉన్న ఏపీ ఓటర్లు స్వస్థలాలకు చేరుకుంటున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి ఒక్కొక్కరిగా బయల్దేరారు. శనివారం భారీగా వెళ్తోన్నారు. దీంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతోన్నాయి దీంతో హైదరాబాద్ – విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్ కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. . కొర్లపాడు టోల్ గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ లేటవుతుండడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఇటు విజయవాడ రూట్ లోని పంతంగి టోల్ ప్లాజా వద్ద కూడా ట్రాఫిక్ కొనసాగుతోంది. బస్సులు దొరక్క పోవడంతో చాలా మంది సొంత వాహనాల్లో వెళ్తోన్నారు.

**ప్రత్యేక బస్సులు**

2019 ఎన్నికల్లో కూడా భారీ సంఖ్యలో ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు వచ్చేవాళ్లు కాదు. ఈసారి మాత్రం ఆర్టీసీ, భారతీయ రైల్వే ప్రత్యేక బస్సులు, రైళ్లు ఏర్పాటుచేశాయి. హైదరాబాద్ నుంచి ఓటు వేసేందుకు వెళ్లే వారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కేటాయించింది. అటు, దక్షిణ మధ్య రైల్వే సైతం ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రమే పలువురు ప్రత్యేక బస్సులు, రైళ్లలో తమ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. కాగా, పది రోజుల ముందే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్ఆర్టీసీ 2 వేల ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. అయితే, ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ!**

ఈ క్రమంలో ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు ఎన్నికల టైంను క్యాష్ చేసుకుంటున్నారు. సాధారణ రోజుల్లో ఏపీలోని ప్రధాన నగరాలకు రూ.500 నుంచి రూ.1000 వరకూ టికెట్ ఛార్జీలుండగా.. ప్రస్తుతం రూ.5 వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ బస్సుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడ వరకూ టికెట్ రేట్లు రూ.2,500 వరకూ చూపిస్తున్నాయని పేర్కొంటున్నారు. అలాగే, హైదరాబాద్ నుంచి విశాఖ, రాజమండ్ర, కడప, తిరుపతి వంటి ప్రధాన నగరాలకు సైతం అదే రేంజ్ లో రేట్లు చూపిస్తున్నాయని చెబుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఏపీకి లక్షకార్లు వెళ్లే అవకాశం**

రాష్ట్ర రవాణాశాఖ అధికారుల అభిప్రాయం ప్రకారం కనీసంగా లక్ష కార్లు ఏపీకి వెళ్లే అవకాశమున్నదని అంచనా. తెలంగాణ ఆర్టీసీ అధికారులు రెండున్నర వేలకు పైగా సర్వీసుల్ని ఏపీకి నడువుతున్నారు. దీనికి తోడు ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, విశాఖపట్నం, రాజమండ్ర, కాకినాడ, శ్రీకాకుళం, తిరుపతి, కర్నూల్, అనంతపూర్ జిల్లాలకు అదనపు సర్వీసుల్ని నడువుతున్నాయి. మూడు, నాలుగు రెట్లు ఎక్కువ చార్జీలు ఫిక్స్ చేసినా అడ్వాన్స్ బుకింగ్లతోనే బస్సులు ఫుల్ అయిపోయాయి.

**విదేశాల నుంచి కూడా**

మరోవైపు, విమానాశ్రయాల్లోనూ ప్రయాణీకుల రద్దీ నెలకొంది. గన్నవరం విమానాశ్రయం శుక్రవారం సాయంత్రం నుంచి రద్దీగా మారింది. ఉమ్మడి కృాఎష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఓటర్లు ఇక్కడ దిగుతున్నారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాల్లో స్థిరపడ్డ వారు సైతం ఓటేసేందుకు తమ సొంతూళ్లకు వస్తుండడంతో ఎయిర్ పోర్టులు, బస్టాండ్స్, రైల్వే స్టేషన్లలో భారీగా రద్దీ నెలకొంది. దీంతో ఈసారి ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. . గత రాత్ర ఎయిర్ ఇండియా, ఇండిగో విమానాలు



ఫుల్ అకుపెన్సీతో నడిచాయి. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా విమానాల్లో అమెరికా నుంచి వచ్చిన ఆంధ్ర వాసులే ఎక్కువుగా ఉన్నారు. ఆస్ట్రేలియా లోని షార్జా నుంచి ఈ ఉదయం గన్నవరం విమానాశ్రయానికి రెండు ప్రత్యేక విమానాలు వచ్చాయి. గుంటూరు, కృాఎష్ణా జిల్లాల చెందిన 250 మంది షార్జా నుంచి ఓటు వేసేందుకు వచ్చినట్లు తెలుస్తోంది.

**తెలంగాణ పార్లమెంటు ఎన్నికలపై తీవ్ర ప్రభావం**

ఆంధ్రప్రదేశ్లో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకీ ఎన్నికలు జరుగుతుండడంతో జీహెచ్ఎంసీ పరిధిలోని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తున్న మూడు పార్టీల అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్ (పాక్షికంగా) స్థానాల్లో సెటిలర్ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఏపీలోనూ వారికి ఓటు హక్కు ఉండడంతో సెటిలర్లు సొంత ఊర్లకు పయణమవుతున్నారు. ఈ పరిణామం ఏ మేరకు దెబ్బతీస్తుందోనని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ఓటర్లు ఉన్న మల్కాజిగిరి ఎంపీ సెగ్మెంట్లో ఎల్బీనగర్, ఉప్పల్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సెటిలర్ ఓటర్లు ఎక్కువ. గత లోక్సభ ఎన్నికల్లో మల్కాజిగిరిలో పోలింగ్ శాతం 50 (49.63%) దాటలేదు. ఈసారి అది మరింత తగ్గొచ్చనే అనుమానాలున్నాయి. వీరంతా ఏపీలో ఓటు వేయడానికి వెళ్తే ఈ సారి ఓటింగ్ శాతం మరింత తగ్గుతుందేమోననే ఆందోళన అభ్యర్థుల్ని కలవరపెడుతున్నది. అప్పుడు ఏపీలో ఎన్నికలు లేకపోవడంతో ఇక్కడే ఓటువేశారు. కానీ ఇప్పుడు ఏపీకి వెళ్లిపోతున్నందున ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి మార్జిన్ ఏమవుతుందోననే చర్చలు ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అర్బన్ నియోజకవర్గం కావడంతో మోడీ ఇమేజ్ ఎక్కువగా పని చేస్తుందని బీజేపీ ఆశలు పెట్టుకున్నది. కానీ ఇప్పుడు సెటిలర్ ఓటర్లు ఏపీకి వెళ్లిపోతున్నందున ఆ ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందోనని ఆ పార్టీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్క అసెంబ్లీలోనూ గెలవలేకపోయాయి. చేవెళ్ల, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లోనూ ఇదే సమస్య వెంటాడుతున్నది.

# షర్మిలను గెలిపించండి

### అమెరికా నుంచి విజయమ్మ వీడియో సందేశం



కడప ... వైఎస్సార్సీపీ అధినేత జగన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల... వీరిద్దరిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసులు ఎవరు? వైఎస్ మరణాంతరం ఇద్దరూ ఒకేసారి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్తో విభేదించి జగన్ కొత్త పార్టీ పెట్టినా ఎన్నికల ప్రచారంలో షర్మిల పాత్ర అంతా ఇంతా కాదు. అన్నాచెల్లెళ్లిద్దరూ తమదైన శైలిలో ప్రసంగించి ప్రజలను ఆకట్టుకున్నారు. 'జగనన్న విడిచిన బాణాన్ని' అంటూ షర్మిల చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తే. అదే విధంగా 'నా అక్క చెల్లెమ్మలు' అంటూ ప్రసంగించే జగన్కు వ్యతిరేకంగా స్వయంగా ఆయన చెల్లెళ్లు షర్మిల, సునీత మాట్లాడడం తాజా రాజకీయాల్లో పెను చర్చకు దారితీసింది. ఇదిలా ఉంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసులు ఎవరు అనే అంశంలో స్వయంగా ఆయన సతీమణి విజయమ్మ స్పష్టత నిచ్చారు. రాజశేఖర్ రెడ్డి అభిమానులు ఎవరిని గెలిపించాలో కూడా చెవ్తూ వారసురాలిని తేల్చేశారు.

ఓ వైపు కుమారుడు, మరో వైపు కుమార్తె. అన్నాచెల్లెళ్ల రాజకీయ పోరు, పరస్పర విమర్శల జోలికి వెళ్లకుండా విజయమ్మ దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా అమెరికాలో షర్మిల కుమారుడు రాజారెడ్డి వద్ద ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా, తాజాగా ఆమె ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వైఎస్ ముద్దు బిడ్డ ఎవరో, వైఎస్ అభిమానులు ఎవరికి ఓటు వేసి గెలిపించాలో తేల్చిచెప్పారు. కడప ఓటర్లు షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరడం రాజకీయ వారసత్వాన్ని ప్రకటించినట్లే అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంతకీ విజయమ్మ ఏమన్నారంటే!

రాజశేఖర్రెడ్డి గారిని అభిమానించే వారికి, రాజశేఖర్ రెడ్డి గారిని ప్రేమించే వారికి, యావత్ కడప లోక్సభ నియోజకవర్గ ప్రజలందరకీ నా విన్నపం. రాజశేఖర్ రెడ్డి గారిని ఏ విధంగా అభిమానించారో!, ఏ విధంగా అక్కున చేర్చుకున్నారో!, ఏ విధంగా నిలబెట్టుకున్నారో ఆయన కూడా ఆయన ఊపిరున్నంత వరకు ప్రజా సేవకే అంకితమయ్యారు. ప్రజా సేవ చేస్తూనే ఆయన చనిపోయారు. ఈ రోజు ఆయన ముద్దు బిడ్డ షర్మిలమ్మ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తాఉంది. ఆ బిడ్డను ఆశీర్వదించమని, పార్లమెంట్కు పంపమని, తండ్రిలాగే సేవ చేసుకునే అవకాశాన్ని ఇవ్వమని మీ అందరినీ ప్రార్థిస్తున్నాను మరి కొన్ని గంటల్లో పోలింగ్ జరగనుండగా విజయమ్మ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆమె ఈమేరకు వీడియో సందేశం విడుదల చేశారు.


## పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం: ముఖేశ్ కుమార్ మీనా




అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకల్లా ముగిసిందని ఎన్నికల కమిషనర్ ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. బయటి ప్రాంతాల వారు నియోజకవర్గం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించారు. 13న ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాష్ట్రంలోని అరకు, పాడేరు, రంపచోడవరంలో ఇప్పటికే ప్రచారం ముగిసిందన్నారు. పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. మిగిలిన 169 నియోజక వర్గాల్లో ప్రచారం సాయంత్రం 6 గంటలకు ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్కుమార్ మీనా అన్నారు. బయటి ప్రాంతాలవాళ్లు నియోజకవర్గాల నుంచి వెళ్లిపోవాలని ఆయన ఆదేశించారు. పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. రేపు సాయంత్రానికి సిబ్బంది పోలింగ్ బూత్లకు చేరుకుంటారని, ఎల్లుండి ఉదయం పోలింగ్ సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని, అసెంబ్లీ స్థానం పరిధిలోని ఓటరు ఎవరైనా పోలింగ్ ఏజెంట్గా ఉండవచ్చు అని సీఈఓ స్పష్టం చేశారు. పోలింగ్ రోజు 200 మీటర్ల దూరంలో ఉండి స్లిప్పులు పంపిణీ చేయవచ్చు అని, స్లిప్పులపై అభ్యర్థి పేరు, గుర్తు ఉండకూడదని ఆదేశించారు. తెల్లటి స్లిప్పులపై ఓటరు పేరు, సీరియల్ నెంబరు ఉండవచ్చని, ఓటర్లను వాహనాల్లో తీసుకురాకూడదు, తిరిగి తీసుకెళ్లకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు ప్రతి అభ్యర్థికీ మూడు వాహనాలు అనుమతిస్తారని, పోలింగ్ బూత్లోకి ఫోన్లు తీసుకెళ్లకూడదని తెలిపారు. పోలింగ్ రోజు ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సీపీలతో సమీక్షించిన సీఈఓ పోలింగ్ ముందు చివరి 72 గంటల్లో చేయాల్సిన ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలు ముగియనున్నట్టు సీఈఓ తెలిపారు. 169 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు, అరకు పాడేరు, రంపచోడవరం నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకు, పాలకొండ, కురుపాం, సాలూరు నియోజక వర్గాల్లో సాయంత్రం 5 గంటలకే ప్రచారం ముగిసిందని స్పష్టం చేశారు. 13 తేదీ పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి రాష్ట్రంలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందని వెల్లడించారు. సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ ముగిసేంత వరకూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ 144 సెక్షన్ అమలు అవుతుందని వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రచారం ముగింపుతో పాటు లౌడ్ స్పీకర్లకూ అనుమతి లేదని సీఈఓ వెల్లడించారు. డ్రైడే కాలాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఉచితాలు, నగదు పంపిణీపై నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రచారాలు ముగిసిన వెంటనే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ నేతలు వెళ్లిపోవాలని స్పష్టం చేశారు.

# ఆడబిడ్డలు అదృశ్యమైతే మాట్లాడవే జగన్

కాకినాడ: దేశం దాటి వెళ్లాలంటే కోర్టు అనుమతి తీసుకునే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 32వేల మంది ఆడబిడ్డలు అదృాఎశ్యమైతే జగన్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు కాకినాడలో నిర్వహించిన సభలో పవన్ ప్రసంగించారు. కాకినాడకు రక్షణ కల్పించే మడ అడవులను ధ్వంసం చేస్తున్నారు. గంజాయి, మైనింగ్ మాఫియా రెచ్చిపోతోంది. అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చా. నాకు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. సమాజంలో మార్పు రావాలనే రాజకీయాల్లోకి వచ్చా. పార్టీలు మారే వ్యక్తులు కాదు.. స్థిరంగా ఉండే వారు మనకు కావాలి. వైకాపాకు ఓటేస్తే చేజేతులా గూండా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నట్టే. సమాజాన్ని కాపాడాలి.. ధర్మాన్ని నిలబెట్టాలి.. అదే నా విధానం.కాకినాడలో లా అండ్ ఆర్డర్ మెరుగుపడాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదే. వైకాపా ప్రభుత్వాన్ని మట్టిలో తొక్కకపోతే భవిష్యత్ లేదు. కూటమి ప్రభుత్వం రాగానే కాకినాడలో పాత



విధానాలు అమలు చేస్తాం. శాంతిభద్రతలు పరిరక్షిస్తాం. పొత్తు కోసం ప్రధానిని ఒప్పించానంటే ఎంత కష్టపడి ఉంటానో ఆలోచించండి. వైకాపాది గూండాలు, అరాచక ప్రభుత్వం. మీ కోసం ఆలోచించండి. ద్వారంపూడి సంగతి నేను చూస్తా. మత్స్యకార సమాజాన్ని ద్వారంపూడి ఎలా అవహేళన చేశారో మీరు చూశారు. కూటమిదే అఖండ విజయం అని పవన్ కల్యాణ్ అన్నారు.


# పేదరికం లేని మంగళగిరి నా కల

(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : నా మంగళగిరి కుటుంబసభ్యులకు నమస్కారాలతో...శతాబ్ధాల చరిత్ర కలిగిన మంగళగిరి రాజకీయ చైతన్యానికి వుట్టినిల్లు. కృాఎష్ణమ్మ పరవళ్లు, ప్రకృాఎతిసోయగాల నడుమ నిత్యనూతనంగా విరాజిల్లే సుందరమైన ప్రాంతం మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం. ఈ నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో నేను పోటీచేసినవుడు ఎన్నికలకు కేవలం 23రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఇక్కడ పరిస్థితులను అర్థం చేసుకునే లోపే ఎన్నికల సంగ్రామం ముగిసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిచెందాను. ఓడిపోయిన రోజు బాధపడినా మరుసటి రోజు నుంచే మంగళగిరి ప్రజలతో మమేకమయ్యాను. మరీ ముఖ్యంగా ఇక్కడి ప్రజల ప్రేమ, అభిమానం నన్ను కట్టిపడేశాయి. మంగళగిరి ప్రజల హృాఎదయాలను గెలవాలని నిర్ణయించుకున్నాను. ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాను. యువగళం పాదయాత్ర ప్రారంభించకముందే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేసాను, ప్రతి గడప తొక్కాను, నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్నాను. యువగళం పాదయాత్ర సందర్భంగా దాదావు ఏడాదిపాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్నా నా మనసంతా మంగళగిరిలోనే ఉండేది. కుటుంబసభ్యుల్లా ఇక్కడి ప్రజలు తరచూ నన్ను కలుస్తూ నాపై చూపిన ఆప్యాయత మాటల్లో చెప్పలేను. వారందించిన ప్రోత్సాహంతోనే రాష్ట్రవ్యాప్తంగా 3132 కి.మీ.ల పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయగలిగాను. జగన్ సర్కారు నాన్నపై తప్పుడు కేసులుపెట్టి 53రోజులు రాజమండ్ర జైలులో పెట్టినవుడు మంగళగిరి ప్రజలు ఇచ్చిన నైతికమద్దతు, మనోధైర్యం జీవితంలో మరువలేను. అత్యంత క్లిష్టపరిస్థితుల్లోనూ తట్టుకుని నిలబడ్డానంటే కారణం నా బలం, బలగమైన మంగళగిరి ప్రజలే.25 ఏళ్లు నియోజకవర్గాన్ని పాలించిన రెండు కుటుంబాలు చేసింది ఏంటో ప్రజలంతా ఒక్క సారి ఆలోచించాలి. రెండుసార్లు శాసనసభ్యుడిగా పనిచేసిన వ్యక్తి పత్తాలేకుండా పోతే నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నేను అండగా ఉన్నాను. మంగళగిరి ప్రజలు నా కుటుంబసభ్యులు అనుకొని సేవలందించాను. చిరువ్యాపారులకు తోపుడుబళ్లు మొదలుకొని పెళ్లికానుకల వరకు, వీధుల్లో సిమెంటు బల్లల మొదలు రోడ్లనిర్మాణం, తాగునీటి ట్యాంకర్ల వరకు ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టాను. అరాచకమూకలు అడ్డంకులు సృాఎష్టించినా ఎదురొడ్డి పోరాడి మరీ మంగళగిరి ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేశాను. మహిళాసాధికారత విషయంలో తాత ఎన్టీఆర్, నాన్న చంద్రబాబుగారి నుంచి స్ఫూర్తి పొంది స్త్రీశక్తి కేంద్రాలను ఏర్పాటుచేశాను. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వడమేగాక వేలాదిమంది కుట్టుమిషన్లు అందజేసి సొంతకాళ్లపై నిలబడేలా చేయగలిగాను. ఒకప్పుడు దేశంలోనే పేరెన్నికగన్న మంగళగిరి చేనేతమగ్గాలు కనుమరుగవుతున్న సమయంలో అధునాతన మగ్గాలతో వీవర్స్ శాలను ఏర్పాటుచేశాను. టాటా తనేరియాతో ఒప్పందం చేసుకుని టెక్నాలజీ, మార్కెటింగ్ మద్దతునిచ్చాను. చేనేత సోదరుల జీవితాల్లో మార్పుతెచ్చి, వారి ఆదాయం పెంచేందుకు నా శాయశక్తులా కృాఎషిచేశాను. స్వర్ణకారుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహించాను. చివరకు పేదింట్లో కుటుంబసభ్యులు చనిపోతే మట్టిఖర్చులు కూడా ఇచ్చి ఇంటికి పెద్దకొడుకులా నిలబడ్డాను.ఒక వ్యక్తిగానే ఇంత చేసిన నన్ను శాసనసభకు పంపితే ఏవిధంగా సేవచేస్తానో చైతన్యవంతులైన మంగళగిరి ప్రజలు ఆలోచించాలి. వ్యక్తిగతంగా ఎంతచేసినా...మంగళగిరి రూపురేఖలు మార్చడానికి నేను చేయాల్సింది చాలాఉంది. రచ్చబండ కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించిన నేను క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తిగా అధ్యయనం చేశాను. కొండప్రాంతాలు, రైల్వేస్థలాలు, దేవాదాయ, అటవీభూముల్లో దశాబ్ధాలుగా నివసిస్తున్న పేదలు పట్టాల్లేక అవస్థలు పడుతున్నారు. కృాఎష్ణానది చెంతనే ఉన్నా ఇప్పటికీ వేసవికాలంలో గుక్కెడు నీటికోసం ఇబ్బందిపడే పరిస్థితులను కళ్ళారా చూశాను. డ్రైనేజి సౌకర్యంలేక మంగళగిరి, తాడేపల్లి పట్టణాల్లో అపార్ట్ మెంట్ వాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గ్రామాల్లోని రహదారులు



నడుములోతు గోతులతో అస్తవ్యస్తంగా తయారయ్యాయి. శ్మశానవాటికల్లో స్థలం లేక చనిపోయిన వారికి గౌరవంగా అంతిమసంస్కారాలు సైతం నిర్వహించలేకపోతున్నామని వివిధ గ్రామాల ప్రజలు చెబుతున్నవుడు ఎంతో ఆవేదన చెందాను. అధికారంలోకి వచ్చాక మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు, పేదలకు 20 వేల ఇళ్లు, స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని మాట ఇస్తున్నాను. మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్ది, పేదరికం లేని మంగళగిరిని చూడాలన్నదే నా సంకల్పం. అందరం కలసి ఆదర్శ మంగళగిరిని తయారు చేసుకుందాం. ఈనెల 13వతేదీన జరగబోయే ఎన్నికల్లో మీ ఇంటిబిడ్డలా ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపండి.

## చంద్రబాబుపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



వెలగపూడి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కించపరుస్తూ టీడీపీ అధినేత చంద్రబాబు చేస్తున్న దిగజారుడు విమర్శలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృాఎందం కోరింది. ఈ మేరకు శనివారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి ముగిసే వరకు చంద్రబాబు వాడిన భాష జుగుప్సాకరమని మల్లాది విష్ణు అన్నారు. సంస్కార హీనంగా బహిరంగ సభలలో ఆయన మాట్లాడిన మాటలను ప్రతి ఒక్కరూ అసహ్యించుకుంటున్నారన్నారు.తాజాగా విశాఖపట్నం, ఒంగోలు, ఉండి, ఏలూరు బహిరంగ సభలలోనూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆయన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదును అందజేసినట్లు తెలిపారు. అలాగే పల్నాడు, ప్రకాశం, ఏలూరు జిల్లాల వైసీపీ అభ్యర్థులపై చెడుగా కథనాలు ప్రచురించిన ఎల్లోమీడియా (ఈనాడు)పైనా ఈసీకి ఫిర్యాదును అందించడం జరిగిందన్నారు. వీటన్నింటినీ తెలుగుదేశం పెయిడ్ వార్తలుగా పరిగణించవలసిందిగా ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. ఓటమి భయంతో ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రిపైన కూటమి నేతలు ముప్పేట దాడి చేస్తున్నారని, ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో రాష్ట్రంలోని ప్రతిపక్షాలు కనుమరుగు కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణ మూర్తి, వైసీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ సభ్యులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.



# గుంటూరు కారం ఘాటు

# ఎవరికి తగిలేనో?

ప్రస్తుతం ఈ నియోజకవర్గ పరిధిలో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, తెనాలి, పొన్నూరు, తాడికొండ (ఎస్సీ) , మంగళగిరి, పత్తిపాడు (ఎస్సీ) నియోజకవర్గాలు ఉన్నాయి. గుంటూరు మిర్చి ఘాటు ఎలా ఉంటుందో ఏపీ మొత్తం తెలుసు. అయితే.. అక్కడి రాజకీయం అంతకన్నా ఘాటుగా ఉంటుంది. ఎందరో నేతలు ఇక్కడి నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఉన్నత స్థాయికి ఎదిగారు. అత్యున్నత పదవులు చేపట్టారు. ఇదే జిల్లా నుంచి సీఎం పీఠం ఎక్కినవాళ్లూ ఉన్నారు. అయితే.. గత ఎన్నికల్లో స్టేట్ మొత్తం ఫ్యాన్ హవా కనిపించినా.. గుంటూరు పార్లమెంటులో స్థానంలో మాత్రం పసువు జెండా ఎగిరింది. మరి.. ఈసారైనా వైసీపీ సత్తా చాటుతుందా? లేక.. టీడీపీయే మరోసారి విక్టరీ కొడుతుందా? గుంటూరు సెంటర్లో పార్టీల వ్యూహాలేంటి? పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో.. ఎలాంటి రాజకీయం నడుస్తోంది? సిట్టింగులకు.. ఫిట్టింగులు పెడుతున్న లీడర్లు ఎవరు? అన్నది అన్ని పార్టీలలో ఇబ్బంది పెడుతున్న అంశమే

## గుంటూరులో మళ్లీ సైకిల్ పరుగులు షురూ



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి గుంటూరు జిల్లా పరిధిలోకి వస్తుంది. తాజా గణాంకాల ప్రకారం మొత్తం 17,71,105 ఓటర్లు ఉండగా, 8,56,985 పురుషులు 9,13,929 మహిళలు, 191 ట్రాన్స్జెండర్ ఓటర్లు ఉన్నారు. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా 13 సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా 4సార్లు టీడీపీ ఈ లోక్సభ నియోజకవర్గంలో జెండా ఎగురవేసింది. వైసిపి ఆవిర్భావం నుంచి ఇక్కడ జెండా ఎగరేసిన అవకాశాలు నేటికీ రాక పోవటంతో ఈ సారి ఎన్నికలలో తన బలం చూపించాలని ఆరాట పడుతోంది. 2014 లోక్ సభ ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేసిన గల్లా జయదేవ్ 69 వేల ఓట్ల తేడాతో వైఎస్సార్సీపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరిపై విజయం సాధించారు. 2019లోనూ గెలిచిన గల్లా వరుసగా రెండోసారి పార్లమెంట్లో అడుగుపెట్టారు. అయితే ఈసారి వైఎస్సార్సీపీకి చెందిన మోదుగుల వేణుగోపాల రెడ్డిపై కేవలం 4,205 ఓట్ల తేడాతో జయదేవ్ గెలిచారు. ఈ ఎన్నికల్లో గల్లా జయదేమ్కు దాదావు 5.88 లక్షల ఓట్లు పడగా.. రెండోస్థానంలో నిలిచిన వేణుగోపాల రెడ్డికి సుమారు 5.84 లక్షల ఓట్లు పడ్డాయి. జనసేన అభ్యర్థి బోనబొయిన శ్రీనివాస్ యాదవ్ 1.25 లక్షల ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో తెదేపా నుంచి పెమ్మసాని చంద్రశేఖర్, వైకాపా నుంచి కిలారి వెంకట రోశయ్యలు బరిలో ఉన్నారు. ఇండియా కూటమి పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని సీపీఐ దక్కించుకుంది. ఆ పార్టీ నుంచి జంగాల అజయ్కుమార్ పోటీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని ప్రకటించిన ఆస్తుల విలువ రూ. 5,705 కోట్లు కావటంతో అంతా ఆశ్చర్య పోతున్నారు. అమెరికాలో 20 ఏళ్లకు పైగా ఉన్నా, మన దేశంపై ఉన్న ప్రేమతో భారత పాస్ పోర్టు కూడా అలాగే ఉంచుకున్నానని, అవినీతి లేని రాజకీయాలతో కొత్త చరిత్ర రాస్తానని చెబుతున్న గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని కొద్ది రోజుల్లోనే ప్రజల్లో, పార్టీ కార్యకర్తల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. కూటమి కార్యక్రతలతో పాటు స్థానికంగా ఉన్న ప్రజా సంఘాలు, పెమ్మసానికి మద్దతుగా నిలుస్తున్నాయి. మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు. కిలారి వెంకట రోశయ్య 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు జిల్లా, పొన్నూరు శాసనసభ నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఈ సారి ఎన్నికలలో నూ ఆయన పొన్నూరు నుంచి పోటీకి దిగుతారనుకున్నా అనూహ్యంగా గుంటూరు పార్లమెంటు అభ్యర్థిగా నిలపడంతో తప్పని సరి పరిస్తితిలో ఆయన బరిలోకి దిగారు. గుంటూరు పార్లమెంటు స్థానం లో వైసిపి బలంగా ఉన్నప్పటికి ఇటీవల కాలంలో జరిగిన రాజకీయ పరిణామాలు అనేక మార్పులను తీసుకువచ్చింది. వైసిపికి చాలా మంది నేతలు దూరం కావటం, రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ఉద్యమాలు అధికార పార్టీని ఇబ్బంది పెట్టే అంశాలు. దీనికి తోడు ఆర్థికంగా పెమ్మసానిని ఎదుర్కొనే సత్తా రోశయ్యకు లేదని స్థానిక కార్యకర్తలు చెవుతున్న మాట. ఇక పొన్నూరు శాసనసభ్యుడి రోశయ్య అనేక అక్రమాలకు పాల్పడినట్టు, ఎలాంటి అభివృద్ధి చేయనట్టు వైసిపిలోనే చెవులు కొరుక్కుంటారు. అయినా సరే ఈ సారి ఎలాగైనా గుంటూరు లోక్సభ స్థానాన్ని దక్కించుకోవలని చూస్తున్న వైసిని ఆశలు అడియాసలైనట్టే కనిపిస్తోంది.



## మంగళగిరిపై రాజధాని ఎఫెక్ట్



గుంటూరు పార్లమెంట్ స్థానం పరిధిలో హాట్ సీట్ ఏదైనా ఉందంటే.. అది మంగళగిరే. తాడేపల్లికి, విజయవాడకు దగ్గరగా ఉండటంతో పాటు బీసీ జనాభా అధికంగా ఉండే ప్రాంతమిది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆసక్తి రేవుతున్న నియోజకవర్గాల్లో మంగళగిరి ఒకటి. 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు వైఎస్సార్సీపీలో ఇక్కడ అనేక ట్విస్టులు చోటు చేసుకున్నాయి. గుంటూరు లోక్ సభ స్థానంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటైన మంగళగిరి.. రాజధాని అమరావతి ప్రాంతం పరిధిలోకి వస్తుంది. మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల్లో ఈ నియోజకవర్గం విస్తరించింది. ఇక్కడ.. వైసీపీ తరవున ఆళ్ల రామకృష్ణారెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. నారా లోకేశ్ కూడా ఆర్కే మీద పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2023 డిసెంబర్లో మంగళగిరి రాజకీయాలు మలుపు తిరిగాయి. 2024 ఎన్నికల్లో టికెట్ దక్కదనే సంకేతాలతో ఎమ్మెల్యే పదవికి, వైఎస్సార్సీపీ ప్రాథమిక సభ్యత్వానికి ఆర్కే రాజీనామా చేశారు. తదనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిన వారం రోజులలోనే తిరిగి వైసిపి పంచన చేరారు. ఈ సారి ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో నారా లోకేష్ గత ఐదేళ్లుగా తను ఓడినా ఈ ప్రాంతంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేసారు ప్రజల మన్ననలను పొందేలా మహిళలకు ఉపాధి, వైద్యం ఇతర ఆదాయ మార్గాలు అందేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి ముందుకు సాగారు. తను ఎన్నికైన వందరోజుల్లో చేసే కార్యక్రమాలను ప్రకటించిన లోకేష్కు తోడుగా ఆతని కుటుంబ సభ్యుల ప్రచారం కలసి వచ్చే అంశం. తెలుగుదేశం ఖాతాలో మరో మారు మంగళగిరి చేరబోతోందన్న భావన రాజకీయ వర్గాలలో చర్చకు దారి తీసింది. ఇక వైసిపి మురుగుడు లావణ్యకు టికెట్ కేటాయించింది. మాజీ ఎమ్మెల్యే కాంద్రు కమల కుమార్తె అయిన లావణ్య.. మాజీ మంత్రి అయిన మురుగుడు హనుమంతరావు కుమారుణ్ని పెళ్లాడారు. లావణ్య కూడా చేనేత వర్గానికి చెందిన వారే. అయితే వైసిపి పాలనలో అభివృద్ధి కరువు కావటం. చివరకి శాసనసభ్యుడైన ఆళ్ల కొన్ని పనులు చేయించినా... నిధుల కేటాయింవులు లేక పోవటంతో అవరోధంగా మారటం అధికార పార్టీ అభ్యర్థికి ఇబ్బందులు కలిగించే పరిణామమే. జగన్ పథకాలే తనని గెలిపిస్తాయన్న ధీమాలో ఆమె ఉన్నప్పటికి అవి దింవుడు కల్లెం ఆశలేనన్నది కొందరి మాట.



## గుంటూరు ఈస్ట్ ఎవరి పరం



ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఓటు, ప్రతి సీటు కీలకం కానుంది. ఇలా వైసిపి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే షేక్ ముస్తఫానే బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యింది... కానీ ఆయన కోరిక మేరకు కూతురు షేక్ నూరి ఫాతిమాను అభ్యర్థిగా ప్రకటించింది. తన రాజకీయ వారసురాలి గెలిపించుకుని వైసిపికి హ్యాట్రిక్ విజయం అందించాలని షేక్ ముస్తాఫా ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో టిడిపి నుండి బరిలోకి దిగిన నజీర్ అహ్మద్ ఇంచార్జీగా వున్నా ఆయనకు టిడిపి అవకాశం ఇచ్చింది. ముస్లింల ప్రభావం అధికంగా వుండటం, టిడిపి-జనసేన కూటమి బిజెపికి సన్నిహితంగా వుండటం ... పొత్తు పెట్టుకునే ఆలోచనలో వుండటం 2024 ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గంపై ప్రభావం చూపనుంది. ఒకవేళ బిజెపితో పొత్తు ఈసారి కూడా గుంటూరు తూర్పు వైసిపిదే అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అలాకాకుండా టిడిపి-జనసేన అభ్యర్థి మాత్రమే బరిలోకి దిగితే టఫ్ ఫైట్ వుంటుందట. ఏదేమైనా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ముస్లింలు ఎటువైపు వుంటే ఆ పార్టీకే విజయావకాశాలు ఎక్కువగా వుంటాయన్నది గత ఎన్నికల ఫలితాలు చెబుతున్నాయి.



## గుంటూరు పశ్చిమంలో పాగా ఎవరిది



గుంటూరు పశ్చిమ తెదేపా అభ్యర్థిగా ఎన్నికల బరిలో గల్లా మాధవి నిలచారు. గల్లా మాధవికి జనసేనాని సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో . జనసేన నాయకులు అందరూ కలిసికట్టుగా మాధవికి అండగా నిలుస్తున్నారు. తెదేపా నాయకులు గల్లా రామచంద్రావు తో సహా నేతలంతా ప్రచారంలో పాల్గొన్నటం కలసి వచ్చే అంశంగా కనిపిస్తోంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, ప్రజలను గాలికి వదిలేసారనన్న ప్రచారం అందర్నీ ఆకర్షించేలా ఉంది. తాము అధికారంలోకి రాబోతున్నామని, వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా పని చేస్తామని ఇస్తున్న హామీలు ఓటర్లని ఆక్రషించేలా ఉంది. ప్రత్యర్థి రజనీపై ఉన్న ఆరోపణలు కూడా తనని గెలువు బాట వైవుకు నడిపిస్తాయన్న ధీమాలో ఆమె నున్నారు. ఇక ఇదే నియోజకవర్గం నుంచి చిలకలూరిపేట నుంచి పోటీ చేసి అప్పటి మంత్రి ప్రత్తిపాటి వుల్లారావును ఓడించిన . వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినిని బరిలోకి దింపింది వైసిపీ. గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మార్చడమే తన లక్ష్యమని రజనీ తన ప్రచారం ఆరంభించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఏపీలో అమలు చేసిన ఘనత జగన్దేనంటూ ఆమె గుంటూరు నగర అభివృద్ధి విషయంలో టీడీపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని . వైఎస్సార్సీపీ అధికారంలోకి . కొత్తగా ఎన్నో రహదారుల నిర్మాణం జరిగిందని దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని రహదారులకు కూడా మోక్షం కల్పించామని చెప్పారు. గాంధీపార్కు, శిల్పారామం.. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తనను గెలిపిస్తే గుంటూరు నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుందంటూ గెలువు ధీమాలో ఉన్నారు.




## తెనాలి కథానాయకుడు ఎవరో



ఆంధ్రా ప్యారీస్గా పేరొందిన తెనాలి రాజకీయంగా పేరొందిందే. ఈ సారి ఎన్నికలలో గతంలో ఈ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి బరిలోకి దిగారు. గత ఎన్నికలలో టీడీపీ నుంచి పోటీలో ఉండి, తాజా పరిణామాలతో మిత్ర పక్షం కోసం ఈ సీటు కేటాయింవు జరపటంతో అలపాటి రాజేంద్రప్రసాద్ కొంత అసంతృప్తికి లోనయిన మాట వాస్తవం. అయితే చంద్రబాబు బుజ్జగింవులతో మెత్తబడిన ఆయన తన అనుచర గణంతో ప్రచారానికి నడుం బిగించడం మనోహర్కి కలసి వచ్చే అంశం. గత ఐదేళ్ళుగా తెనాలి ప్రాంతంలో పెరిగిపోయిన రౌడీయిజాన్ని అంతంచేసి ప్రశాంత వాతావరణం నెలకొల్పి ప్రజలకు ప్రాంతానికి మంచి చేయడమే కూటమి అభ్యర్థుల లక్ష్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మనోహర్ గెలువుకోసం కృషి చేస్తుండటం, కూటమి హామీలు, జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రచారం వెరసి తన గెలువు ఖాయమన్న ధీమాలో మనోహర్ ఉన్నారు. ఇక వైసిపి నుంచి శాసనసభ్యుడు అన్నాబత్తుని శివకుమార్ కే మరోమారు జగన్ పోటీకి అవకాశం ఇచ్చారు. ఆయన వైసిపి నుంచి పోటీ చేయటం ఇది మూడోసారి. 2014లో ఓడిపోయారు. తిరిగి 2019లో గెలిచి, ఇవుడు తాజాగా మరలా పోటీ చేస్తున్నారు. గతనెల 26న ఎన్నికల శంఖారావం పూరించారు అన్నాబత్తుని శివకుమార్, నాదెండ్ల మనోహర్తో పాటు కాంగ్రెస్ పార్టీ కూడా ఇక్కడ పోటీలో ఉంది. ప్రధానంగా జగన్ ప్రవేశ పెట్టిన సంక్షమ పథకాలే తనని గెలిపిస్తాయని, తన గెలువుకు జగన్ ప్రచారం ఉపయుక్తమన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు శివకుమార్. ఈ నేపథ్యంలో ఆ పార్టీ పై స్థానిక సమస్యలు కూడా తీవ్ర ప్రభావమూఈ ఎన్నికల్లో ఉంటుందనే భావన నెలకొంది.



## పొన్నూరులో పాగా వేసేది ఎవరో?



రాజధాని అమరావతి పరిధిలోకి వచ్చే పొన్నూరు నియోజకవర్గం లో ధూలిపాళ్ల నరేంద్ర వరుసగా అయిదుసార్లు విజయఢంకా మోగించారు. నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చారు. 2019లో ఇక్కడ వైఎస్సార్సీపీ అభ్యర్థి కిలారి రోశయ్య ఇక్కడి నుంచి విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ నుంచి ధూలిపాళ్ల నరేంద్ర మరోసారి బరిలో ఉన్నారు. పొన్నూరులో ముస్లింలు, ఎస్సీలు, కావుల ఓట్లు తలో 30 వేలకుపైగా ఉన్నాయి. ముస్లింలు, ఎస్సీల ఓట్లు తమకే పడతాయని వైసీపీ ధీమాతో ఉండగా.. కావుల ఓట్లు తమకే పడతాయని టీడీపీ నమ్మకంతో ఉంది. సంగం డైరీ కేంద్రంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వివాదం తలెత్తిన వ్యవహారం కూడా ఓట్ల రూపంలోకి మారి విజయం తనదేనని ధీమాలో ఉన్నారు నరేంధ్ర.2019లో మాత్రం ఈ కోటను బద్దలు కొట్టింది వైఎస్ఆర్సీపీ. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభంజనంలో కొట్టుకుపోయింది. వైసీపీ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసిన కిలారు వెంకట రోశయ్య.. ఈ స్థానంలో జెండా పాతారు. జెయింట్ కిల్లర్గా నిలిచారు. . వైఎస్సార్సీపీ నుంచి అంబటి మురళీ పోటీ చేస్తున్నారు. దీంతో మరోసారి ఇక్కడ కమ్మ వర్సెస్ కావుగా పోరు సాగనుంది. బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా వ్యవహరిస్తోన్నారాయన. కార్పొరేట్ సర్వీస్ కింద అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. తను చేపట్టిన కార్యక్రమాలతో పాటు జగన్ ప్రభుతవ సంక్షేమం తనకు విజయాన్ని అందిస్తుందన్న ధీమాలో మురళీ ఉన్నారు.



## తాడికొండ (ఎస్సీ)లో టిడిపి జెండా ఎగిరేనా?



గుంటూరు జిల్లాలోని కీలకమైన తాడికొండ ఎస్సీ నియోజకవర్గం. ఆంధ్ర ప్రదేశ్ రాజధానిపై వివాదం కొనసాగుతున్న వేళ రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ముఖ్యంగా రాజధాని అమరావతి పరిధిలోని నియోజకవర్గాల్లో ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇలా గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడ వైసిపి గెలిచిన ఉండవల్లి శ్రీదేవిని ప్రస్తుతం ఆ ఎమ్మెల్యే టిడిపిలో కొనసాగుతున్నారు. అయితే టిడిపి టికెట్ ఆమెకు దక్కిందా అంటే అదీ లేదు. కానీ ఎన్నికల ఫలితంపై ఆమె ప్రభావం వుండనుందని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇలా తాడికొండ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతుండటంతో ఎన్నికల ఫలితంపై ఆసక్తి నెలకొంది. తప్పించిన తర్వాత.. తాడికొండ వైసీపీలో మరింత వివాదం చోటు చేసుకుంది. తాడికొండ ఇంచార్జ్ పదవిని అప్పగించడంతో అటు మాణిక్య వరప్రసాద్, ఇటు సురేష్లు కూడా తీవ్రంగా హర్ట్ అయ్యారు ఈ టికెట్పై ఆశలు పెట్టుకున్న మాణిక్య వరప్రసాద్ ఇప్పటికే పార్టీని వీడి వెళ్లగా సురేష్తో సహా మరికొందరు నాయకులు, వారి సామాజికవర్గం ఇప్పుడు మేకతోటికి సహకరించడం లేదన్న వాదన వినిపిస్తోంది. పైగా రాజధాని ప్రాంతం ఈ నియోజక వర్గంలో ఉండటం ఇక్కడి రైతాంగ ఓట్లు గంపగుత్తగా కూటమికి పడే అవకాశాలుండటంతో సుచరిత ఓటగమి అంచున ఉన్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక ఈ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా టిడిపి అధినేత చంద్రబాబు మాత్రం శ్రీదేవిని కాకుండా గతంలో ఆమెపై పోటీచేసి ఓడిన తెనాలి శ్రవణ్ కుమార్ నే బరిలోకి దింపారు. నిలిచారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైన ఈయన 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గెలువుపై ఆశలు పెట్టుకున్నారు. గతంలో తనపై పోటీచేసిన ఉండవల్లి శ్రీదేవి వైసిపిని వీడి టిడిపిలో చేరడం కలిసివస్తుందని శ్రవణ్ భావిస్తున్నాడు.



## పత్తిపాడు (ఎస్సీ) లో వైసీపీ జెండా ఎగిరేనా?



గుంటూరు జిల్లాలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకటి- ప్రత్తిపాడు. ప్రస్తుతం ఇక్కడ వైఎస్ఆర్సీపీ జెండానే ఎగురుతోంది. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి రెండుసార్లు విజయం సాధించిందిక్కడ. మూడో సారి పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. 2014లో టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు ఘన విజయం సాధించారు. 2019లో మళ్లీ వైసీపీ దక్కించుకుంది. ఈ సారి వైసీపీ అభ్యర్థిగా బాలసాని కిరణ్ కుమార్ బరిలో నిలిచారు. అయితే మాల సామాజికవర్గం అభ్యర్థి సుచరితను కాదని మాదిగ సామాజికవర్గానికి సీటు కేటాయించడం వైసిపిలోని ఓ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. టీడీపీ తరవున రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బూర్ల రామాంజనేయులు పోటీ చేస్తోన్నారు. గతంలో ఆయన గుంటూరు జిల్లా కలెక్టర్గా పని చేశారు. రాజకీయాలపై మక్కువతో టిడిపిలో చేరిన ఈయన టీడీపీ హెచ్ఆర్డీ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, చైర్మన్ గా పనిచేసారు. ఆయన పనితీరుకు మెచ్చి టిడిపి ప్రత్తిపాడు బరిలో నిలిపింది. ఈ సారి ప్రత్తిపాడు ఎవరికి పట్టం కడుతుందనేది ఉత్కంఠభరితంగా మారింది.




## పాకిస్థాన్‌కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన ఐర్లాండ్




పాకిస్థాన్కు ఐర్లాండ్ దిమ్మతిరిగే షాకిచ్చింది. డబ్లిన్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్లో అయిదు వికెట్ల తేడాతో పాకిస్థాన్ను చిత్తు చేసింది. టీ20ల్లో పాక్పై ఐర్లాండ్కు ఇదే తొలి విజయం. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 182 పరుగులు చేసింది.బాబర్ అజామ్ (57; 43 బంతుల్లో, 84, 16), సయిమ్ అయుబ్ (45; 29 బంతుల్లో, 44, 36) టాప్ స్కోరర్లు. ఇఫ్తికర్ అహ్మద్ (37; 15 బంతుల్లో) దూకుడుగా ఆడాడు. మహ్మద్ రిజ్వాన్ (1), అజామ్ ఖాన్ (డకౌట్), షాదాబ్ ఖాన్ (డకౌట్) విఫలమయ్యారు. ఐర్లాండ్ బౌలర్లలో క్రెయిగ్ యంగ్ (2/27) రెండు వికెట్లతో సత్తాచాటాడు. అనంతరం ఛేదనలో ఐర్లాండ్ 19.5 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఓపెనర్ ఆండీ బాల్బిర్నీ (77; 55 బంతుల్లో, 104, 26) విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీ టెక్టర్ (36; 27 బంతుల్లో, 34, 16), జార్జ్ డాక్రెల్ (24; 12 బంతుల్లో, 24, 26) రాణించారు. పాక్ బౌలర్లలో అబ్బాస్ అఫ్రిది (2/36) రెండు వికెట్లు తీశాడు.

కాగా, మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ జరగనున్న నేపథ్యంలో పాకిస్థాన్కు వరుసగా షాక్లు తగులుతున్నాయి. గత నెలలో సొంతగడ్డపై న్యూజిలాండ్ ద్వితీయ శ్రేణి జట్టులో పాక్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఐర్లాండ్ చేతిలో పాకిస్థాన్ కంగుతింది. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. టీ20 వరల్డ్ కప్లోని గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్, కెనడా, యూఎస్ఏతో పాటు ఐర్లాండ్ కూడా ఉంది.దీంతో పాకిస్థాన్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు టీ20 ప్రపంచకప్లో సత్తాచాటాలని జట్టులో పాక్ క్రికెట్ బోర్డు చేసిన మార్పులు సత్ఫలితాన్ని ఇవ్వట్లేదు.

# చరిత్ర సృష్టించిన ఐపీఎల్




**● ఈ 17వ సీజన్లో ఇప్పటివరకు మొత్తం 14 శతకాల నమోదు ● మరే ఐపీఎల్ సీజన్లోనూ ఇన్ని సెంచరీలు నమోదుకాని వైనం ● నిన్నటి మ్యాచులో గిల్ కొట్టిన శతకం ఐపీఎల్లో 100వ సెంచరీ ● 2023 ఐపీఎల్ సీజన్లో 12 సెంచరీలు ● 2022 ఐపీఎల్లో ఎనిమిది శతకాలు**

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 17వ సీజన్ చరిత్ర సృష్టించింది. ఈ సీజన్లో ఇప్పటివరకు మొత్తం 14 శతకాలు నమోదయ్యాయి. మరే సీజన్లోనూ ఇన్ని సెంచరీలు నమోదు కాకపోవడం గమనార్హం. శుక్రవారం అహ్మదాబాద్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) తో జరిగిన మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ (జీటీ) బ్యాటర్లు శుభ్మన్ గిల్, సాయి సుదర్శన్ సెంచరీలు బాదడంతో ఈసారి శతకాల సంఖ్య 14కు చేరింది. కాగా, నిన్నటి మ్యాచులో గిల్ కొట్టిన శతకం ఐపీఎల్లో 100వ సెంచరీ కావడం విశేషం.

ఇక ఈసారి నమోదైన ఈ 14 శతకాలలో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ జాస్ బట్లర్ 2, సునీల్ నరైన్ (కేకేఆర్), మార్కస్ స్టొయినిస్ (ఎల్ఎస్జీ), విల్ జాక్స్ (ఆర్సీబీ), రోహిత్ శర్మ (ఎంఐ), విరాట్ కోహ్లీ (ఆర్సీబీ), సూర్యకుమార్ యాదవ్ (ఎంఐ), ట్రావిస్ హెడ్ (ఎస్ఆర్హెచ్), జానీ బెయిర్స్టో (పీబీకేఎస్), రుతురాజ్ గైక్వాడ్ (సీఎస్కే), శుభ్మన్ గిల్ (జీటీ), సాయి సుదర్శన్ (జీటీ), యశస్వి జైస్వాల్ (ఆర్ఆర్) చెరో సెంచరీ కొట్టారు.

2023 ఐపీఎల్ సీజన్లో 12 సెంచరీలు

కాగా, 2023 ఐపీఎల్ సీజన్లో మొత్తం 12 శతకాలు నమోదయ్యాయి. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే తొలిసారి ఒక ఎడిషన్లో 10కి పైగా సెంచరీలు వచ్చాయి. గత సీజన్లో తొమ్మిది మంది బ్యాటర్లు సెంచరీలు బాదారు. ఆరెంజ్ క్యాప్ గెలిచిన గిల్ ఏకంగా మూడు శతకాలు నమోదు చేయడం విశేషం. అలాగే విరాట్ కోహ్లీ రెండు సెంచరీలు నమోదు చేశాడు.

ఈ సీజన్లో సెంచరీలు చేసిన ఇతర బ్యాటర్లు: జైస్వాల్ (ఆర్ఆర్), సూర్యకుమార్ (ఎంఐ), కామెరాన్ గ్రీన్ (ఎంఐ), హెన్రిచ్ క్లాసెన్ (ఎస్ఆర్హెచ్), వెంకటేష్ అయ్యర్ (కేకేఆర్), ప్రభ్సిమ్రాన్ సింగ్ (పీబీకేఎస్), హ్యారీ బ్రూక్ (ఎస్ఆర్హెచ్).

2022 ఐపీఎల్లో 8 సెంచరీలు

2022 సీజన్లో 8 శతకాలు నమోదు కాగా, జాస్ బట్లర్ ఒక్కడే నాలుగు సెంచరీలు కొట్టడం విశేషం. అలాగే నాలుగు అర్ధసెంచరీలు కూడా చేశాడు. ఈ సీజన్లో 17 మ్యాచుల్లో బట్లర్ 57.53 సగటుతో ఏకంగా 863 పరుగులు చేశాడు. ఇక ఎల్ఎస్జీ ఆటగాడు కేఎల్ రాహుల్ రెండు సెంచరీలు చేశాడు. అతను ఈ ఐపీఎల్ లో 51.33 సగటుతో 616 పరుగులు బాదాడు. అలాగే రజత్ పాటిదార్ (ఆర్సీబీ), క్వింటన్ డి కాక్ (ఎల్ఎస్జీ) ఒక్కో శతకాలు కొట్టారు.

ఐపీఎల్ 2016 సీజన్లో 7 సెంచరీలు నమోదు

ఐపీఎల్ 2016 సీజన్లో విరాట్ కోహ్లీదే ఆధిపత్యం. ఆ సీజన్లో 81.08 సగటులో ఏకంగా 973 పరుగులు నమోదు చేశాడు. ఇందులో నాలుగు శతకాలు, ఏడు అర్ధ శతకాలు ఉన్నాయి. మరో ముగ్గురు బ్యాటర్లు ఒక్కో సెంచరీ కొట్టారు. వారే.. స్టీవ్ స్మిత్ (ఆర్పీఎస్), క్వింటన్ డి కాక్ (డీసీ), ఏబీ డివిలియర్స్ (ఆర్సీబీ). అలాగే 2008, 2011, 2012, 2019 సీజన్లలో ఆరు చొప్పున సెంచరీలు నమోదయ్యాయి.

## ఇదే నా చివరి సీజన్ : రోహిత్



ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కోల్కతా నైట్ రైడర్స్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్తో మాట్లాడుతూ ముంబై ఫ్రాంచైజీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ముంబై జట్టును ఉద్దేశిస్తూ.. అది తాను నిర్మించిన దేవాలయం అని, కానీ పరిస్థితులు రోజురోజుకు మారిపోతున్నాయని హిట్మ్యాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈడెన్గార్డెన్స్ వేదికగా కోల్కతా నైట్ రైడర్స్ ఇవాళ ముంబై ఇండియన్స్ తలపడనుంది. ఈ నేపథ్యంలో ముందుగానే ఈడెన్కు చేరుకున్న ముంబై జట్టు సాధన చేసింది. అంతేగాక కేకేఆర్ జట్టుతో కలిసి ముంబై ప్లేయర్లు సరదాగా మాట్లాడుకున్నారు. ఈ క్రమంలో కోల్కతా అసిస్టెంట్ కోచ్ అభిషేక్తో కలిసి రోహిత్ ముచ్చటించాడు. దీనికి సంబధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. అయితే ఈ వీడియోలో రోహిత్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముంబై ఇండియన్స్ పేరును ప్రస్తావించకుండా రోహిత్ ఆవేదనతో మాట్లాడాడు. "అన్నీ ఒక్కొక్కటిగా మారిపోతున్నాయి. ఇదంతా వాళ్లపై ఆధారపడి ఉంది.నేను ఏమీ పట్టించుకోవట్లేదు. ఏదేమైనా, అది నా ఇల్లు, నేను నిర్మించుకున్న దేవాలయం. మొత్తానికి ఇదే నా చివరిది" అని హిట్ మ్యాన్ పేర్కొన్నాడు. అయిదు టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని ఈ సీజన్లో హార్దిక్ పాండ్యకు ముంబై ఇండియన్స్ జట్టు పగ్గాలను అందించిన విషయం తెలిసిందే. ముంబై ఫ్రాంచైజీ తీసుకున్న ఈ కెప్టెన్సీ మార్పు నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. సీజన్ ఆరంభంలో హార్దిక్ను రోహిత్ అభిమానులు హేళన చేశారు. ముంబై ఫ్రాంచైజీపై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు రోహిత్ శర్మను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడంతో ముంబై ఇండియన్స్ జట్టు రెండు గ్రూప్లుగా విడిపోయిందని వార్తలు వచ్చాయి. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకేల్ క్లార్క్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం విశేషం. ఈ విషయాలన్నీ జట్టుపై తీవ్ర ప్రతికూలతను చూపించాయి. అంతిమంగా ఈ సీజన్లో టోర్నీ నుంచి నిష్క్రమించిన జట్టుగా ముంబై నిలిచింది. ప్లేఆఫ్కు అర్హత సాధించలేక ఎలిమినేట్ అయ్యింది.

# సీఎస్కే ఓడితే ఏంటి? ధోనీనే ముఖ్యం : సెహ్వాగ్

గుజరాత్ టైటాన్స్ మ్యాచ్లో ఎనిమిదో స్థానంలో ఎంఎస్ ధోనీ బ్యాటింగ్కు రావడంపై చర్చ అనవసరమని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్తో జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ 35 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూసిన విషయం తెలిసిందే. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో తమ స్థానంపై ప్రభావం చూపనప్పటికీ సీఎస్కే నెట్ రన్ రేటును తగ్గించుకుంది.

మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 231 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్మన్ గిల్ (104; 55 బంతుల్లో, 94, 66), సాయి సుదర్శన్ (103; 51 బంతుల్లో, 54, 76) శతకాలతో విరుచుకుపడ్డారు. అనంతరం ఛేదనకు దిగిన సీఎస్కే 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 196 పరుగులు చేసింది.

డారిల్ మిచెల్ (63; 34 బంతుల్లో, 74, 36), మొయిన్ అలీ (56; 36 బంతుల్లో, 44, 46) అర్ధశతకాలతో పోరాడారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మోహిత్ శర్మ (3/31) మూడు, రషీద్ ఖాన్ (2/38) రెండు వికెట్లతో సత్తాచాటారు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన ధోనీ (26★; 11 బంతుల్లో, 14, 36) సిక్సర్లతో అలరించి ఓటమి అంతరాన్ని తగ్గించాడు.కాగా, సీఎస్కే ఓటమి గురించి మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. చెన్నై ఓటమికి ధోనీ కారణం కాదని అన్నాడు. ధోనీ బ్యాటింగ్ పొజిషన్పై చర్చను ఇకపై ఆపేయాలని కోరాడు. గిల్-సుదర్శన్ తరహాలో డారిల్ మిచెల్, మొయిన్ అలీ బ్యాటింగ్ చేయలేపోయారని పేర్కొన్నాడు. "ధోనీ బ్యాటింగ్ ఆర్డర్ గురించి చర్చను ముగించాలి. అతను ఏం చేయాలనుకుం టున్నాడో అతనికి తెలుసు. అది అతని ఇష్టం. అయితే మ్యాచ్ గెలవాలంటే ధోనీలా ఇతర బ్యాటర్లు కూడా అదే స్ట్రైక్రేటుతో పరుగులు చేయాలి"" సుదర్శన్-గిల్ ఆటకు దీటుగా మిచెల్, అలీ బ్యాటింగ్ చేయలేదు. సీఎస్కే జట్టులో ఎవరైనా సెంచరీ చేసినా, జడేజా లేదా దూబె 20 బంతుల్లో అర్ధశతకం బాదినా సీఎస్కే లక్ష్యానికి చేరువగా వచ్చేది. ఇక ధోనీ బ్యాటింగ్ గురించి నేను చర్చించాలనుకోవట్లేదు. అతను ఎక్కడ బ్యాటింగ్ చేసినా సరే ఫర్వాలేదు. అతడు బాగా ఆడుతున్నాడు. ప్రజలన్ని ఎంటర్టైన్ చేస్తున్నాడు. సీఎస్కే గెలిస్తే ఏంటి? ఓడితే ఏంటి? పబ్లిక్ ఎంజాయ్ చేస్తుంది" అని సెహ్వాగ్ అన్నాడు.







## భారీ జరిమానా: తెవాతియా తప్పించుకున్నాడు..

# గిల్ దొరికిపోయాడు



ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన డూ ఆర్ డై మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్ పంజా విసిరింది. అహ్మదాబాద్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్తో జరిగిన పోరులో 35 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలువుతో ప్లేఆఫ్స్ అశలను గుజరాత్ సజీవంగా ఉంచుకుంది. మరోవైపు సీఎస్కే టాప్-4లోనే కొనసాగుతున్నప్పటికీ తదుపరి దశకు చేరుకోవడానికి అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 231 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్మన్ గిల్ (104; 55 బంతుల్లో, 94, 66), సాయి సుదర్శన్ (103; 51 బంతుల్లో, 54, 76) శతకాలతో విరుచుకుపడ్డారు. వీరిద్దరు తొలి వికెట్కు 210 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చెన్నై బౌలర్లలో తుషార్ (2/33) రెండు వికెట్లు తీశాడు. అనంతరం ఛేదనకు దిగిన సీఎస్కే 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 196 పరుగులు చేసింది. డారిల్ మిచెల్ (63; 34 బంతుల్లో, 74, 36), మొయిన్ అలీ (56; 36 బంతుల్లో, 44, 46) అర్ధశతకాలతో పోరాడారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మోహిత్ శర్మ (3/31) మూడు, రషీద్ ఖాన్ (2/38) రెండు వికెట్లతో సత్తాచాటారు.

కాగా, స్లో ఓవర్ రేట్ కారణంగా గుజరాత్ కెప్టెన్ శుభ్మన్ గిల్కు బీసీసీఐ రూ.24 లక్షల భారీ జరిమానా విధించింది. అంతేగాక గుజరాత్ జట్టులోని ప్లేయర్లందరికీ రూ. 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పెట్టింది. ఇంపాక్ట్ ప్లేయర్కు కూడా ఈ ఫైన్ వేసింది. స్లో ఓవర్ రేట్ కారణంగా గిల్ జరిమానాకు గురికావడం ఈ సీజన్లో రెండోసారి.

అయితే సీఎస్కే ఛేజింగ్లో గిల్ గుజరాత్ జట్టును నడిపించలేదు. 18 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన గిల్ తిమ్మిర్లతో ఇబ్బంది పడ్డాడు.దీంతో గిల్ డగౌట్లోనే కూర్చొన్నాడు. మరోవైపు గిల్ స్థానంలో రాహుల్ తెవాతియా జట్టు బాధ్యతలు అందుకున్నాడు. తెవాతియానే జట్టును విజయతీరాలకు చేర్చాడు. కానీ స్లోఓవర్ రేటు కారణంగా గిల్కు జరిమానా విధించడం గమనార్హం.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్.. కెప్టెన్ రిషభ్ పంత్‌పై నిషేధం!

ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్పై ఐపీఎల్ నిర్వాహకులు ఓ మ్యాచ్ నిషేధం విధించారు. లీగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ చర్యలు తీసుకున్నారు. దాంతో అతను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడబోయి తదుపరి మ్యాచ్కు దూరమయ్యాడు.

ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ను మరో ప్లేయర్ నడిపించనున్నాడు. ఈ సీజన్లో పదే పదే స్లో ఓవర్ రేట్కు కారణమైన రిషభ్ పంత్.. చివరకు ఓ మ్యాచ్ నిషేధాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. గత మంగళవారం రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్లోనూ ఆ జట్టు స్లో ఓవర్ రేట్కు కారణమైంది. దాంతో ఐపీఎల్ నిర్వాహకులు రిషభ్ పంత్పై ఓ మ్యాచ్ నిషేధం విధిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. 'ఐపీఎల్ రూల్స్ను అతిక్రమించిన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషభ్ పంత్పై జరిమానా విధించడంతో పాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధించాం.




రాజస్థాన్ రాయల్స్తో గత మంగళవారం(మే 7) జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయలేకపోయింది. ఈ సీజన్లో ఆ జట్టు స్లో ఓవర్ రేట్కు గురవ్వడం ఇది మూడో సారి. దాంతో అతని మ్యాచ్ ఫీజులో రూ. 30 లక్షలు కోత విధించడంతో పాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధించాం. జట్టులోని మిగతా ఆటగాళ్లతో పాటు ఇంప్టాక్ ప్లేయర్కు కూడా రూ. 12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులోని 50 శాతం ఏది తక్కువైతే దాన్ని జరిమానగా విధించాం. మ్యాచ్ రిఫరీ తీసుకున్న ఈ నిర్ణయంపై ఢిల్లీ క్యాపిటల్స్ అప్పీల్ చేయగా.. బీసీసీఐ అంబుడ్స్మన్ సమీక్షించి మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని సమర్థించారు.'అని ఐపీఎల్ నిర్వాహకులు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఐపీఎల్ 2024 ప్లే ఆఫ్స్ రసవత్తరంగా మారి పరిస్థితుల్లో ఢిల్లీ క్యాపిటల్స్కు కెప్టెన్ రిషభ్ పంత్ దూరమవ్వడం.. ఆ జట్టుపై తీవ్ర ప్రభావం చూపనుంది. బ్యాటింగ్తో పాటు కెప్టెన్గా రిషభ్ పంత్ను భర్తీ చేసే ఆటగాడు ఆ జట్టులో ఎవరూ లేరు. ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ 12 మ్యాచ్లో 6 విజయాలు సాధించి పాయింట్స్ టేబుల్లో ఐదో స్థానంలో నిలిచింది.

## ఛ్చ్.. 2 సెంటీమీటర్ల తేడాతో నీరజ్ చోప్రాకు చేజారిన గోల్డ్..




భారత జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా త్రుటిలో గోల్డ్ మెడల్ను చేజార్చుకున్నాడు. ఖతార్ స్పోర్ట్స్ క్లబ్లో జరిగిన ప్రతిష్టాత్మక దోహా డైమండ్ లీగ్లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో రెండో స్థానానికి పరిమితం కావడంతో సిల్వర్తో సరిపెట్టుకున్నాడు. ఆఖరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జావెలిన్ విసిరిన నీరజ్ రజతం సాధించడం జరిగింది. ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాద్లెచ్ 88.38 మీటర్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. కాగా, తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84.93, 86.24, 86.18, 82.22 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమైన అతడు 88.36 మీటర్ల దూరం జావెలిన్ విసిరాడు. దీంతో వాద్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో తొలి స్థానాన్ని అందుకోలేకపోయాడు. అలా గోల్డ్ మెడల్కు దూరమ య్యాడు. ఇదే లీగ్ లో మరో భారత అథ్లెట్, ఆసియా గేమ్స్లో రజతం సాధించిన కిశోర్ జెనా కూడా అత్యుత్తమంగా 76.31 మీటర్ల మేర విసిరి తొమ్మిదో స్థానం లో నిలిచాడు. ఇక రెండుసార్లు వరల్డ్ ఛాంపియన్ అయిన గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరం బల్లెం విసిరి కాంస్య పతకం సాధించాడు.

## జైస్వాల్ స్థానానికి ఎసరు పెట్టిన గంగూలీ..

# కొత్త ప్రతిపాదన






మరో 21 రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మెగాటోర్నీకి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ మహా సమరంలో కప్ లక్ష్యంగా 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. గ్రూప్ స్టేజ్ నుంచి సూపర్-8 దశకు చేరుకోవడం భారత్కు సులభమే. కానీ సూపర్-8 నుంచి సెమీఫైనల్స్, అక్కడ నుంచి టీమిండియా టైటిల్ సాధించడమే సవాలు.మరోవైపు బీసీసీఐ ప్రకటించిన భారత జట్టుపై మిశ్రమ స్పందన వస్తోంది. మ్యాచ్ విన్నర్లతో జట్టు అద్భుతంగా ఉందని కొందరు మాజీ క్రికెటర్లు కొనియాడితే, ఎంపిక చేసిన ఆటగాళ్లతో తుదిజట్టు కూర్పును సిద్ధం చేయడం కష్టమని మరికొందరు మాజీలు విమర్శిస్తున్నారు. అయితే టీ20 వరల్డ్ కప్లో టీమిండియా ఓపెనింగ్ జోడీలో మార్పులు చేయాలని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సూచించాడు. యశస్వీ జైస్వాల్కు బదులుగా రోహిత్ శర్మతో పాటు విరాట్ కోహ్లిని ఓపెనర్గా పంపించాలని గంగూలీ అన్నాడు. ఐపీఎల్లో ఓపెనర్గా పరుగుల వరద పారిస్తున్న కోహ్లి అదే స్థానంలో మెగాటోర్నీలో బరిలోకి దిగాలని అన్నాడు. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్లో 47 బంతుల్లో 92 పరుగులు సాధించిన కోహ్లి ఇన్నింగ్స్ను దాదా కొనియాడాడు."విరాట్ అసాధారణంగా ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్ మ్యాచ్లో అతడు అద్భుతంగా ఆడాడు. టీ20 వరల్డ్ కప్లో కోహ్లిని ఓపెనర్గా పంపాలి. భారత జట్టు గొప్పగా ఉంది. అత్యుత్తమ ఆటగాళ్లను ఎంపిక చేశారు. బ్యాటింగ్లో లోతుతో పాటు బౌలింగ్ కూడా ఎంతో బాగుంది" అని గంగూలీ అన్నాడు.అయితే గంగూలీ వ్యాఖ్యలతో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్ విభేదించాడు. యశస్వీ జైస్వాల్ను ఓపెనర్గా పంపించాలని అన్నాడు. కుడి, ఎడమ చేతి వాటం బ్యాటర్లతో ఓపెనింగ్ జోడీ ఉండాలని అన్నాడు. "జట్టు కూర్పులో ఏమైనా మార్పులు చేయాలని భావిస్తే, కోహ్లితో జైస్వాల్ను ఓపెనర్లుగా పంపించమని సలహా ఇస్తాను. రోహిత్ను నాలుగో స్థానంలో వెళ్లాలని సూచిస్తాను. ఆ స్థానంలో రోహిత్కు మెరుగైన రికార్డు ఉంది" అని హెడెన్ పేర్కొన్నాడు.


## గంభీర్‌కు అభిమాని రిక్వెస్ట్..



ఈ ఐపీఎల్ సీజన్లో కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) అద్భుతమైన ప్రదర్శనతో దూసుకెళ్తోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇప్పటివరకు 11 మ్యాచులాడిన కోల్కతా 8 విజయాలు సాధించింది. దీంతో ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఉంది. ఇక తన తర్వాతి మ్యాచ్ను సొంత మైదానం ఈడెన్ గార్డెన్స్ లో ముంబైతో ఆడనుంది. ఈ నేపథ్యంలో ఆ జట్టు మెంటార్ గౌతం గంభీర్తో ఫ్యాన్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఓ అభిమాని గంభీర్తో మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యాడు. గౌతీ 2018లో కేకేఆర్ను వదిలి పెట్టి వెళ్లిన తర్వాత మళ్లీ ఈ ఏడాది తిరిగి అదే ఫ్రాంచైజీతో కలిసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ఆ అభిమాని గంభీర్కు ఓ రిక్వెస్ట్ చేశాడు. గౌతీ భయ్యా.. మేము నిన్ను కోరుకునేది ఒక్కటే. నువ్వు ఎప్పటికీ మమ్మల్ని వదిలి పెట్టి వెళ్లొద్దు. గతంలో మీరు కోల్కతాను వదిలి వెళ్లినప్పుడు మా గుండె పగిలింది. ఆ బాధను మాటల్లో చెప్పలేం. మీ కోసం ఓ బెంగాలీ పాటను అంకితం చేద్దామనుకుంటున్నా. మిమ్మల్ని ఎల్లవేళలా మా పక్కనే ఉంచుకుంటాం. ఎప్పటికీ మమ్మల్ని వదిలిపెట్టొద్దు. మీ మా హృదయం. ప్లీజ్ సర్ అంటూ ఆ అభిమాని కోరారు. ఆ ఫ్యాన్ మాటలకు గౌతం గంభీర్ చిరునవ్వుతో సమాధానం ఇచ్చాడు. ఈ వీడియోను కేకేఆర్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# టాలీవుడ్ అండ పవన్‌కే?

**తెలుగు రాష్ట్రాలన్నీ కూడా ఓ పక్క సమ్మర్ హీట్తో వేడెక్కుతుంటే మరో పక్క పొలిటికల్ లీడర్లు అదే విధంగా సినీ ప్రముఖ హీరోలంతా కూడా ఎన్నికల హీట్తో సతమతమవుతున్నారు. టాలీవుడ్, బాలీవుడ్ సినీ తారలంతా కూడా ఒక్కొక్కరు ఒక్కో పార్టీ తరవున ఎన్నికల బరిలో పాల్గొంటున్నారు. ఈ సారి ఎన్నికల్లో ఎటు చూసినా సినీ గ్లామరే కాస్త ఎక్కువగా కనబడుతుంది. ఇకపోతే వీరు నిలబడ్డ నియోజకవర్గాల్లో వీరి గెలుపెంతవరకు అన్న విషయం పక్కన పెడితే వీళ్ళు చేసే హడావిడి మాత్రం అంతా ఇంతా లేదని చెప్పాలి.**



రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ఒక ఎత్తతే..పిఠాపురం ఎన్నిక మరో ఎత్తులా మారింది. అక్కడ గెలువు గీతదా? పవన్ దా? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కోట్లాది మంది ప్రజలు గెలువు గుర్రం ఎక్కేది ఎవరంటూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పార్టీల పరంగా చూస్తే గెలువుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. మరి టాలీవుడ్ మాటేంటి? అంటే అక్కడా ఇప్పుడిదే హాట్ టాపిక్ గా మారింది. చిన్న చిన్న ఆర్టిస్టుల నుంచి అగ్ర స్థాయి నటుల వరకూ.. దర్శక-నిర్మాతలు, టెక్నిషియన్లు ఇలా అంతా పిఠావురంలో



జయకేతనం ఎగరేసేది? ఎవరంటూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. సినిమా రిలీజ్ లు కూడా లేకపోవడంతో టాలీవుడ్ అంతా పిఠావురం రాజకీయంతో నిండిపోయింది. ఇప్పుడే సినిమా ఆఫీస్ లో చూసినా ఇదే టాపిక్ రసవత్తరంగా మారింది. ఇండస్ట్రీలో బేసిక్ గా పవన్ ఫాలోవర్స్ ఎక్కువగా ఉంటారు కాబట్టి అతనిదే గెలుపని భావిస్తుండగా అదే సామాజిక వర్గం నుంచి బరిలో ఉన్నవంగా గీత బలహీన వర్గాల్లో బలంగా ఉన్నారని...కావు కమ్యునిటీ నుంచి ఆమెకి ఓటు శాతం పెరుగుతుందనే డిస్కషన్స్ ఇండస్ట్రీలో జోరుగా సాగుతున్నాయి. ఎన్నికల స్ట్రాటజీ విషయంలో పవన్ కళ్యాణ్ లో వచ్చిన మార్పుల్ని కూడా అంతే సునిశితంగా పరిశీలిస్తున్నారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో పవన్ ఎలా ఉండేవారు? ఇప్పుడెలాంటి స్ట్రాటజీతో పోటీలో దిగుతున్నారు? ఈ మధ్య కాలంలో పవన్ లో వచ్చిన మార్పులు..ఆయన స్పీచ్ లపై వాడి వేడి చర్చ సాగుతోంది. అలాగే వంగా గీత సైలెంట్ రాజకీయం వెనుక వ్యూహం ఏంటి? అన్నది ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తుంది. అయితే ఇండస్ట్రీ నుంచి మెజార్టీ వర్గం పవన్ గెలవాలి అని బలంగా కోరుకుంటున్నారన్నది వాస్తవం. ఫ్యాన్స్ కు కిక్కిచ్చేలా ఇప్పటికే పవన్ కోసం దాదావు మెగా ఫ్యామిలీ అంతా రంగంలోకి దిగేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్..వదినమ్మ సురేఖ కూడా పవన్ తరువున పిఠావురంలో ప్రచారం చేస్తున్నారు. వీళ్లందరికంటే ముందుగా జబర్దస్త్ కమెడియన్లు...సీరియల్ ఆర్టిస్టులు కూడా పవన్ కం కూటమి తరువున ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. వీళ్లెవ్వర్ని పవన్ కళ్యాణ్ ప్రచారం కోసం పిలవలేదు. అంతా స్వచ్ఛందంగా అభిమానంతో వచ్చి ప్రచారం చేసిన వారే.

## పవన్‌కి మెగా అండదండలు

ఎన్నికలకు సమయం దగ్గర పడుతూ ఉండడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిస్థితులు మరింత ఉత్కంఠంగా మారుతు న్నాయి. మరికొన్ని గంట ల్లోనే ఫలితాలు తారుమారు అవుతాయి అనే విధంగా కూడా కామెంట్ వస్తూ ఉన్నాయి. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పిఠావురంలో తప్పకుండా గెలవాలి అని ఆయన కుటుంబ సభ్యులు ఏ స్థాయిలో కోరుకుంటున్నారో ఈపా టికే అర్థమయింది. ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది ప్రముఖులు పవన్ కళ్యాణ్ కు మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ఒక విధంగా ఎన్నికల్లో కంటే ఈసారి ఎక్కువ స్థాయి లోనే పవన్‌కు విజయం సాధించాలని కోరుకుంటు న్నారు. అల్లు అర్జున్ కూడా సోషల్ మీడియాలో తన సపోర్ట్ అందించాడు. ఇక మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ కూడా పవన్ కళ్యాణ్‌ను కలవ బోతున్నట్లు ఇదివరకే కథనాలు వచ్చాయి. చిరంజీవి తన తమ్ముడికి సపోర్టు ఇచ్చినప్పటికీ పాలిటిక్స్ అనే అంశానికి ఆయన కాస్త దూరంగానే ఉంటున్నారు. ఇక మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ తన తల్లి సురేఖ తో కలిసి పవన్ ను పిఠావురంలో ప్రత్యేకంగా కలుసుకున్నారు. వీరితో పాటు అల్లు అర్జున్ కూడా తన బెస్ట్ విషెస్‌ను అందించారు. అందుకు సం బంధించిన ఫోటోలు వీడి యోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ రాగానే అక్కడికి వేలాదిమంది జనసైనికులు వచ్చారు. ఇక వారికి ఎంతో ఆప్యాయంగా అభివాదం తెలిపిన రాంచరణ్ తన సపోర్ట్ ఎల్లప్పుడూ బాబాయ్ కి ఉంటుంది అని చెప్పగానే చెప్పేసాడు. పవన్ కళ్యాణ్ చిరంజీవి భార్య సురేఖ గారిని తల్లిగా భావిస్తూ ఉంటాడు. ఆమె గతంలో పార్టీ కోసం సహాయం కూడా చేశారు. ఇక అల్లు అరవింద్ కూడా సపోర్ట్ చేయడంతో మెగా ఫ్యాన్స్ ఫ్యామిలీ మొత్తం కూడా పవన్ వైవు నిలబడినట్లుగా అర్థమవుతుంది. ఇక పవన్ కళ్యాణ్ రామ్ చరణ్ ఒకే ఫ్రేమ్ కనిపించడంతో ఆ ఫోటోలు కూడా ఫ్యాన్స్ కు మంచి కిక్ అయితే ఇస్తున్నాయి. అయితే ఒక ఫోటోలో పవన్ కళ్యాణ్ కాలికి కాస్త గాయం అయినట్లు కూడా అనిపిస్తుంది. ఒక ఫోటోలో పవన్ కాలికి కట్టు కట్టినట్లు ఉంది. అయితే ఎక్కడ పవన్ దాన్ని హైలెట్ చేసుకోలేదు. మొత్తానికి పవన్ కు మెగా ఫ్యామిలీ నుంచి సంవూర్ణ మద్దతు లభించింది. మరి ఈ ప్రభావం రాజకీయంగా ఆయనకు ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి.





**హీరో ఆలీ...** పేరుకి హీరో ఆలీ వైసీపీ పార్టీలో ఉన్నప్పటికీ ప్రచారానికి మాత్రం వెళ్ళలేదు. దీనిని అనేక కారణాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపి స్తోంది. దీనికి ఓపక్క ఆయనకు టికెట్ రాకపోవ డం ఓ కారణమైతే మరో వైవు పెద్ద పెద్ద హీరోలంతా కూడా పవన్ వైవు ఉండడం వల్ల ఆలీ కాస్త వెనక్కు తగ్గినట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తు న్నాయి. అదే విధంగా రోజా కూడా పార్టీలో పెద్దగా యాక్టివ్గా ఉన్నట్లు అనిపించడం లేదు అంతంత మాత్రంగా ఆమె ప్రచారం సాగుతోంది. దీంతో ఆమె గెలవడం కూడా ఈ సారి కష్టమే అన్న వాదనలు మరో పక్క వినిపిస్తున్నాయి.





**జబర్దస్తటీమ్...** ఈ ఎన్నికల ప్రచారంలో జోరుగా జబర్దస్థ టీమ్‌లోని నటులు సుడిగాలి సుధీర్, ఆర్పీ, ఆది, రచ్చ రవి, గెటప్ శ్రీను, రామ్‌ప్రసాద్, రఘు ఇలా తదితరులు జోరుగా పిఠావురం ఎన్నికల్లో పాల్గొని పవన్ తరవు ప్రచారానికి సిద్ధమయ్యారు.

**వెంకీ మామ...** హీరో వెంకటేష్ విషయానికి వస్తే ఆయన కూటమికి సపోర్ట్‌గా నిలబడ్డారు. ఈ క్రమంలోనే ఆయన కైకలూరు నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ కామినేని శ్రీనివాసరావుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఇక వెంటకేష్ ప్రచారానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. మరి ఇంత మంది సినీ అగ్రగన్యులం దరూ వివిధ పార్టీల తరువున ప్రచారం చేసిన తరుణంలో ఏ అభ్యర్థులు గెలువులను నిర్ణయించగలరో జూన్ 4వ తేదీన వెలవడే ఫలితాల నాటి వరకు వేచి చూడాల్సిందే.







# సత్యదేవ్ కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ కృష్ణమ్మ

వెర్సటైల్ హీరో సత్యదేవ్ కథానాయకుడిగా నటించిన చిత్రం కృష్ణమ్మ. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మించారు. ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ సినిమాను మే 10న భారీ ఎత్తున విడుదల చేశాయి. సత్యదేవ్లోని నటుడిని కొత్తగా ఆవిష్కరించిన చిత్రంగా కృష్ణమ్మ మన్ననలు అందుకుంటోంది. సినిమాలో సత్యదేవ్ రగ్డ్ లుక్, రస్టిక్ యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టి పడేశాయి. సత్యదేవ్ సినీ కెరీర్లో కృష్ణమ్మ సినిమా ఓ రికార్డ్ క్రియేట్ చేసింది. తొలి రోజునే 1 కోటి రూపాయల గ్రాస్ వసూళ్లను సినిమా రాబట్టుకుంది. ఓ వైపు ఎన్నికలు, మరో వైపు ఐపీఎల్ క్రికెట్ ఫీవర్ నేపథ్యంలో విడుదలైన కృష్ణమ్మకు మంచి కలెక్షన్స్ రాబట్టుకోవటం మంచి పరిణామం. సత్యదేవ్ కెరీర్ లో బెస్ట్ మూవీ ఓపెనింగ్ కలెక్షన్స్ ఇవే. కృష్ణమ్మ సినిమాకు ఇటు ప్రేక్షకుల నుంచే కాదు, అటు విమ ర్శకుల నుంచి కూడా మంచి ప్రశంసలు దక్కాయి. మంచి మౌత్ వచ్చింది. దీంతో సినిమా మంచి వసూళ్లను రాబట్టుకుంది. మే నెలాఖరు వరకు పెద్దగా రిలీజెస్ లేనందు వల్ల కృష్ణమ్మ సినిమా బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని సాధిస్తుందనటంలో సందేహం లేదు. ప్రేక్షకులను చక్కటి యాక్షన్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటూ థియేటర్స్ లో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది కృష్ణమ్మ.



# రాజు యాదవ్ నుంచి చంద్ర బోస్ లిరిక్స్

సాయి వరుణవి క్రియేషన్స్, ఖర్శ్మి డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై గెటప్ శ్రీను హీరో గా రూపొందిన చిత్రం రాజు యాదవ్ . నిజ జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా రూవుదిద్దుకుంటున్న ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి . కె దర్శకుని గా పరిచయం అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ద్వారా మే 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతున్న సందర్భంగా రాజు యాదవ్ టీం ప్రమోషన్స్ విషయంలో జెట్ స్పీడ్ లో దూసుకుపోతుంది. రీసెంట్ గా హనుమాన్ సినిమా తో ప్యాన్ ఇండియా హీరో గా ఎదిగిన సూపర్ హీరో తేజ్ సజ్జా చేతులు మీదగా విడుదలైన ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తూ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో వుంది. ఇప్పుడు రాజు యాదవ్ టీం నుండి మరో సాంగ్ రిలీజ్ చేశారు. నాటు నాటు పాటతో ప్రపంచాన్ని ఉర్రూతలూగించి ఆస్కార్ అవార్డు అందుకున్న అక్షర తపస్వి చంద్ర బోస్ గారి వుట్టినరోజు సందర్భంగా ఆయన సాహిత్యం అందించి, స్వయంగా ఆయనే పాడిన లేదే లేదే ప్రేమసలే పాటని విడుదల చేశారు. చంద్ర బోస్ గారి గొంతుతో ఈ పాట వింటున్న కొద్ది మన గుండె బరువెక్కుతుంది. అత్యంత సహజంగా,వాడుక భాషలో గుండెకి హత్తుకునేలా పాట రాయడం అంటే ఒక్క చంద్ర బోస్ గారికే చెల్లుతుంది అని మరోసారి ప్రూవ్ చేసారు. ఈ సాహిత్యానికి తగ్గట్టు బ్లాక్ బస్టర్ మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఇచ్చిన మ్యూజిక్ పాట విన్న వారిని మళ్ళీ మళ్ళీ వినేలా మ్యూజిక్ కంపోజ్ చేసారు.



# ఆర్జే శ్వేత పీవీఎస్ ను దర్శకురాలిగా పరిచయం చేస్తున్న బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్

పెళ్లి చూవులు, డియర్ కామ్రేడ్, దొరసాని, అన్నపూర్ణ ఫొటో స్టూడియో వంటి డిఫరెంట్ మూవీస్ నిర్మించి ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీలో పేరు తెచ్చుకున్న నిర్మాణ సంస్థ బ్యానర్ బిగ్ బెన్ సినిమాస్. ఈ సంస్థ తమ కొత్త ప్రాజెక్ట్ ను లాంఛ్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సంస్థలో ఇప్పటికే తరుణ్ భాస్కర్, భరత్ కమ్మ, కేవి మహేంద్ర, సంజీవ్ రెడ్డి వంటి పలువురు యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్స్ ను పరిచయం చేశారు నిర్మాత యష్ రంగినేని. తాజాగా మరో డైరెక్టర్ ను ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. ఉప్పెన సినిమాలో హీరోయిన్ కృతి శెట్టికి డబ్బింగ్ చెప్పిన ఆర్జే శ్వేత పీవీఎస్ ను దర్శకురాలిగా పరిచయం చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్ రేవు ఉదయం 11.07 నిమిషాలకు రివీల్ చేయబోతున్నారు. బిగ్ బెన్ సినిమాస్ గత సినిమాల్లాగే రిచ్ కంటెంట్, న్యూ కాన్సెప్ట్ తో ఈ సినిమా తెరకెక్కనుంది.



# హరోం హర పాట విడుదల


హీరో సుధీర్ బాబుకు వుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర' మేకర్స్ మురుగడి మాయ అనే కొత్త పాటను విడుదల చేశారు. టైటిల్ సూచించినట్లుగా, ప్రపంచంలో జరిగే ప్రతిచర్యకు కారణమైన మురుగన్ శక్తిని ఈ పాట నిర్వచిస్తుంది.



చైతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ మెస్మరైజింగ్ నెంబర్ సుధీర్ బాబు, సునీల్ స్నేహాన్ని చూవుతుంది. రఘు కుంచె ఆ పాటను అద్భుతంగా పాడారు. భరద్వాజ పాత్రుడు కుప్పం యాసలో ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. మొత్తంమీద, మురుగడి మాయ అద్భుతమైన కంపోజిషన్, అర్థవంతమైన సాహిత్యం, ఆకట్టుకునే వోకల్స్ తో ఇన్స్టంట్ హిట్ అయ్యింది. సుధీర్ బాబు , సునీల్ బాండింగ్ మరింత ఇంపాక్ట్ ని క్రియేట్ చేసింది.
ఎస్ఎస్సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్న యాక్షన్ థ్రిల్లర్కు సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో 1989లో జరిగిన ఈ పీరియాడికల్ ఫిల్మ్లో మాళవిక శర్మ కథానాయిక.
అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ రవితేజ గిరిజాల. పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది..

# సత్యభామ నుంచి థర్డ్ సింగిల్

క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా సత్యభామ. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. సత్యభామ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. సత్యభామ సినిమా నుంచి థర్డ్ సింగిల్ 'వెతుకు వెతుకు..' రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ పాటను ఈ నెల 15వ తేదీన విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. నేరస్తులను పట్టుకోవడంలో పోలీస్ ఆఫీసర్ గా సత్యభామ చేసే సెర్చింగ్ నే ఈ పాటకు నేపథ్యంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటిదాకా రిలీజ్ చేసిన టీజర్, లిరికల్ సాంగ్స్ తో సత్యభామ సినిమా మీద మంచి ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.



# అల్లు అర్జున్ , సాయి పల్లవి నా ఫేవరేట్ యాక్టర్స్

నాది కేరళ, చిన్నపాటి నుండి నటన పట్ల ఆసక్తి ఉన్నందున సినిమా రంగంలోకి వచ్చాను. మా పెదనాన్న పద్మనాభన్ నా రోల్ మోడల్, తను మలయాళం సీరియల్స్ లో నటించేవారు. అల్లు అర్జున్, సాయి పల్లవి నటన నాకు ఇష్టం, చిన్నప్పటి నుండి అల్లు అర్జున్ గారి సినిమాలు చూస్తూ పెరిగాను. కృష్ణమ్మ సినిమాలో సత్యదేవ్ గారితో నటించడం మర్చిపోలేని అనుభూతి, ఈ చిత్ర షూటింగ్ విజయవాడ పరిసర పాంతాల్లో జరిగింది, ఆ టైమ్ లో అక్కడి తెలుగు వారు చూపించిన ప్రేమను మర్చిపోలేను. కృష్ణమ్మ సినిమాలో మీన పాత్రలో నటించాను, ఆడిషన్ ద్వారా నాకు ఈ పాత్ర వచ్చింది, నా రోల్‌కు వస్తోన్న ఆదరణ చూస్తుంటే సంతోషంగా ఉంది. ఈ సినిమా దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు తెలువుతు న్నాను. కృష్ణమ్మ సినిమాకు వస్తోన్న ఆదరణ చూస్తుంటే హ్యాపీగా ఉంది. నేను స్వయంగా క్లాసికల్ డాన్సర్ ను, అలా డిగ్రీ చేస్తున్న సమయంలో కేరళలో మ్యూ జిక్ ఆల్బమ్ చేశాను, దానికి మంచి ఆదరణ లభించింది. ఆ తరువాత తమిళ్ లో అమిగో గ్యారేజ్, వీరన్, సినిమాలు చేశాను. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా ఒక సినిమా చెయ్యబోతున్నాను, త్వరలో వాటి వివరాలు తెలియజేస్తాను.



# నవ్విస్తూ, భయపెట్టిన ఓ మంచి ఘోస్ట్

హారర్, కామెడీ మిక్స్ చేసి తీస్తోన్న సినిమాలకు అన్ని వర్గాల ఆడియన్స్ నుంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం హారర్, కామెడీ జానర్లలో వచ్చే చిత్రాలకు ఇటు ఓటీటీ, అటు థియేటర్లో మంచి డిమాండ్ ఏర్పడింది. ఇప్పుడు అదే ఫార్ములాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది మూవీ. హార్రర్ సన్నివేశాలకు హాస్యం జోడించి నేటితరం ఆడియన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్తగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. మార్క్సెట్ నెట్వర్క్స్ బ్యానర్పై హాస్యభరితమైన హార్రర్ సినిమాగా ఓ మంచి ఘోస్ట్ రానుంది. ఈ చిత్రంలో ప్రముఖ కమీడియన్ వెన్నెల కిషోర్, నందితా శ్వేత, షకలక శంకర్, నవమి గాయక్, నవీన్ నేని, రజత్ రాఘవ్, హాస్యన టుడు రఘుబాబు కీలక పాత్రల్లో నటిస్తుండగా.. శంకర్ మార్తాండ్ దర్శక త్వం వహించారు. డా.అబినికా ఇనాబతుని నిర్మాణ బాధ్యతలు చేపట్టగా.. అనూప్ రూబెన్స్ సంగీతం అందించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన గ్లింప్స్, లిరికల్ సాంగ్ ఇలా ప్రతీ ఒక్కటీ ప్రేక్ష కుల్లో బజ్ను క్రియేట్ చేశాయి. ఇక తాజాగా రిలీజ్ చేసిన టీజర్ అయితే అందరినీ నవ్విస్తోంది. భయపెట్టే స్తోంది. పూర్వ జన్మ జ్ఞానంతో మళ్లీ జన్మ ఎత్తే అవకాశం ఏ జీవికి కూడా ఉండదు.. దెయ్యాలకు మాత్రమే ఉంటుంది అనే డైలాగ్తో టీజర్ ఓపెన్ అయింది. ఒసేయ్ నువ్వు అరుంధతికి అక్కవైనా.. చంద్రముఖి చెల్లివైనా.. కాశ్మోరా లవర్వైనా, కాంచన కజిన్వైనా అంటూ వెన్నెల కిషోర్ చేసే కామెడీ.. నేను మోహిని పిశాచి మోహం తీర్చా..కామిని పిశాచి కామం తీర్చా.. శంకిని పిశాచి సంక నాకా.. సంక నాకించా అంటూ షకలక శంకర్ చేసే కామెడీ ఈ టీజర్కే హైలెట్గా నిలిచేలా ఉంది. ఇక ఘోస్ట్గా నందితా శ్వేతా అందరినీ భయపెట్టేలా ఉంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044